

Printed Book Packet

To

9805 A-2

Sri K. SADANANDA MURTHY,
H. No. 22 B-6-17,
Canara Bank Street,
Powerpet,
E L U R U, W. G. Dt.,

Printed & Published by Editor, P. Sita Ramudu
Swarna Yugam, Gayatri Building Constructions
Near Nataraj Theatre, Bhimavaram, W.G. dist. 534 202

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 డిసెంబర్ 1997 సంచిక - 11



వెల రూ. 10/-



## విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ...ామకృష్ణ సందేశం | | 1 |
| 2. | ...లను అధ్యయనం చేసే విధానము (గురుచరిత్ర) | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 2 |
| 3. | సూర్య, చంద్ర, అగ్నివిద్య - సంక్షిప్త పరిచయము | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 10 |
| 4. | ఋషుల కార్యప్రణాళికకు మీడియమ్స్‌గా మారండి | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 11 |
| 5. | విజయదశమి సందేశము | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 17 |
| 6 | యజ్ఞవిద్య - మేధాయజ్ఞములు | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 24 |



**స్వర్ణయుగము చందా**

6 నెలలు - 60-00

సంవత్సరము - 120-00

(పోస్టు ఖర్చులతో కలిపి)

ఎమ్.ఒ. లేదా డి.డి. ద్వారా

**పి. సీతారాముడు, ఎడిటర్, స్వర్ణయుగము,**

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, నటరాజ్ థియేటర్ వద్ద,

**భీమవరం - 534 202 ప॥గో॥జిల్లా.**






...రుసత్తా ప్రణాళికకు ప్రాణాలను సైతం ధారపోయగలిగే సాహసవంతులకు,

...నమస్కారములు

శ్రీరామకృష్ణ సందేశము శీర్షికలో ప్రతీ నెలా యిస్తున్న మాష్టారి గైడెన్స్ ఈసారి అందుబాటులో లేకపోవటంతో ...నంతట మనమే గురుసత్తా ప్రణాళికకు అనుగుణ్యంగా ఉండే కార్యక్రమాలను చేపట్టగలమేమో ఆలోచిద్దాం.

సృష్టి పరిణామక్రమంలో ఖనిజస్థితి నుండి వృక్షములు, జంతువుల స్థితులను దాటుకుంటూ మానవజాతి ఈనాటి ... అత్యంత కీలకమైన స్థితికి చేరుకోవటానికి కొన్ని కోట్ల సంవత్సరాలు గడిచాయి. మానవజాతి తన జంతు ...స్కారాలను వదిలించుకొని దేవమానవులుగా రూపొందబోయే అతికీలకమైన కాలంలోని ఆఖరి క్షణాలలో ...నము ఉండటమే కాకుండా మన అదృష్టవశాన గురుసత్తా యొక్క మార్గదర్శనం కూడ మనకు లభించింది. మన ...గ్యవశాన తూర్పున ఉదయిస్తున్న నూతన యుగము యొక్క ప్రకాశాన్ని మనము దర్శింపగలుగుతున్నాము. ...రుసత్తా అనుగ్రహంతో ఈ పరిణామక్రమంలో కీలకపాత్రను పోషిస్తున్న కర్మభూమిలో మనము పుట్టాము. పుట్టటమే ...కుండా గురుసత్తా చేతిలో వజ్రాయుధంగా మారాలనే తీవ్రమైన సంకల్పమూ మనకు ఉంది. తీవ్రమైన సంకల్పమే ...కుండా గురుసత్తా కార్యప్రణాళికకు ప్రాణమైనా యిచ్చివేస్తాను అనే సమర్పణా భావము మనకు ఉంది.

ఇన్ని దేవ దుర్లభమైన లక్షణాలను కలిగిఉన్న మనము ఆచరణలో వాటిని మనము పూర్తిగా ...ప్రయోగించుకోగలుగుతున్నామా అనేది మన ముందు ఉన్న ప్రశ్న. ఎప్పుడైతే మనకు గల ఆర్తి, సంకల్పము, ...చనలను కార్యరూపంలోకి తేవటానికి తీవ్రమైన కృషిచేస్తామో తక్షణమే పుడమిపై స్వర్గావతరణ జరిపించటానికి ...రుసత్తా సిద్ధముగా ఉన్నది. మన ద్వారా కాకపోతే వేరేవారి ద్వారా ఆ పని గురుసత్తా చేయించుకుంటుంది అనేది ... విషయం. ఈ మహా కార్యములో పాలుపంచుకోవటం ద్వారా మన జీవితాలను ధన్యము చేసుకోగలమా అనేదే ...నకు సంబంధించినది.

ఇప్పటికే మనము ఈ మహాయజ్ఞములో చాలా చురుకుగా పాల్గొంటున్నప్పటికి గురుసత్తా మనకు అందజేస్తున్న ...నుగ్రహానికి మన భాగస్వామ్యము అనుగుణంగా లేదన్నది నిర్వివాదము.ఇప్పటి నుండైనా మన సర్వశక్తులను ...ంద్రీకరించి ఈ మహాభారత యుద్ధంలో పాల్గొందాం. మన ఇంద్రియాల శక్తిని, మానసిక శక్తిని, స్నేహితుల, ...ంధువుల, పరిచయస్థుల, అభిమానుల అందరి సహాయ సహకారాలను సమీకరించుకుంటూ గురుసత్తా ఆశయాలకై ...టుపడదాం.

గురుసత్తా ప్రణాళికలో పాలుపంచుకోవటానికి మనకు అడ్డువచ్చే కామ క్రోదాదులు, అలసత్వము, అహంకారము, ...సురాహిత్యము మొదలైనవాటిని పోగొట్టుకోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తూ, మనకు గల ఆవేదన, ఆర్తి, ...ంకల్పాలను కార్యరూపంలో పెట్టటానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను యిమ్మని గురుచరణాలను కోరుకుంటూ ...ందుకు కదులుదాం.

జై మహాకాల్      జై జై మహాకాల్

# గురుచరిత్ర

## శాస్త్రాలను అధ్యయనం చేసే విధానము

(మన గురువులు, ఋషులు, మహాత్ములు అందిస్తున్న అనేక శాస్త్రాలను, గ్రంథాలను, చరిత్రలను మనం సరియైన విధంగా ఉపయోగించుకోలేకపోతున్నామేమో! భారతీయ ఆధ్యాత్మికత మొత్తము వైజ్ఞానికము అని మనము భావిస్తున్నప్పుడు ఈ ఆధ్యాత్మిక సాహిత్యాన్ని కూడ మనం వైజ్ఞానిక దృష్టికోణంలోనే అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఒక శాస్త్రవేత్త తనకు కావలసిన ఇన్ఫర్మేషన్ కోసం రిఫరెన్సు బుక్స్‌లో వెదుకుతూ అనేక దృష్టికోణాలలో ఏవిధంగా అధ్యయనం చేస్తాడో మనము కూడ మన పారాయణాలను అదేవిధంగా చేస్తూ వాటి అంతరార్థాలను తెలుసుకోవటానికి ప్రయత్నం చేయాలి. మనము చదువుతున్న విషయాన్ని అప్పటికే మనకు తెలిసిఉన్న వివిధ ప్రామాణిక గ్రంథాలలోని విషయాలతో సమన్వయపరచుకుంటూ, మన ఆలోచనా విధానాన్ని, జీవన విధానాన్ని అవి ఏవిధంగా మార్చుకోమని నిర్దేశిస్తున్నాయో గుర్తిస్తూ సమాజము యొక్క ప్రగతికి ఈ శాస్త్రాలు అందజేసే జ్ఞానాన్ని మనం అర్థం చేసుకోగలిగితే భారతీయ వైజ్ఞానికులైన మన ఋషులు మరియు నవీన శాస్త్రవేత్తలవలె మనము కూడా లోకకళ్యాణ కార్యాలలో ప్రముఖపాత్రను వహించగలుగుతాము. 1997 జనవరి నెలలో సుకృతావిల్లాలో (మాష్టారు నివాసం) మాష్టారు తెలియజేసిన గురుచరిత్ర అధ్యయన విధానము శాస్త్రాలను మనము ఏవిధంగా అధ్యయనం చేయాలో తెలుసుకోవటానికి సహకరిస్తుంది. వరిష్ఠ కార్యకర్త శ్రీమతి ఎమ్. సీతామహలక్ష్మి గారు (ఒంగోలు) ఈ ఆర్టికల్‌ను సేకరించి మనకు అందజేశారు.)

### 1. అధ్యాయం

నామధారకుడు అనే శిష్యుడు గురువును వెతుకుతూ బయలుదేరాడు. ఇక్కడ మనందరం గురువు సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపకుడు అని నోటితో అంటున్నాము. నమ్మకం లేదు. అలాగే నామధారకుడు కూడా. అతనికి తెలీదు. అతని స్థాయిలో అనుభవాలు ఉన్నాయి తప్ప, గురువు స్థాయిలో అతనికి అనుభవం లేదు. తన కష్టాలకి బాధపడుతూ, గురు దర్శనం అవ్వలేదని, అందరూ అదీ . . . ఇదీ జరిగాయని అంటారు, మరి ఏ లాభం నేను పొందలేదే అని అనుకుంటూ, గురువు ఫలానా చోట ఉన్నాడని చెపితే వెతుకుతూ బయలుదేరాడు. దారిలో అలసి ఓ చెట్టు క్రింద పడుకుంటాడు. గురువు వచ్చి ఆశీర్వదించి, స్పర్శ ఇచ్చినట్టు కలవస్తుంది. నిద్ర లేచిన తర్వాత కూడా ఆ స్పర్శానుభూతి అలానే ఉంటుంది. నిద్ర లేచిన తర్వాత మళ్ళీ మామూలే. కలలో వస్తే ఏం లాభం ఉంది? అప్పుడు గురువులాంటివాడే ఎదురవుతాడు. అతను - సిద్ధపురుషుడు.

### 2. అధ్యాయం

దీనిలో గురువు స్వయంగా రాడు. అసలు గురువు స్వయంగా రావాలని అనుకోవటం అన్యాయం. అందుకని ఓ పోస్ట్‌మేన్‌ని పంపిస్తాడు. అతను - అవి చేసుకోండి, ఇవి చేసుకోండి అని చెపుతాడు. వెంటనే అవి చేయటం వలన నాకు ఏం లాభం అనే డౌట్ వస్తుంది. అలానే నామధారకుడు ప్రశ్నిస్తాడు -నాకు ఏం జరిగిందని (అంటే కష్టం తీరలేదని). నా కష్టం ఎందుకు తీరలేదు అని అడుగుతాడు సిద్ధపురుషుడుని. దానికి జవాబుగా సిద్ధపురుషుడు నీకు నమ్మకం లేదు అంటాడు.

అప్పుడు నామధారకుడు అన్యాయం ఇది అంటాడు.అప్పుడు సిద్ధపురుషుడు గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు అన్న నమ్మకాన్ని ఉంచుకో అది ముఖ్యం . అంతేకాని నీకు ఏం జరిగిందని మేం అడగటం లేదు. నువ్వు అనుకున్నట్టు పరిస్థితులు మారాయా లేదా అన్నది కాదు, నువ్వు నిజంగా గురువు సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపకుడు అని నమ్ముతున్నావా? లేదా? అది ముఖ్యం. నువ్వు గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, పర్వసమర్థుడు అని అన్నప్పుడు పరిస్థితులు మారలేదంటే అర్థం ఏంటి? అవి నీకు మంచివని. కాని ఎందుకు మంచివి? ఎలా మంచివి?

ఉదా : కృష్ణుడు - దుర్యోధనుడుని సింహాసనం మీద కూర్చోబెట్టాడు. ఇంకోపక్క పాండవులని అడుక్కుతినమన్నాడు. ఏకచక్రపురంలో బకాసురిడుతో, తిండిలేకపోయినా యుద్ధం చెయ్యమన్నాడు. పాండవుల మీదికి దుర్వాసుడుని పంపుతాడు దుర్యోధనుడు. వాళ్ళ అవస్థలు మీకు తెలుసుకదా! ఇట్లా ఎన్ని రోజులు జరిగింది? 13 సం॥లు. మరి తర్వాత




ఏమయ్యింది? అస్త్రశస్త్రాలు లభించాయి. మరి దుర్యోధనుడు వాళ్ళు తాగితందనా లాడారు. మనం అది (సుఖం) అడుగుతున్నాం. ఆ స్థితి ఇవ్వడు.

హంసతూలికా తల్పం మీద నాకు ఇంకోళ్ళు కాళ్ళు పిసకాలి అని అడుగుతాం. ఇవ్వడు. సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అయిన తండ్రి ఏం కోరుకుంటాడు? తన కొడుకు కూడా సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అవ్వాలని. అదే గురువు - శిష్యుని నుంచి కోరేది. సర్వజ్ఞుడు అవ్వాలని కోరుకుంటున్నప్పుడు ఈ అన్ని కష్టాలలోను ఆ సర్వజ్ఞత్వం గుర్తుంచుకోగలిగితే కదా! అది నువ్వు అర్థం చేసుకో నామధారకా అంటాడు సిద్ధపురుషుడు.

నీకు నమ్మకం లేదని నేను అనటం లేదు. ఉంటే ఈ విషయాన్ని గుర్తుంచుకో. ఆయన పరిస్థితులు మార్చలేదంటే మార్చలేక కాదు, చేతకాక కాదు. అది మీకు మంచిదని. నాకంటే ఎక్కువ తెలుసా గురువుకి? ఇంతవరకు ఏ గురువు దీనికి సమాధానం ఇవ్వలేదు. గురువుకి ఖచ్చితంగా మనందరి కంటే, మనల్ని ఏ పరిస్థితులలో ఉంచాలో తెలుసు కనుక, ఇలానే జీవిస్తూ ఉందాం, ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా.

### 3.అధ్యాయము

కష్టాలు ఎందుకు వచ్చాయని నిరంతరం మనందరికి ఒక ప్రశ్న. ఉదా : సైంటిస్ట్ కష్టపడి, Problems face చేసి ఒకటి కనిపెట్టాడు. ఏమయ్యింది అప్పుడు? మళ్ళా ఆ Problem ఇంకొకడికి రాకుండా, ఫలితం మాత్రం ఇచ్చాడు. వచ్చినా ఆ బాధకు తగిన పరిష్కారం లభిస్తుంది.



అంబరీషుడు - హ్రీం రవయే నమః - ఆకాశతత్వం - అంబరం మిత్రత్వం. ఈ అంబరీషుడు దగ్గరికి, ద్వాదశపారణ ముగిసింది. ఇంక ఆహారం తీసుకుందాం అనుకుంటూండగా దుర్వాసుడు వచ్చాడు. ఏకాదశి వ్రతం పూర్తయి ద్వాదశి ఘడియలు ప్రవేశించబోతున్నాయి, అప్పుడు వచ్చాడు మహానుభావుడు. అతిథిని ఆహ్వానించాడు అంబరీషుడు. నేను స్నానం చేసి వస్తాను (ఆహారం తీసుకోకు అని చెప్పి వెళ్ళాడు). ద్వాదశి ఘడియలు దాటిపోతున్నాయి. ఆహారం తీసుకోవచ్చా? కూడదా? సరే ఏదయితే అది అవుతుందిలే అని గ్రుక్కెడు నీళ్ళు త్రాగుతాడు, వ్రతభంగం కాకుండా. ఆ నీళ్ళు గొంతు దాటక ముందే దుర్వాసుడు వస్తాడు. శపిస్తాడు. అంబరీషుడు లాంటి మహాభక్తుడికి కష్టాలు ఏంటి? శాపం ఇవ్వటం ఏంటి? ఏమయ్యిందో ఆ శాపం వల్ల? సుఖంగా ఉండటం మంచిదా? కష్టం మంచిదా? అన్నది నిర్ణయించుకోగలుతాం మనం.

దుర్వాసుడు లాంటి వ్యక్తి శపిస్తే తిరుగులేదు. నువ్వు 10 జన్మలు ఎత్తు అని శపిస్తాడు అంబరీషుడుని. క్షమించమంటాడు అంబరీషుడు. క్షమించనంటాడు గురువు. అంబరీషుడు చేసిన తప్పు ఏంటంటే గురువు ఒక మాట అన్నాక గురువు మీద విశ్వాసం ఉంచి నోరు మూసుకుని మాట్లాడకూడదు. కాలం ఆగిపోయి ఉండేది, దుర్వాసుడు

వచ్చే వరకు. వ్రతభంగం చెయ్యను ఆహారం తీసుకోను అని అనుకొని ఉంటే వ్రతం జరిగేది. కాని అంబరీషుడు నేనేదో వ్రతం చేస్తున్నాను, ఆహారం తీసుకోకపోతే వ్రతభంగం అవుతుందని అహంకరించాడు. వచ్చింది దుర్వాసుడు లాంటి గురువు. అయినా తప్పు చేశాడు. దుర్వాసుడు లాంటి వ్యక్తి వచ్చి నేను వచ్చే వరకు ఆహారం తీసుకోకు అని చెపితే, తీసుకోకుండా ఉంటే ఏమయ్యేదో? ఆగితే ఏం పోయింది? అంబరీషుడుకి నమ్మకం లేదు.

ఆ నమ్మకం నిరంతరం ఉండాలి. అది అర్థం చేసుకోవాలి. అహంకారం కుట్టింది అతనిని. కాస్త తలనొప్పి వస్తే అప్పుడు గుర్తుకు వస్తాడు గురువు. అహంకారం ఎక్కడ ఉంటే అక్కడ బాధుతారు గురువులు.

అంబరీషుడుకి కాదు శాపం. భక్తుడుకి, గురువుకి పడింది. నేను శాపం ఇచ్చాను పో అంటాడు గురువు. అంబరీషుడు విష్ణువుని స్మరించాడు. బాబోయ్ నా భక్తుడికి శాపం ఇస్తే ఎట్లా ని విష్ణువు వచ్చాడు. నేను అనుభవిస్తాను వాటిని అంటాడు. గురువు నేను శాపం వెనక్కి తీసుకోను అంటాడు. గురువు వాక్కు అలాంటిది. అలాంటి గురువు అనుగ్రహం పొంది మీరు ఇక్కడికి వచ్చారు. ఆ గురుసత్తా అట్లాంటిది. దాన్ని మీరు పొందారు. కాని దానిని మర్చిపోయాం. దానిని గుర్తుంచుకోవటానికి ఇది. ఆ శాపం వల్ల ఏమయ్యింది? అంబరీషుడు మీడియంగా, మానవజాతికి నిరంతరం ప్రతి యుగంలోనూ 10 అవతారాలు లభించాయి. మనం ఎప్పుడెప్పుడు దారి తప్పినా, గురువు మనలని దారిలో పెడతాడు.

గురువు యొక్క సమగ్రత్వాన్ని చెప్పుకోవటానికి కూడా ఇది చెప్పుకోవచ్చు. విష్ణువుని కూడా 10 జన్మలు ఎత్తు అని శపించే సత్తా ఉంది గురువుకి. విష్ణువు 10 అవతారాలు ఎత్తాడు. అలాంటి వ్యక్తి దుర్వాసుడు. మరి ఎందుకు శపించాడు? అలాంటి గురువు కష్టాలు తీర్చలేడా అది గుర్తుంచుకోండి మీరు. ఎక్కడ నుంచి ఎక్కడికి లింక్ పెట్టాడో తెలీదు మనకి. గురువు మీద నమ్మకాన్ని పోగొట్టుకోకండి.

## 4. అధ్యాయం

గురువు అనుగ్రహాన్ని పొందటం ఎలా?

దీనికి 24 శక్తులను ఉపయోగించటం నేర్చుకోవాలి. అవి 5 జ్ఞానేంద్రియములు, 5 కర్మేంద్రియములు. వీటిని సమన్వయం చేసే 5 ప్రాణాలు. వీటిని కొలిచేవి తన్మాత్రలు.

5 జ్ఞానేంద్రియాలు + 5 కర్మేంద్రియాలు + 5 ప్రాణాలు + 5 తన్మాత్రలు =20 ఈ 20ని ఉపయోగించుకునే + మనస్సు+ బుద్ధి + చిత్తం + అహంకారం = 24.

ఈ 24ని ఎలా ప్రోదిచేసుకోవాలో తెలియాలి. దీనికే 4 రకాల శ్వాసలు చెప్పాను. అవి 1. ఇడ 2. పింగళ 3. ఇడ - పింగళ 4. సుషుమ్న.

నామధారకుడు గురువుని వెతుక్కుంటూ వచ్చాడు. స్వప్న దర్శనం అయ్యింది. భౌతిక జగత్తులో గురువు మీకు లభ్యము కాదు.

ఉదా : ఇంగ్లీష్ చెప్పేది శరీరధారి కాదు. అతని మనస్సులోని జ్ఞానం మన మనస్సులోకి ప్రవేశపెడతాడు అంతే. గురువు సూక్ష్మశరీరధారి, అతను కనిపించేంత వరకు స్థూల శరీరధారి చెప్పిన మార్గంలో నడుస్తూ ఉంటాం. ఎందుచేత గురువు వచ్చి చెప్పలేడు. చెప్పటం మొదలుపెడితే వాడే నడిపిస్తాడు. మనం చేసేది ఏం లేదు. స్థూల జగత్తులో గురువుని వెతుక్కోకండి. స్థూల జగత్తులోని వ్యక్తిని గైడ్‌గా భావించండి. మీ గురువు మీకు సూక్ష్మ శరీరంతో దర్శనం ఇస్తాడు. గురువు అనుగ్రహం మీకు లభించింది. ప్రూఫ్ ఏంటంటే మీరు ఈ మాటలు వింటున్నారు. ఇది వరకు ఈ సంగతి మీకు తెలీదు. గురువుని వెతుకుతూ కదలాలి మీరు. గురువే వెతుక్కుంటూ వస్తాడులే . . . . అనుకోకూడదు. నామధారకుడు గురువుని వెతుకుతూ బయలుదేరాడు. అప్పుడు గురువు స్వప్న దర్శనం ఇచ్చాడు. ఇన్ని కష్టాలు నాకెందుకు? గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు కదా అంటాడు.

నువ్వు మారు. నమ్మకం ఉంచుకో గురువు మీద. గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడుయే. ఏ క్షణంలో అయినా పరిస్థితులను మార్చి వెయ్యగలడు. ఆ నమ్మకాన్ని అలాగే ఉంచుకో. నీ అన్వేషణని నువ్వు కొనసాగిస్తూ ఉండు.



గురువు ఎంత సమర్థుడు అంటే దేముడికి కూడా శాపం ఇవ్వగలడు. శాపం ఇస్తే ఆయన ఇప్పటికీ అవతారాలు ఎత్తుతూనే ఉన్నాడు. దూర్వాసుడి ముని మనవడు వచ్చి మా తాత ఇచ్చిన శాపం నేను ఉపసంహరిస్తున్నానన్నాడు అంటే అప్పుడు దేవుడు అవతారాలు చాలిస్తాడు. కాని ఇది ఎవరికోసం? మన కోసం.

గురువుల కోపాలన్నీ విశ్వకళ్యాణానికే. గురువుల శాపాలను శాపాలుగా తీసుకోకండి. ఉదా : అహల్య అంబరీషుడు . . . . . శాపం అంటే నువ్వు ఇంతవరకు ఉండు అని హద్దు. అలాగే మనకొచ్చే కష్టాలు కూడా. ఏ కష్టం ఏ అనుగ్రహాన్ని ఇస్తుందో ? ఆ అవగాహన రావాలి. ఆ అవగాహన వచ్చినప్పుడు ఏం చెయ్యాలి? ఎట్టి పరిస్థితులలో ఉన్నా 5 జ్ఞా + 5 క + 5 ప్రా + 5 త + మ + బు + చి + అ = 24ను ఉపయోగించటం నేర్చుకోండి. మీరు ఇంకా ఉపయోగించుకోవటం లేదు. అవి మనల్ని ఉపయోగించుకుంటున్నాయి. 1 గంట జపం చెయ్యమంటే ఎన్నిసార్లు కదులుతామో? అది మొండా? మనం మొండా? తేల్చుకోవాలి. అది 4వ అధ్యాయము చెప్పింది. ఉదా : ఇడా - ప్రాణాయామం 15 నిముషములు చెయ్యాల్సిందే. ఆ పరమమూర్ఖత్వం రావాలి. సాధకుడికి. అది వచ్చిన వాడు ఏం చెయ్యబోతున్నాడో చెప్పేది 5 వ అధ్యాయం.

## 5వ అధ్యాయం

పుణ్యదంపతులు కష్టంలో ఉంటారు. కాని గురువు అనుగ్రహం వల్ల ఆ గురువే (శ్రీపాద శ్రీవల్లభుడుగా) పుడతాడు. గురువే మనలో పుడతాడు.అంటే మనమే గురువులుగా. ప్రజ్ఞాపుత్రులుగా మారుతామని గురువుగారు అంటున్నారు. అంటే గురువు వాళ్ళకి పుడతాడు. ఆయన జ్ఞానం వాళ్ళలోకి వస్తుంది. మన ద్వారా ఆయన జ్ఞానం లోకానికి అందివ్వబడుతుంది. అందివ్వబడినప్పుడు ఏం అవుతుంది? కుంటి, గ్రుడ్డి పోతాయి. కళ్ళు ఉండి చూడలేకపోతున్నాం మనం. ఈ సర్వత్రా వ్యాపించి ఉన్న అన్నింటిలోను ఆ భగవంతుడి వెలుగే ఉందని అందరూ అంటున్నారు. ఎక్కడ? మనకేం కనిపించటం లేదు. మనకి ఫైర్, ఫేన్, టీవీ . . . కనిపిస్తున్నాయ్యే కాని ఆ భగవంతుడు కనిపించటంలేదు. మన నడక కూడా కుంటి నడకే. సాధనలు చేస్తున్నాం తప్ప తీవ్రత లేదు. ఆ తీవ్రత తెచ్చుకునేందుకే ఇవి.అందుకని కుంటి, గ్రుడ్డి పిల్లలని సేవ్ చేస్తాడు గురువు. మనం చెయ్యవలసిన సాధనలు పూర్తిగా చెయ్యటం లేదు. అలాగే గ్రుడ్డి ఏ సాధనలు చెయ్యాలో తెలియటం లేదు. తెలుసుఅన్న అపోహ వద్దు మీకు. అది ఆయన (గురువు) చెపుతాడు. మన మార్గం మనం ఎన్నుకోవటానికి -5 వ అధ్యాయము సూచనలిస్తుంది.

మరి కుంటి, గ్రుడ్డి అయిన మనం ఈ గురువు అనుగ్రహాన్ని ఎలా పొందుతాం? భౌతిక జగత్తులో గురువుని గుర్తించటం కష్టం. అసలు గురువు ఎవరో ఎలా తెలుస్తుంది? దానికి తీర్థయాత్రలు చెయ్యండి. గోకర్ణక్షేత్రం గురించి చెపుతాడు. దాని అర్థం తెలుసుకోండి. అది పుణ్యతీర్థంగా ఎలా మారిందో తెలుసుకోండి. తర్వాత అసలు తీర్థక్షేత్రాలు ఎందుకు అంటే?

శిశువు అణువుగా తల్లి గర్భంలో ప్రవేశిస్తాడు. మెల్లిమెల్లిగా తల్లి యొక్క 6 చక్రాల నుంచి (లేక) 6 తీర్థాల నుంచి తన 6 చక్రాలు ఏర్పరచుకుంటాడు. అలాగే విరాట్ పురుషుని యొక్క తీర్థాలు చూస్తే తప్ప మనం ఆ విరాట్‌తో సంబంధం పెట్టుకోలేం. అది జరగదు. పాండవుల దగ్గర నుంచి ప్రతి మహాత్ముడు తీర్థయాత్రలు చేసినవాళ్ళే.చెయ్యని వాళ్ళని చూపించండి నాకు. అసలు తిరగటం ఇష్టంలేని రామకృష్ణ పరమహంస కూడా బృందావనం, కాశీ . . . . మొదలగునవి దర్శించాడు. అది చెయ్యటం వల్ల లాభం అర్థం చేసుకోండి. వాటిని విహారయాత్రలుగా మార్చకండి. ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని, వాటి మహిమని గుర్తించండి. అక్కడ ఎలాంటి వ్యక్తులు నివశించారో తెలియాలి. అవి గుర్తుంచుకొని, అక్కడికి వెళ్ళినప్పుడు, తరంగాలను పట్టుకోండి. ఆ తరంగాలు ఇప్పటికీ అలానే నిలిచి ఉన్నాయి.

ఉదా : ఎప్పుడో రాక్షసులు సంచరించిన స్థలంలోకి కుంతి ప్రవేశించగానే "నేను మళ్ళీ ఎందుకు పెళ్ళి చేసుకోకూడదు" అని ఆలోచించింది. అది క్షేత్ర మహిమ. క్షేత్ర మహిమ ఎందుకు మర్చిపోయామంటే అసలు అక్కడికి ఆ భావనతో మీరు వెళితే కదా? అందుకని తీర్థయాత్రలకి వెళ్ళే ముందు వాటి గురించి తెలుసుకొని వెళ్ళండి.

ఉదా : కపోతేశ్వరాలం (చేజర్ల లోనిది) అక్కడ శిబిచక్రవర్తి తన తొడ నుంచి మాంసం కోసి ఇచ్చాడు. కాని

ఇప్పటికి ఇన్ని వేల సంవత్సరాలుగా కదుగుతున్నప్పటికి అది కుళ్ళిన వాసన వేస్తూంటుంది. అదీ ఆ క్షేత్ర మహిమ. అక్కడికి ఆ భావనతో వెళ్ళాలి.

ఉదా : కోటప్పకొండ - అక్కడ కొండ క్రింది 14, 15 అడుగుల పొడవున్న వ్యక్తులు తపస్సు చేసుకుంటున్నారు. దేవుడికి తెలియాలి ఏ యుగం నుంచి తపస్సు చేస్తున్నారో అక్కడికి వెళ్ళి కూర్చుని పట్టుపడితే వాళ్ళు కనిపిస్తారు.కాని ముందు సాధన చెయ్యాలి. స్టైల్‌గా వెళితే కనిపించరు. సాధనలు చేసిన తర్వాత దానికి తగిన శారీరక, మానసిక స్థితులు వస్తే అప్పుడు వెళితే కనిపిస్తారు. అందుకని మిమ్మల్ని మీరు రిలాక్స్ చేసుకోకండి. పరిస్థితుల వల్ల చెయ్యలేకపోయాం అనకండి. పుణ్యక్షేత్రాలలోనికి వెళ్ళాలంటే దాని చరిత్ర, మహిమ తెలియాలి.

ఉదా : శ్రీశైలం. రోజూ 3.35 ని॥లకు అగస్త్యుడు అక్కడికి వస్తాడు, సశరీరంగా. మరి నాకు కనిపించడేం? మన డౌట్. కనిపిస్తాడు. కాని గుర్తించలేం. సర్వాంతర్యామి ఎక్కడ దాక్కుంటాడు. అన్ని చోట్లా తనే ఉన్న వ్యక్తి ఎక్కడ దాక్కుంటాడు? దాక్కోవాలన్నా ప్లేస్ ఉండదు. మనం కళ్ళు మూసుకుంటే ఆయనేం చేస్తాడు?

ఉదా : కాశీకి వ్యాసుడు రోజూ వస్తాడు.



అందుచేత మహర్షులు ఏరండి? అంటే వాళ్ళని పట్టుకునేందుకు సాధనలు చెయ్యండి. సాధనలు చెయ్యకుండా, మనస్సులు మారకుండా, మీలో మిత్రత్వం లేకుండా వాళ్ళు కనిపించరు. ఆ Vibrations మీరు తట్టుకోలేరు. మన మీద అనుగ్రహంతో కనిపించినా మనం తట్టుకోలేం. విశ్వరూపం చూపిస్తే అర్జునుడే వద్దు బాబోయ్ అన్నాడు. మరి మనం ఏం అవుతాం? అందుచేత వాళ్ళు కనిపించరు. వాళ్ళు కనిపించటం లేదన్నది తప్పు. వాళ్ళు దాక్కోలేరు. సువాసన వేసే పుష్పాన్ని మీరు దాచినా వాసన వస్తూనే ఉంటుంది. అందుకని సర్వాంతర్యామిని మీరు ఎక్కడ దాచగలరు దాచలేరు.

## 6. అధ్యాయం

ఒక్కొక్క క్షేత్రంలో ఒక్కొక్కరకమైన అనుభూతులు, సాధనలు మీకు ప్రసాదింపబడి ఉన్నాయి. తల్లి యొక్క శరీరం బిడ్డ శరీరాన్ని ఎలా ప్రొది చేస్తుందో, అలాగే తీర్థక్షేత్రాలు మన శరీరాన్ని ప్రొదిచేస్తాయి. అందుకని తీర్థయాత్రలు ముఖ్యం. ఆ వైబ్రేషన్స్ ముఖ్యం. అర్జునుడు తీర్థయాత్రలు చేశాడు. తప్పు చేస్తే తీర్థయాత్రలు చేసేవాళ్ళు. కాని ఈ దృష్టికోణంతో వెళ్ళాలి.

## 7. అధ్యాయము

ఒక అద్భుతమైన రహస్యం ఉంది. గురువు చెప్పినట్టు పూజ చేసేవాళ్ళకి, వాళ్ళ అంతట వాళ్ళు చేసే పూజలకి ఫలితంలో అనంతమైన తేడా ఉంటుంది. అసలు ఫలితాన్ని Compare చెయ్యలేరు మీరు. పూజ ఒక్కటే ఫలితం వేరు.



ఉదా : వెంకయ్యస్వామి పల్లెటూరిలో ఊట బావిలో రాడికి తల్లక్రిందులుగా వ్రేలాడి తపస్సు చేసేవాడు. (అంటే భౌతిక జగత్తులో ఇవ్వవలసిన వాటికి ప్రాముఖ్యత ఇవ్వాలి). మనం అలా తపస్సు చెయ్యక్కరలేదు, కాని మన దృష్టికోణం మారాలి. భౌతిక జగత్తుకి ప్రాముఖ్యత ఇవ్వకుండా, ఆధ్యాత్మిక జగత్తుకి ప్రాముఖ్యత ఇస్తే మీరూ తల్లక్రిందులైనట్లే. అది ఎలా చెపుతారు? అందుకని అది చెప్పటం చేతకాక, తల్లక్రిందులవ్వడం అన్నారు. ఆయన తపస్సు చేస్తుంటే, బావిలోని నీరు పడితే చప్పుడవుతుందని, నీరు పట్టేవారు కారు. తర్వాత ఆయన మూడ్ మారి అక్కడ నుంచి ఇంకో చోటుకి వెళ్ళి అక్కడ తపస్సు మొదలుపెట్టేవాడు. ఏం జరిగేది? ఆయన తపస్సు చేసిన పొలంలో దిగుబడి 20,000 నుంచి 40,000 వచ్చేది. తపస్సు చెయ్యనిచోట మందులు వేసినా అంత లాభం వచ్చేదికాదు. గురువు అనుగ్రహం, ఆయన చెప్పిన పూజా ఫలితం.. పూజ ఒకటే ఫలితాలు వేరువేరు అలాచేసే సుమతి అనే ఆవిడ - శ్రీపాదశ్రీవల్లభుని ఎలా పొందినదన్నదే- 7వ అధ్యాయము. ఆయన జ్ఞానానికి వారసులుగా, ప్రజ్ఞాపుత్రులుగా మారాలని కదా గురుదేవుల కోరిక. ఆ వేడి ఊపు- పింగళ - ప్రాణాయామం వల్ల వస్తుంది.

పైన చెప్పిన విషయములే గురువుగారి ఆత్మకథలో మనకి కనిపిస్తాయి భౌతికగురువైన మాలవ్యాగారి దగ్గర గాయత్రీ దీక్ష తీసుకుంటారు. కొన్నాళ్ళకు దాదా గురుదేవుల దర్శనం సూక్ష్మశరీరంతో అవుతుంది. గురుదేవులు తీర్థయాత్రలు చేస్తారు. హిమాలయాలలో. ఆయన గురువు ఆయనని హిమాలయాలలోని తీర్థక్షేత్రాలలో త్రిప్పారు.

## 9. అధ్యాయం

ఆశ్రమ ధర్మాలని వర్ణిస్తాడు. ఉదా : ఒక స్త్రీ - తల్లిగా, భార్యగా, అత్తగా, అక్కగా . . . . . . ఎలా ఉండాలనేది ఉంది. ఆయా పాత్రలను సక్రమంగా నిర్వర్తిస్తేనే గురువు అనుగ్రహం లభిస్తుంది. బాధ్యతలు వీడిన వారికి గతిలేదు. అందుకని ఆశ్రమ ధర్మాలను ఆత్మసాక్షిగా నిర్వర్తించండి. ఆ తర్వాత సాధన చెయ్యండి.

బాధ్యతలు + సాధనలు = ఫలితాలు. ఈ 2 కలసినప్పుడే సాధనలు +ve అవుతాయి.

ఉదా : శ్రీకృష్ణ సీరియల్‌లో యశోద కృష్ణుని మధురకి పంపించాలా? లేక తన వద్దనే అట్టిపెట్టుకోవాలా అన్నది సందేహం. అప్పుడు అక్రూరుడు అనేక ధర్మాలను, బాధ్యతల గురించి ఆవిడకి చెపుతాడు.

యశోద బాధ్యత కృష్ణుని బలి ఇవ్వటమే. వ్యక్తి, కుటుంబం, మతం, గ్రామం, లోక కళ్యాణానికి బలి అవ్వాలి. ఇదే భారతీయుల యుగయుగాల ధర్మం, సంస్కృతి.

ఉదా : కౌశికుడు అనే ఋషి 12 ఏళ్ళు తపస్సు చేసి కొన్ని సిద్ధులు పొందాడు. అతను కన్ను నులమగానే ఒక పిచ్చుక చనిపోతుంది. అతను చాలా గొప్పగా ఫీల్ అవుతాడు. భిక్షాటనకి ఒక ఇంటికి వెడతాడు. ఆవిడ ఇంటి పనులలో మునిగి, ఆలస్యంగా భిక్ష ఇస్తుంది. ఋషి విసుక్కుంటాడు.

పిచ్చుకని చంపిన నువ్వు కొంచంసేపు వెయిట్ చెయ్యలేవా? అని ఆవిడ ఇతనిని అడుగుతుంది. ఋషి ఆశ్చర్యపోతాడు. ఎట్లా తెలిసిందని అడుగతాడు.

ఏంవుంది నా ఇంటి బాధ్యతలను నేను సక్రమంగా నిర్వర్తిస్తున్నాను. అదీ నా శక్తి కావాలంటే ఈ విషయాన్ని ప్రక్కవీధిలోని వైశ్యుడుని అడుగు అంటుంది. అతను శెట్టి దగ్గరికి వెడతాడు. అక్కడా ఇలాగే ఆలస్యం అవుతుంది . . . . . . అతను ఆశ్చర్యపోతాడు. అప్పుడు కౌశికుడు సిగ్గుపడతాడు. గృహ ధర్మాలని నిర్వర్తించటం వల్లే ఇంత శక్తి వస్తే, నేను 12 ఏళ్ళు చేసిన తపస్సు నిరుపయోగమే కదా అని అనుకుంటాడు.

అందుకని ఆశ్రమ ధర్మాలు ముఖ్యం. తర్వాతే సాధనలు. కాని సాధన చేస్తున్నప్పుడు తీవ్రత ముఖ్యం.

9వ అధ్యాయము మరియు 10వ అధ్యాయములలో చాల తమాషా సంఘటనలు ఉంటాయి. ఆ రెండు సంఘటనలు ప్రతి శిష్యుడి జీవితంలోనూ జరుగుతాయి స్థూల, సూక్ష్మ జగత్తులలో కథలో స్థూల జగత్తులో జరిగిన సంఘటన.

ఒక వ్యక్తికి శూలవ్యాధి. ఏది తిన్నా కడుపునొప్పి. 4, 5 రోజులకి ఒకసారి తిన్నా బాధే. చివరికి పిచ్చెత్తి, ఇంక

బాధ నేను భరించలేను అని పడిపోయే స్థితికి వచ్చాడు. చనిపోదామని నది ఒడ్డుకు వెడుతుంటే గురువు ఎదురొస్తాడు ఏం చెయ్యబోతున్నావని అడుగుతాడు అతను అంతా చెపుతాడు గురువు నాతోరా విందు భోజనం పెడతాను అని అంటాడు అతను నవ్వి 2 మెతుకులు తింటేనే నాకు బాధ వేస్తోంది, అలాంటిది విందు భోజనమా అని అంటాడు సరే చివరికి వెళ్ళి గురువు ప్రక్కన కూర్చుని భోజనం చేస్తాడు, రోగం తగ్గిపోతుంది. ఇది మనకి సాధనలో ఉంటుంది. సాధనలో కూర్చుంటాం, 5 ని॥లు అవ్వగానే లేస్తాం. కదులుతాం, మాట్లాడతాం. ఇదే శూల వ్యాధంటే. ఇది మణిపురానికి సంబంధించినది. As above so below లాగ బాహ్యజగత్తులో దాని పరిణితులు కనిపిస్తూ ఉంటాయి మనకి. ఆ వ్యాధిని గురువు తగ్గిస్తాడు.

గురువు తల్చుకుంటే ఏం చెయ్యగలడు? ఈ అధ్యాయంలో మనం చూస్తాం. ఒక చాకలి రోజూ శ్రీపాద శ్రీవల్లభునికి అందరూ పెడుతున్నారు దణ్ణం, అని తనూ పెడతాడు. ఇలా కొన్ని నెలలు జరిగింది. ఒక యవనరాజు నదికి విలాసయాత్రకి వస్తాడు. అది ఈ రజకుడు చూస్తాడు. తనూ అలా అవ్వాలని కోరుకుంటాడు. గురువు ఇది చూసి, అతనిని పిలుస్తాడు. అతను కోరింది గురువు ఇస్తాడు.

అసలు గురువు ఏం ఇస్తాడు మనకి అని ఆలోచించం. మన స్థాయిలోనే ఆలోచిస్తాం. అసలు ఊహించలేం ఆయన ఇచ్చేది. మీ ఊహలు వద్దు. అవి చేసి ఇవన్నీ సంభవమేనా? ఎలా చేస్తారు అని ఆలోచిస్తారు. మీరు అడగకండి ఆయనని. అన్నీ తెలుసు కాబట్టే అతను గురవయ్యాడు. ఒక వేళ కోరినా రజకుడిలాగ గురుభక్తిని నిరంతరం జన్మజన్మలు మరువకుండా ఉండేట్టు అడగండి. అది ముఖ్యం.

## 13. అధ్యాయం

గురువు సర్వసమర్థతకి అనేక నిదర్శనాలు ఉన్నాయి. ఒక ఊరిలోని బ్రాహ్మణుని ఇంటిలో ఒట్టిపోయిన గేదె ఉంటుంది. ఈయన వెళ్ళి భిక్ష అడుగుతాడు (గురువు) ఆవిడ భర్త ఊరిలోకి యాయవారానికి వెళ్ళాడు, వచ్చే వరకు ఆగమంటుంది. ఈయనకి ఆవు సంగతి తెలియక, ఆవుపాలు ఇమ్మంటాడు. ఆవిడ ఎందుకయినా మంచిదని పాలు పిండితే ఆవు పాలు ఇస్తుంది. అవి గురువుకి భిక్షగా సమర్పిస్తుంది.

**గురువు యొక్క వాక్కే శిలాశాసనం.** దానికి మనలో - హ్రీం రవయే నమః - అనేది ఉండాలి.

ఉదా : మహావీరుడు నడుస్తుంటే ముళ్ళు తలలు వంచేవి, బాధ వేస్తుంది అతనికని. అహింసకి పరాకాష్ఠ. ఎవరినీ బాధపెట్టని వారికి బాధ ఎలా కలుగుతుంది. అంతా మిత్రత్వమే. అలా ఉండే వాళ్ళకి ఆవు (ఒట్టిపోయినది) కూడా పాలు ఇస్తుంది. ఆ మిత్రత్వం లేని వారికి అన్నీ శత్రువులే. అదే ఇందులోని భావం.

## 14. అధ్యాయం

ధర్మం భ్రష్టుపడితే, రాజుదారి తప్పితే, గురువు దారిని పోయే వాడితో వేదోద్ధరణ చేయిస్తాడు. మన జీవితాలలో జరుగుతోంది అదే. దారినపోయే వాళ్ళం. మనకి ఏం తెలీదు. కాని మనచేత క్రొత్త యుగాన్ని స్థాపించబోతున్నారు గురుదేవులు. అంటే మన కార్యక్రమాల వివరణ ఈ అధ్యాయంలో ఇన్‌డైరెక్ట్‌గా ఇవ్వబడింది. అంటే తెలీని మనచేత కూడా పనులు చేయిస్తారని భావం.

## 15. అధ్యాయము

### భస్మ ప్రాముఖ్యత

ఉదా : సత్యసాయి భస్మమహిమ మీకు తెలుసు. భస్మం ఎక్కడున్నా భస్మమే. అగరబత్తి దగ్గిర రాలిన భస్మం, బాబా ఇచ్చేది రెండూ ఒకటే. కాని ఉపయోగించుకోవటంలో తేడా ఉంది. తేడా విభూతిలో లేదు. ఆ ఇచ్చే చేతి తపస్సు, శక్తిలో ఉంది. వివేకానికి సంబంధించినది ఇది. అది బాబా వల్ల గొప్పదయ్యింది. జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోండి.



## 16. అధ్యాయము

మనం భస్మంగా ఎప్పుడు మారతాం? - చనిపోయాక. పుట్టినప్పుడు సంచిత, ప్రారబ్ధ కర్మలు ఉంటాయి. వాటిని బట్టి మనం జీవిస్తాం. దీని ప్రకారం - ఆగామి -కర్మ వస్తుంది. కాని గురువు ఈ 2 మార్చగలడు. కాని ఆయన మనకి సాధకులుగా లాభం ఏంటి? మనం అలా చెయ్యగలిగే గురువులుగా మారాలి. మీరు మీ కర్మని ఎలా మార్చుకోవచ్చో 16వ అధ్యాయం చెపుతుంది.

కాని ఇది కర్మపరివర్తన. అంటే ఇంకో జన్మలోనిది ఈ జన్మలోనికి మార్చగలడు. ఉదా : సుందరి మరియు దత్తుడు. ఇతనికి 30 సంవత్సరముల రాబోయే జన్మలోని ఆయుస్సుని ఈ జన్మలోకి మారుస్తాడు. అంటే కర్మని జన్మజన్మలలో ఇంటర్‌ఛేంజ్ చెయ్యగలడు.

## 17. అధ్యాయము

రుద్రాక్ష, సోమవార మహిమలు చెప్పబడ్డాయి. చదివి, అర్థం చేసుకోండి.

## 18. అధ్యాయం

మీ మానసిక స్థితి ఎలా మార్చుకోవాలో చెపుతుంది. ఎలాంటి ఆహారం తీసుకోవాలో చెపుతుంది. S.S.Y. అనే సంస్థలో ఈ వివరాలు లభిస్తాయి మీకు. ఒక బ్రాహ్మణుడికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలాంటిది కూడదో గురువు వివరిస్తాడు.

## 19. అధ్యాయము

వృక్షాలను ఎలా పోషించాలి? వాటి ద్వారా మన కర్మపరిపాకం ఎలా తీర్చుకోవాలి? అనేది ఇన్‌డైరెక్ట్‌గా చెప్పాడు. అది ఎలా ఉపయోగించుకోవాలో మీరు ఆలోచించుకోండి. అది చెప్పకూడదు. రావి, ఉసిరి, మేడి ..... చెట్ల ద్వారా మీ బాధలు ఎలా పోగొట్టుకోవాలో ఉంది దీనిలో. చదవండి.

## 20. అధ్యాయం

### గురుచరిత్ర పారాయణ = గురుసన్నిధి

అది గుర్తుంచుకోండి, పారాయణ చేస్తున్నప్పుడు. గురువు ఉన్నప్పుడు ఎలా ఉంటారో, అలా లేనప్పుడు కూడా ఉండటం నేర్చుకోండి. అందుకు కావలసిన సూక్తులు ఇందులో ఉన్నాయి.

## 23. అధ్యాయం

శ్రీగురు తత్వమే గురుచరిత్ర. గురువు అనుగ్రహం మీమీద ఉంది అంటే మీరు గురుచరిత్ర పారాయణ చెయ్యగలరు. గురుచరిత్ర గురు అనుగ్రహం కోసం చెయ్యండి. దాని కోసం మిగతావి వదులుకోండి. అప్పుడు ఆ అనుగ్రహం మీకు లభిస్తుంది. అసలు అది పూర్తి చెయ్యటమే గురు అనుగ్రహం, అని ఉదా : ఇస్తాడు ఇందులో. కష్టాలు వస్తే రానివ్వండి. అవి వస్తాయి. కాని సంకల్పం తీవ్రంగా ఉంటే అవి మిమ్మల్ని ఏమీ చెయ్యలేవు. సర్వసమర్థుడు అయిన గురువు మీకు ఆ మాత్రం సాయం చేయలేడా? కాని మళ్ళీ తనే Test చేస్తాడు. Becareful.

ఇన్ని లాభాలు ఉన్నాయి గురుచరిత్ర వలన. అందుకు పారాయణ చెయ్యండి. ఉత్తినే చెప్తే ఏం లాభం? గురుచరిత్ర చదివిన తర్వాతే, గురుతత్వం అర్థం అవుతుంది. అప్పుడు మిగతావి చదివితే ఫలితం బాగా ఉంటుంది. మీకు ఏ సమస్య వచ్చిన ఇందులో సొల్యూషన్ దొరుకుతుంది.

వీలయితే ఇతరుల చేత కూడా చేయించండి. ఇలాగే మిగతావి సాధనా పరంగా గమనించుకుంటూ చదవండి.

స్వస్తి

# సూర్య, చంద్ర, అగ్నివిద్య - సంక్షిప్త పరిచయము

(ది. 12-10-97 మధ్యాహ్నం 12 గంటలకు సుకృతావిల్లా నుండి మాష్టారు, డా॥ యమ్ శ్రీరామకృష్ణ గారు)

సూర్యవిద్య, చంద్రవిద్య, అగ్నివిద్య. ఈ మూడూ మనం నేర్చుకోవాలి. ఈ మూడే సూర్య చంద్రాగ్నిలోచన అని చెప్పుకుంటూ ఉంటాం . లలితా సహస్రనామంలో కాని, శివుడి గురించి చెప్పుకుంటున్నా గూడా సూర్యుడు, చంద్రుడు, అగ్ని శివుడికి ఈ మూడు లోచనాలు. ఈ మూడు లోచనాలు అంటే అర్థమేంటి? ఈ మూడింటిని ఉపయోగించుకుని మనమేదైనా తెలుసుకోగలుగుతాం. సూర్యుడు లేకుండా ఇల్యూమినేషన్ లేదు. సూర్యుడు లేనప్పుడు ఇల్యూమినేషన్ ఏంటి చంద్రుడు. చంద్రుడు లేనప్పుడు ఇల్యూమినేషన్ ఏంటి అంటే అగ్ని.

## సూర్యవిజ్ఞానము

అంచేత ఈ మూడింటిలో సూర్యుని నుంచి ఇల్యూమినేషన్ ఎలా పొందాలి అన్నది సూర్యనమస్కారాల్లో నేర్చుకొంటున్నాం మనం. ప్రొద్దున్న చేసేటటువంటి సూర్యనమస్కారాలలో సహస్రారము, సహస్రారముల నుంచి హ్రాం మిత్రాయ నమః (ఆజ్ఞాచక్రము): ప్రపంచమంతా నా మిత్రులే. వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన.

హ్రీం రవయే నమః (విశుద్ధి): నా వాక్కు ఎప్పుడూ గూడా ఇతరులకి స్ఫూర్తి, ప్రేరణ ఇచ్చేటట్టుగానే ఉంటుంది.

హ్రూం సూర్యాయ నమః (అనాహతము) : సూర్యుని నుంచి సత్‌ప్రేరణ సూర్యుడు ఎలాగవుతే నిరంతరం ప్రతీ వాళ్ళను ఉత్సాహ పరుస్తూ ఉంటాడో, ఆఖరికి ఓ విత్తనాన్ని గూడా ఉత్సాహపరుస్తాడు. ఓ విత్తనం గూడా జెర్మినేట్ అవ్వాలంటే సూర్యుడుండాలి. అలాగే నేను కూడా నా ప్రెజెన్స్ వల్ల ఇతరులలో ఉన్నటువంటి ఆ సంస్కారాలను నేను జెర్మినేట్ చేయిగలుగుతున్నాను.

హ్రైం భానవే నమః (మణిపూరకము) : దాని తర్వాత వనరులు. ఏదైనా జెర్మినేట్ చేయాలి అదీ చేయాలి అంటే కావలసినటువంటి వనరులు కావాలి. ఆ వనరులు ఎక్కణ్ణుంచి వస్తాయంటే సూర్యుని నుంచి వచ్చేటటువంటి విశ్వకర్మ కిరణాల నుంచి బుధగ్రహం నుంచి వస్తాయి అని. అందుకే బుధగ్రహం మీద కేంప్ పెట్టుకుందాం అనేది. దాని తర్వాత

స్వాధిష్ఠాన చక్రము (హ్రౌం ఖగాయ నమః) - స్వాధిష్ఠాన చక్రంలో ఏం చేస్తాం మనం, సుషుమ్న, సురాధన ద్వంద్వము. అంచేత ప్రకృతిలో కష్టము - సుఖము, మానము - అవమానము, శీతము - ఉష్ణము. ఈ మూడు రకాలైనటువంటి ద్వంద్వాలే ఉన్నాయి. ఈ మూడు రకాలైనటువంటి ద్వంద్వాలను ఉపయోగించుకుంటూ.

హ్రః పూష్ణే నమః (మూలాధారము) : పోషణ ఇస్తూ ఉంటానికి ప్రయత్నము చేస్తాము అనేది సూర్యవిజ్ఞానము.

## చంద్ర విజ్ఞానము

ఇంక చంద్ర విజ్ఞానానికి ఏం చేస్తున్నాం మనం షోడశీమంత్రం చేస్తున్నాం. ఆ షోడశీ మంత్రానికి 16 కళల గురించి మనం మాట్లాడుకుంటూ ఉంటాం. నిత్యకళ, సదాఖ్యాకళ నిరంతరము 16 కళలు పూర్తిగా ఉండేటటువంటి కళ అంటే ఏమిటో సౌందర్యలహరిలో శ్రీచక్రం గురించి శంకరాచార్యుల వారు వివరించి చెప్పారు. దాన్ని అర్థం చేసుకోవటానికే మనము లోళ్ళ లక్ష్మీధరదేశికుల్ని గురువుగా స్వీకరించి, చంద్రుడు లోకి వచ్చేటటువంటి 15 కళలు, చంద్రుడు లోంచి సూర్యుడులోకి వెళ్ళేటటువంటి 16 కళల్ని దత్త నమస్కారాలతో పాటు కలుపుకుని చేసుకుంటూ ఉంటాం.

## అగ్నివిద్య

కానీ ఇదంతా చేసుకున్నాక కూడ మళ్ళా ఏం కావాలి? చంద్ర విద్య, సూర్యవిద్యతో పాటు మనకి అగ్నివిద్య కావాలి. ఈ అగ్నివిద్యను మనకు నేర్పేటటువంటి గురువు దత్తాత్రేయుడు. ఈ దత్తాత్రేయ సాంప్రదాయంలో ధుని ఉంది. నిరంతరము ధుని వెలుగుతూ ఉంటుంది. అగ్నిహోత్రుడు. నిత్యాగ్నిహోత్రుడు. అంచేత ఈ నిత్యాగ్ని హోత్రతత్వానికి ప్రాతిపదికగా మనం సంక్రాంతినాడు ఆ దత్తక్షేత్రాలన్నీ చూడాలి అని ఒక కోరిక. మీరు రెడీ చేసుకోండి దానికి. అంచేత ఇవాళ నుంచే స్టార్ట్ చేస్తాం ప్రోగ్రామ్ మనము. దత్తదర్శనము,దత్తచరిత్ర. గణపతి సచ్చిదానంద స్వామి వ్రాసింది. దాని తర్వాత ఎక్కిరాల భరద్వాజ వ్రాసినటువంటి గురుచరిత్ర. ఇది నిరంతరము ఒక వారం ఇది, ఒక వారం అది, ఒక వారం అది, ఒక వారం ఇది. చరిత్ర. అలాగ మనం సంక్రాంతి వరకూ చదువుతాం అది. అప్పుడు ఒక బస్సు మాట్లాడుకొని బయల్దేరదాం. అదీ మన నెక్స్ట్ ప్రోగ్రాం. ఈ లోపల అగ్ని అంటే ఏమిటో మన గురువుగారు చెప్పారుగదా, స్ఫూర్తినిచ్చేది. ప్రేరణనిచ్చేది, ఉత్సాహపర్చేది. అగ్ని సూక్తం ఉంది కదా. వీలైతే ఇ.కె. గారి అగ్నిసూక్తాన్ని కాస్త మధ్యమధ్యలో చూస్కుంటూ ఉండండి. అగ్ని గురించి లిటరేచర్ ఏదైనా దొరకుతే అది చదువుతూ ఉండండి. చాలా మంది అగ్ని గురించి వ్రాశారు.



# ఋషుల కార్యప్రణాళికకు మీడియమ్స్‌గా మారండి

(ది. 14-10-97న చిలకలూరిపేటలో జరిగిన 1008 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపా, మహాకాల యజ్ఞము అనంతరము మాష్టారు యిచ్చిన సందేశము)



ఓం . . . . . . . ఓం . . . . . . . . ఓం . . . . . .

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర:
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమ:

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పథం దర్శితంయేన తస్మై శ్రీ గురవే నమ:

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యమ్
భర్గో దేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్ ॥ 3 సార్లు॥

షోడశీమంత్రం

శ్రీం క ఏ ఈ ల హ్రీం

హ స క హ ల హ్రీం

స క ల హ్రీం

॥ 3 సార్లు॥

మనము చాలసార్లు చెప్పుకున్నటువంటి విషయాలే. కాని ఈనాడు ఆ విషయాల యొక్క ప్రాముఖ్యత చాలా ఎక్కువుంది. మన దగ్గర టైమూ చాలా తక్కువుంది. రెండున్నర సంవత్సరాలు మాత్రమే మన దగ్గర ఉన్నది టైము అని ఋషులు చెప్తున్నారు. ఈ రెండున్నర సంవత్సరాలలో మనం మూడు పన్లు చేయాల్సి ఉంది. చాలా జాగ్రత్తగా మీరు వ్రాసేసుకోండి మనస్సుల్లో. మనం ఏ పనిచేసినా ఈ మూడు పన్లే చేస్తాం మనం.

## ఋషులు ఇచ్చిన వారసత్వం

మొట్టమొదట పని ఏమిటీ అంటే భారతదేశము యొక్క ఋషులు ఏ ఆధ్యాత్మిక వారసత్వాన్ని మనకి అందించారో ఆ వారసత్వాన్ని మనం తిరిగి పొందవలసి ఉంటుంది. వారసత్వం హక్కు అలాగే ఉంది. కానీ మనం వాళ్ళ దగ్గరకి వెళ్ళటం లేదు మనం. ఏ అమెరికాయో, రష్యాయో, ఎక్కడికో వెళ్ళాలనుకుంటున్నాం తప్ప. మన ఋషులు హిమాలయాలలో ఈనాటికీ జీవిస్తూ మన భారతదేశానికి యిచ్చినటువంటి ఆ అద్భుతమైనటువంటి వారసత్వాన్ని మనము తిరిగి మనము ముందు పొందాలి. ముందు మన దగ్గరుండాలి వెలుతురు. ఇంకోళ్ళకు వెలుతురు ఇవ్వాలీ అంటే. ఇది మొదటి మాట. మరి ఆ ఋషులిచ్చినటువంటి వారసత్వము ఏమిటీ అంటే జ్యోతిష విజ్ఞానం ఇచ్చారు. కళ్ళు ఇచ్చారు. కళ్ళుంటే తప్ప ఏమీ చూళ్ళేం మనం. ఆ కళ్ళని మూడు పదాలుగా అందించారు మనకి. సూర్యవిజ్ఞానము, చంద్రవిజ్ఞానము, అగ్ని విజ్ఞానము. ఈ మూడు విజ్ఞానాలలో మనలో వీలవులే మూడు శాస్త్రాల్లోను నిష్ణాతత్వం పొందవలసినటువంటి వాళ్ళు ఉన్నారు. లేపోతే ఏదో ఒకదాని మీద మీరు ఏకాగ్రత చేసి దాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చెయ్యండి.

## వ్యక్తిగత, కుటుంబ జీవితాల్లో పరిపూర్ణమైన ఆదర్శం

కానీ ఒక వార్నింగు. చాలా జాగ్రత్తగా వినండి ఈ మాటలు. ఇది కనక మీరు తప్పారో అధోగతి పాలవుతాం మనం. మనం చేసేటటువంటి ఈ అద్భుతమైనటువంటి ప్రయత్నాలన్నీ కూడా బూడిదలో పోసిన పన్నీరవుతాయి. ఏమిటి అంటే ముందు మన కుటుంబాలలో మన జీవితాలు ఆదర్శంగా లేకుండా, ఇతరులకు ఆదర్శం చెప్పేటటువంటి బాధ్యత లేదు. మనము రాజకీయ నాయకులము కాదు. చెప్పింది చేస్తాం. చేయుటానికి ప్రయత్నం చేస్తాం. వ్యక్తిగత జీవితములో కుటుంబ జీవితములో పరిపూర్ణమైనటువంటి ఆదర్శం మనక్కనిపించాలి. కుటుంబ సభ్యులలో మన కుటుంబ సభ్యులే అనాదరణకి గురి అవుతే, మన కుటుంబ సభ్యులతోనే మన ప్రవర్తన సమానంగా లేకపోతే, ఏం జేస్తాం మాష్టారు వాళ్ళు ఈ దారిలో లేరు కదా! ఈ దారిలో లేనంతమాత్రాన మనస్నేహితుల్ని ఏం చేస్తున్నాం మనం. దెబ్బలాట్టం లేదు కదా వాళ్ళతో. కుటుంబంలో ఈ కార్యక్రమాలు ఘర్షణకి కారణం అవుతే ఈ కార్యక్రమాలు దయచేసి వదిలేయండి.

## ఎందుకు ఇంత కఠినంగా మాట్లాడాల్సి వస్తోంది?

కానీ ఈ వంకపెట్టి మానేయుటానికి ట్రై చేయకండి. ఇదొక అలుసు తీసుకుని, మీరే చెప్పారు కదా అంచేత మానేస్తున్నాం లేపోతేనా ప్రపంచాన్ని ఊపి పారేసే వాళ్ళం. కబుర్లు చెప్పొద్దు. ఇంట్లో చెప్పినవన్నీ మనం చెయిటంలే. ఇంట్లోవాళ్ళు సినిమాకి వెళ్ళొద్దంటే వాళ్ళకి చెప్పకుండా దొంగతనంగా సినిమాకెళ్ళి పోతున్నాం. పాపం వాళ్ళు అమాయకులు, వాళ్ళకి తెలీదు మనం సినిమాకు వెళ్ళామని. ఆ విధంగా కూడా ఈ కార్యక్రమాల్లో మీరు పాలుపంచుకోవచ్చు. ఇంట్లోవాళ్ళకి చెప్పి ఇంట్లోవాళ్ళ కోరికానుసారమే మనం చేస్తున్నాము అనేది నేను మాట్లాట్టం లేదు కాని, మీ ప్రవర్తన కుటుంబ సభ్యులపట్ల ఆదర్శంగా ఉండాలి. చాలా జాగ్రత్తగా చేయండి. రెండు మూడు నెలల లోపల మీ ప్రయత్నాలు కుటుంబానికి ఆదర్శంగా లేకపోతే, మీరు పరిపూర్ణంగా లేకపోతే, ఋషులే మిమ్మల్ని బయట తీసిపడేస్తారు. ఎందుకు ఇంత కఠినంగా మాట్లాడాల్సి వస్తోంది అంటే, వాళ్ళు నాపట్ల కఠినంగా తయారువుతున్నారు. ఇది వరకు నేను ఇలా ఉండేవాణ్ణి కాదు. మీకు తెలుసు. కాని నేను చేసేదేం వుంది, నా గురువు నన్ను తిడితే, ఆఫీసులో బాస్ తిట్టాడనుకోండి. ఇంట్లో వచ్చి భార్య మీద అరుస్తాం. భార్య పిల్లలమీద అరుస్తుంది. పిల్లవాడు వాడి కంటే తక్కువ శక్తి ఉన్నటువంటి స్నేహితుణ్ణి వాయించేస్తాడు. అలాగే గురువులు నన్ను తిడుతూ ఉంటే నేను మిమ్మల్ని తిట్టేస్తున్నా.

## నోరు విప్పి క్షమాపణ చెప్పుకోండి

కానీ అక్కడ రహస్యాన్ని అర్థం చేసుకోండి. అందమైనటువంటి కుటుంబము, అందమైనటువంటి వ్యక్తిగత జీవితము లేకపోతే ఏ మొహం పెట్టుకుని మనం ఇతరులకి అందంగా ఉండమని జీవించమని చెప్తాం మనం. ఆ భావన అర్థం చేసుకోండి. చాలా చాలా జాగ్రత్తగా మనం జీవించాలి. మన జీవితము ఇతరులకి ఆదర్శంగా మారాలి.



స్టూడెంట్సు అయినాసరే, భర్త అయినా సరే, భార్య అయినాసరే, అన్నదమ్ములయినా సరే, వాళ్ళు ఎవరైనా సరే, ఇది జ్ఞప్తికి ఉంచుకోండి. డిసెంబరు లోపల ఈ ప్రక్షాళనా కార్యక్రమం మాత్రం మీరు పూర్తిగా చేసేసుకోండి. ఎవరి, మన కుటుంబ సభ్యులలో మన వల్ల ఎవరికైనా ఆవేదన కలుగుతోందీ అని తెలుస్తే నోరు విప్పి క్షమాపణ చెప్పుకోండి. సిగ్గుపడకండి. ఆ క్షమాపణ చెప్పుకోటంలోనే ఆనందం ఉంది. ఇన్నాళ్ళు మనం చేసి వాళ్ళని బాధపెట్టినవేమైనా ఉంటే ఇంక బాధ పెట్టను. నావల్ల నీకు ఇంక బాధ కలగదు అనే ప్రతిజ్ఞ మీరు మనసులో చేసుకోటం కాదు. వాళ్ళను పిలిచి బుజ్జగించి వాళ్ళకు మీరు చెప్పేటటువంటి బాధ్యత చాలా ఎక్కువగా ఉంది. ఇది మొదటి వార్నింగ్.

## మనము మీడియమ్స్‌గా పనిచేస్తున్నాం

రెండవ వార్నింగ్ అతి ఉత్సాహవంతులకి. మీరు చాలా తొందరగా ముందుకి వెళ్ళిపోతే మీతోపాటు వెనకాల వచ్చేవాళ్ళు వెనక పడిపోతారు. ఇష్టకామేశ్వరి (శ్రీశైలం) ప్రయాణంలో కొంత మందికి ఇది అనుభవమే. కదా! అంచేత మీరు తొందరగా వెళ్ళిపోకండి. మీతోపాటు ఎవరు వస్తున్నారో వాళ్ళని గమనించుకోండి. వాళ్ళకి మీరు చెప్పినటువంటి విషయాలు అవగాహన అవుతున్నాయా లేదా చూస్కోండి. మనం ముందు పరిగెట్టి వెళ్ళిపోతే లాభం లేదు. మనతో పాటు ఈ ప్రపంచంలో ఉన్నటువంటి 800 కోట్ల మానవజాతిని మొత్తం Entire human population ని ఈ రెండున్నర సంవత్సరాలలో ఈ మార్గంలోకి తీసుకురావలసిన బాధ్యత ఋషులది. దానికి మనము మీడియమ్స్‌గా పనిచేస్తున్నాం. అదృష్టం మనది అది. మనకి విషయం అర్థమైంది.కానీ ఈ అదృష్టాన్ని వేరేరులా పోగొట్టుకోకండి. ఈ బాధ ఉందనో, ఆ బాధ ఉందనో, వీళ్ళు సరిగా లేరనో, వాళ్ళు సరిగా లేరనో మీకు వచ్చిన ఈ అవకాశాన్ని పోగొట్టుకోకండి.

## మీ జీవితాన్ని అందంగా, ఆనందంగా తీర్చి దిద్దుకోండి

కుటుంబ సభ్యులతో మీ ప్రవర్తన చాలా ఆనందమయంగా ఉంది అనే కబురు నాకు తెలిస్తే నేను ఎంతో ఆనందిస్తాను. దానికి మీకు డైరెక్ట్‌గా నేను వేడుకుంటున్నాను. డైరెక్ట్‌గా, నేను ఏదైనా తప్పు చేసి ఉంటే మీరు నన్ను క్షమించెయ్యమని సభాముఖంగానే అడుగుతున్నాను. అలాగే మీరు మీ కుటుంబ సభ్యులలో అడగటానికి తప్పేముంది. నేను అడుగుతున్నా గదా మిమ్మల్ని, నేను ఏదైనా తప్పు చేస్తే క్షమించేయండి అని. అలాగే చిన్నవాళ్ళయినా, పెద్దవాళ్ళయినా భార్య అయినా, భర్త అయినా, అన్నయినా, తమ్ముడయినా, చెల్లెలు అయినా అక్కయినా ఇదివరకు మీ ప్రవర్తన ఎలా ఉన్నా దాన్ని విస్మరించండి. దాన్ని కెలుక్కోకండి. మర్చిపోండి దాన్ని. దాన్ని మర్చిపోయి ఈనాటి నుంచి మీ జీవితాన్ని అందంగా, ఆనందంగా తీర్చిదిద్దుకోండి. తీర్చిదిద్దుకుంటూ మీరు చెయివలసినటువంటి మూడు కార్యక్రమాలు ఉన్నాయి.

## పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల గురుత్వము

సూర్య విజ్ఞానాన్ని అర్థం జేసుకోండి. చంద్రవిజ్ఞానాన్ని అర్థం చేసుకోండి. అగ్నివిద్యను అర్థం జేసుకోండి. కాని గురువు లేకుండా ఏ విద్యా ఫలించదు. కానీ గురువు ఎలాంటి వాడయి ఉండాలి, ముందు గురువుకి తెలియాలి, గురువుకే తెలీకపోతే వాడేం చెప్తాడు. అంచేత నా సలహాని మీరు పాటిస్తే చాలా మంచిది. నా జీవితంలో ముగ్గురు గురువుల యొక్క ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. వాళ్ళు ముగ్గురూ కూడా ప్రపంచ మానవాళిలో ఏ ఒక్కరు గూడా వెనకబడి ఉన్నా వాళ్ళకోసం మేము తిరిగి తిరిగి జనిస్తాము అనేటటువంటి ప్రతిజ్ఞాబద్ధులైనటువంటి గురువులు. వారిలో ఒకరు సూర్యవిజ్ఞానాన్ని పూర్తిగా మనకు అందించినటువంటి పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు. వారు గూడా ఈ రోజు నుంచీ మీకు గురుత్వం వహిస్తారు అని ఆయన తరఫున నేను హామీ ఇస్తున్నా. కండిషను ఏంటీ అంటే గాయత్రీ మంత్రాన్ని మీరు పూర్తిగా ఉపయోగించుకోవటానికి ప్రయత్నం చేయండి. మీరందరూ కూడ ఆ శ్రీరామశర్మ ఆచార్య గురువు యొక్క శిష్యులే. నేను చాలాసార్లు మీతో చెప్పాను నేను. మీరు గురువు యొక్క శిష్యులూ అనుకోటం కాదు. ఆ గురువు చెప్పి "ఈయన మా శిష్యుడు" అనాలి. ఈనాటి నుంచీ శ్రీరామశర్మ ఆచార్య ఖచ్చితంగా మిమ్మల్ని శిష్యులుగా స్వీకరిస్తారు. కానీ ఆయన స్వీకరించారు కదా అని మీరు మరికాస్త జాగ్రత్తగా ఉండకపోతే అంత ఉదాత్తమైనటువంటి మహానుభావుని యొక్క శక్తి నిర్వీర్యమైపోతుంది జాగ్రత్త.

## శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికుల గురుత్వము

రెండోది 15వ శతాబ్దంలో పుట్టినటువంటి, ఇంతవరకూ చాలామందికి పరిచయం లేనటువంటి ఇంకొక గురువు ఉన్నారు నాకు. శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికులు. చంద్రవిద్య, షోడశీవిద్యకు ఆయన అధిష్ఠాన కర్త. ఆయన కూడా ఈ రెండున్నర సంవత్సరాలపాటు ఎవరు షోడశీ విద్య చెయిదల్చుకున్నా వారికి నేను గురుత్వం వహించి వాళ్ళను కాపాడుతాను అనేటటువంటి హామీ ఇచ్చి ఉన్నారు. ఖచ్చితంగా వాళ్ళ హామీని వాళ్ళు పూర్తి చేసుకుంటాడు. కానీ నేను చెప్పిన కండిషను మీరు పూర్తి చెయ్యాలి. మీ వల్ల మీ కుటుంబ సభ్యులుగానీ, ఎవరూ బాధపడకూడదు. అహింస, మొట్టమొదట యమ నియమాలలో పాటించవలసింది అహింస. ఒక చీమ క్కూడా మన వల్ల బాధపడకుండా మనం జీవించటానికి ప్రయత్నం చేద్దాం. ఒక్క రోజులో మారలేం. ఒక్క రోజులో మారమని గురువులు కూడా మిమ్మల్ని ఆశించరు. కానీ మీరు చేస్తున్నటువంటి అనేక పన్లను మీరు సమీక్షించుకోండి. అప్ టు ద మార్క్ లేదు. కానీ ఈ రోజు ఈ క్షణం నుంచి (వరకు) మీరు ఎలా ప్రవర్తించినా మర్చిపోండి. దాని గురించి నేనూ పట్టించుకోను, మా గురుదేవులు పట్టించుకోరు కానీ, ఈ క్షణం నుంచీ చాలా జాగ్రత్తగా మీ జీవితాన్ని నిభాయించుకోండి. రెండు, మూడుసార్లు కాలు జారొచ్చు, తప్పులు జరగొచ్చు, ఏం పర్వాలే. గురువుగారికి చెప్పటం మళ్ళీ ఆ తప్పు చెయికుండా ఉండటానికి ప్రయత్నం చెయ్యండి. కుటుంబ సభ్యులతో సామరస్యత, మన సభ్యులతో సామరస్యత లేకపోతే అసలు ఈ సాధనలన్నీ వేస్టే. మా లోళ్ళ లక్ష్మీధర దేశికాచార్యుల యొక్క అనుగ్రహాలు, పండిత శ్రీరామశర్మ ఆచార్య యొక్క అనుగ్రహాలు కూడా వేస్టే. ఇది చంద్రవిద్యకు సంబంధించినటువంటి గురువు.

## దత్తాత్రేయ ప్రభువు

మరి అగ్నివిద్యకు? దత్తాత్రేయ ప్రభువు. సహ్యాద్రి పర్వతాలలో ఈనాడూ ఆయన సంచరిస్తున్నాడు. ఇటువంటి యజ్ఞాలు జరిగినచోట ఆయన సశరీరంగా చాలాసార్లు వచ్చి వెళ్తూ ఉంటాడు. మనం గుర్తించగలుగుతే మన అదృష్టం. గుర్తించగలగాలీ అంటే ఆ దత్త చరిత్ర, సాయిచరిత్ర, ఆ షిర్డీసాయి చరిత్ర, ఆ సత్యసాయి చరిత్ర మీరు ఆదర్శంగా మలచుకోండి అగ్నివిద్యకు.

## అయాచక, అపరిగ్రహ వ్రతాలు - జాతక చక్రాన్ని మార్చే అగ్నివిద్య

ఈ మూడు గురువులు, పండిత శ్రీరామశర్మ ఆచార్య, ఆయన మీ నుంచి కోరుకునేది రెండు లక్షణాలు. అయాచక వ్రతము, అపరిగ్రహ వ్రతము. ఎవర్నీ ఏమీ అడక్కండి. ఎవరి దగ్గర నుంచి ఏమీ తీసుకోకండి. లోళ్ళ లక్ష్మీధర దేశికులు, ఏదైనా అడగదల్చుకుంటే అమ్మని అడగండి. ఆ జగన్మాతని అడగండి. ఆవిడ ఇవ్వలేనిది మిగతావాళ్ళు ఏం ఇస్తారు. మనుష్యుల్ని మాత్రం అడగొద్దు. మనం ఆ జగన్మాతనే అడుగుదాం. దానికి మీకు ఇంకాస్త గైడ్‌లైన్స్ కావాలీ అంటే సౌందర్య లహరి మీద ఆధిపత్యం కావటానికి ప్రయత్నించండి. అగ్నివిద్య, ఇవాళ మనం చేసినటువంటి అగ్నివిద్య ప్రపంచంలో ఇంతవరకు నాకు తెలుసున్నంత వరకు ఏ ఋషి అందివ్వలేదు. మీ జాతక చక్రాలను మార్చి వేసేటటువంటి విద్య. ఖచ్చితంగా మారుతుంది. కానీ జాతక చక్రాన్ని మీరు రెండు నిమిషాల పాటు ఓం భూర్భువః స్వః, ద్వాదశరాశి అంటే మారదు. జాతకం మారాలీ అంటే తపస్సు చెయ్యాలి. ఆ తపస్సు చేసే విధానము ఈ యజ్ఞవిధానం ద్వారా మీకు అందించటం జరిగింది. గురు పాదుకాస్తవాన్ని అర్థం చేసుకోండి. ఆ 12 రాశులలో మీ సమర్పణాభావం ఎలా ఉండాలో తెలుసుకోండి. నవగ్రహాలు, రాహువు, -కేతువు ద్వారా కుండలినీ జాగరణ ఎలా జరుగుతుందో తెలుసుకోండి.

## కుండలినీ జాగరణకు ఆంక్షలు తీసివేయబడ్డాయి.

ఈ రోజునుంచీ గూడ మానవజాతికి కుండలినీ జాగరణకు కావలసినటువంటి తలుపులు పూర్తిగా తీసివేయబడ్డాయి. పూర్తిగా. ఇది వరకు కుండలినీ జాగరణలో కావలసినటువంటి రహస్యము కానీ, కుండలినీ జాగరణ పద్ధతుల్లో ఉండేటటువంటి రహస్యాలు గురువులు తీసేశారు. ఆంక్షలు తీసివేయబడ్డాయి. మీరు మానసికంగా భయపడుతూ నేను చేయలేను అంటే తప్ప కుండలినీ సాధన క్కూడా ఏ విధమైనటువంటి ఆంక్షలు



లేవు. కానీ ఈ ముగ్గురు గురువుల శిష్యులుగా, కుండలినీ సాధకులుగా మీరు మారాలీ అంటే రోజుకి కనీసము 5 గంటల సాధన మీ నుంచి నేను ఆశిస్తున్నాను. అది మీరు ఎలా చేస్తారో, ఏమి చేస్తారో మెల్లిగా మీరు అలవాటు పడండి. నవంబరు మొదటి వారం నుంచి మాత్రము పూర్తిగా మీ సాధనా విధానాలన్నీ కూడా నేను నా చేతుల్లోకే తీసుకుంటాను. ప్రతీ నెలా మీకు ఏవిధమైనటువంటి సాధనలు అందివ్వబడతాయో వాటిని ఖచ్చితంగా చేస్తూ ఉండండి. ప్రతీ నెలా సాధనలు మారుతూ ఉంటాయి. ఒక్కొక్క నెలలో మీరు ఎంత ముందుకు రావాలో అంత ముందుకు రావటానికి కృషి చెయ్యండి. వెనకబడితే ఏం చెయిగలం? వెనకబడకండంతే. టైమ్ లేదు. వెనకబట్టానికి అసలు టైమ్ లేదు. కానీ నేనిచ్చే సాధనలో ఒక కండిషన్ ఉంటుంది. అందరి కంటే తక్కువ అభివృద్ధి సాధించిన సాధకుడి స్థాయిని తీసుకుని అక్కణ్నుంచి కార్యక్రమాలు ఇస్తాను. అంచేత ఈ కార్యక్రమాలు నేను చేయిలేకపోయాను అని అంటానికి మాత్రము మీకు ఏవిధమైనటువంటి అవకాశము ఉండదు. ఒకటే అవకాశము ఉంటుంది. నేను చెయ్యను. నాకిష్టం లేదు అని మానేస్తే మీరు మానెయ్యొచ్చు. అంతేతప్ప సాధన చెయ్యలేక పోయాను అనేటటువంటి సాధన మాత్రము మీకు అందివ్వబడదు.

## తీర్థక్షేత్రాలు

ఇదంతా చేస్తే కూడా ఇంకొక్కపని మీరు మనస్ఫూర్తిగా చెయ్యాలి. ఎలా చేస్తారు. ఏమి చేస్తారు, దాని కోసమే అసలు ఈ సమావేశంకు నేను పిలిచింది. భారతదేశము యొక్క ఆత్మ భారతదేశపు యొక్క తీర్థక్షేత్రాలలో ఉంది. పుణ్యక్షేత్రాలలో ఉంది. కాని ఈనాడు మనం పుణ్యక్షేత్రాలకు ఎలా వెళ్తున్నాం? మా స్నేహితుడొకతను బదరీనాథ్ వెళ్ళాడు. ఏమయ్యా బదరీనాథ్‌లో నువ్వేం చూశావ్ అనడిగాను నేను. రామకృష్ణా నీకు తెలీదు, అబ్బా! అన్నాడు. నేనెంత ఆనందించానో! ఊరించాడు. తర్వాత ఏం చెప్పాడు అంటే బదరీనాథ్‌లో కూడా ఇడ్లీ, సాంబార్ దొరుకుతుంది అన్నాడు. ఇదీ మన తీర్థయాత్రలు. ఇడ్లీ, సాంబార్ తింటానికా మీరు వెళ్ళేది? బదరీనాథ్‌లో ఏ ఋషి తపస్సు చేశాడు, ఆ ఋషి యొక్క తపశ్చర్యను మీరు పీల్చుకోండి. ఆ సిద్ధక్షేత్రాలకు వెళ్ళండి. ఉత్తినే వెళ్లటం కాదు. ఆ సిద్ధ క్షేత్రాలలో ఆ గురువులు చేసిన తపస్సును స్వీకరించండి అని.

## నిరంతరము మీకు ఈ ముగ్గురు మహానుభావుల గైడెన్స్

చాలాసార్లు నేను మీకు ఉదాహరణ ఇస్తుంటాను. కాశీకి వెళ్ళిన వాళ్ళందరూ కూడా కాశీ యూనివర్సిటీ చూస్తారు. వచ్చి చాలా బావుంది మాష్టారు అంటారు. కానీ వాళ్ళకు డిగ్రీ రాదు. బావుందంటారంతే. కానీ కాశీ హిందూ విశ్వవిద్యాలయం నుంచి మీకు డిగ్రీ రావాలంటే ఏం చెయ్యాలి? ముందు అక్కడ సీట్ సంపాదించుకోవాలి. మీకు నేను గ్యారంటీ ఇచ్చేదేంటంటే శ్రీరామశర్మ ఆచార్య, లోళ్ళ లక్ష్మీధరదేశికులు, దత్తాత్రేయ ప్రభువు సీటు గ్యారంటీ. కానీ ఇచ్చిన సీట్‌ను సద్వినియోగం మీరు చేస్తారా, లేదా? నేను చెప్పలేనది. మీరు చెప్పాలది. "అది గూడా మీరే చూస్కోండి మాష్టారు, మా సాధనలు గూడా మీరే చేయండి. బాబూ, చెయిగలిగితే చేసేసి ఉండేవాళ్ళం. మీ సాధనలు మేం చెయిలేం. మీ భోజనాలు మేం చెయిలేం. కదా! అదొక్కటీ మీరు చేయండి. అంచేత కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో సీట్ ఎలా వస్తుందో, దానికి ఏ ప్రయత్నం చెయ్యాలో మీకు తెలియకపోవచ్చు. కానీ మీ అందరి తరఫున ఈ ముగ్గురు ఋషులు . ఈ ముగ్గురు మహానుభావుల యొక్క ఆశీర్వచనాలు, గైడెన్స్ మీకు నిరంతరం ఉంటుంది. ఖచ్చితంగా చేస్కోండి దీన్ని.

## ఇంట్లోవాళ్ళు మిమ్మల్ని క్షమించకుండా గురువు క్షమించడు

ఇవాళ నుంచీ మీ జీవితాలలో మార్పు తెచ్చుకోండి. మార్పు మీ ఆచరణలో కనిపించాలి. మీరు చేసిన తప్పులన్నీ మీ వాళ్ళ దగ్గర ఒప్పుకోండి. అందరి ముందూ చెప్పాల్సిన పని లేదు. రహస్యంగా మీ వాళ్ళ దగ్గర మీరు ఒప్పేసుకుని, వాళ్ళు మిమ్మల్ని క్షమించాను అన్పించండి. చాలా అవసరం అది. ఇంట్లో వాళ్ళు మిమ్మల్ని క్షమించకుండా గురువు క్షమించడు. క్షమించటానికి రెడీయే. కాని గురువు ఇంట్లోవాళ్ళు కూడా క్షమించటానికి రెడీయే. కండిషను ఏంటంటే మళ్ళీ తిరిగి మీరు ఆ తప్పులు చెయికూడదు. నా కార్యకర్తల నుంచి ఈనాటి నుంచీ మిమ్మల్ని నా కార్యకర్తలుగానే నేను స్వీకరిస్తున్నాను. నేను ఆశించేది అది. మీరు చేసేటటువంటి ప్రతీ తప్పుకి నేను బాధ్యత వహించాల్సి ఉంటుంది.

ప్రతీ తప్పుకి నేను శ్రీరామశర్మ ఆచార్యకి, లోళ్ళ లక్ష్మీధరదేశికాచార్యులకి, దత్తాత్రేయ ప్రభువుకి జవాబు చెప్పుకోవాల్సి వస్తుంది. నేను మాత్రం కొంచెం మొండివాణ్ణే. ఒక నెల చూస్తాను. రెండు నెల్లు చూస్తాను. అస్తమానూ నేను జవాబు చెప్పుకోను. ఈ రెండు మూడు నెల్ల లోపల మీరు అనుకున్న దారిలోకి రాకపోతే, స్నేహ సంబంధాలు పోవు. గురుశిష్య సంబంధాలు పోతాయి. అది మీ ఇష్టం, గురుశిష్య సంబంధాలు ఉంచుకుంటారో, స్నేహ సంబంధాలు ఉంచుకుంటారో. స్నేహ సంబంధాలు గ్యారంటీ. గురు శిష్య సంబంధాలకి మాత్రము మీరు చాలా కష్టపడాల్సి ఉంటుంది . ఇదీ నేను చెప్పదల్చుకున్నది.

## శ్రీశైల క్షేత్ర ద్వారాలను సిద్ధక్షేత్రాలుగా మార్చండి

మూడోది ఇంకో విశేషమైనటువంటి మాట ఏంటీ అంటే తీర్థస్థలాల గురించి చెప్తా శ్రీశైలం నుంచి తిరుపతి వరకూ ఉన్నటువంటి పట్టణాలమీద కాన్సన్ట్రేట్ చేస్తున్నాం మనం. శ్రీశైలంలో ఇష్టకామేశ్వరికి వెళ్ళాం మనం. శ్రీశైలానికి ద్వారములైనటువంటి నాలుగు క్షేత్రాలు త్రిపుర సుందరి, సిద్ధవటము, ఉమామహేశ్వరము, ఆలంపూర్ ఇవి వెళ్ళాం మనం. వెళ్ళి వచ్చేసి ఇంక పడుకోటం కాదు. ఆ సిద్ధక్షేత్రాలుగా మార్చాలి మనం వాటిని. అక్కడ కావల్సినటువంటి వసతులు మనం సమకూర్చాలి. అక్కడ పాలరాతితో విగ్రహాలు కాదు మనం నిర్మించాల్సింది. మనవాళ్ళు ఓ పదిమంది అక్కడికి వెళ్తే, అక్కడ తగిన సాధనలు వాళ్ళు చేస్కొటానికి కావల్సినటువంటి పరిస్థితి మనం కల్పించాలి. దానికి మీరు ఏం చెయగలరు? ఎలా చెయగలరు అన్నది మీలో మీరు మాట్లాడుకోండి. ఇవాళ సాయంత్రం వరకు సాధ్యమైనంత వరకు వెళ్ళిపోకండి మీరు. భోజనానంతరము డిస్కస్ చేయండి మీలో మీరు. మీరు ఏం చెయబోతున్నారు? ఆలంపూర్, ఉమామహేశ్వరము, సిద్ధవటము, త్రిపురాంతకము.

## ఉజ్జయిని - మహాకాలుడు

ఇది కాకుండా భారతదేశానికే మకుటాయమాన మైనటువంటి ఒక అతి పుణ్యక్షేత్రం ఉంది. ఉజ్జయిని. దాని విలువ ఎవరికీ తెలీదు. కానీ భోజరాజు, విక్రమార్కుడు, కాళిదాసు ఇలాంటి మహా మహా ప్రభృతులందరూ కూడా ఆ ఉజ్జయినీ నుంచే వచ్చారు. "జై మహాకాల్" అనేటటువంటి ఆ పిలుపు ఆ మహాకాళేశ్వరం నుంచే మనం తెచ్చుకున్నాం. భారతదేశాన్ని మళ్ళా తిరిగి జగద్గురు పీఠంలోకి మనం పెట్టుకోవాలీ అంటే ఉజ్జయినీ తీర్థయాత్ర మన జీవితాలలో ఒక అంగం అవ్వాలి. సంవత్సరానికి ఒకసారైనా మనము ఉజ్జయినీకి వెళ్ళితీరాల్సిందే. ఇది ఆజ్ఞ. సజెషన్ కాదు. మీరు వెళ్ళి తీరాల్సిందే. అందరూ కల్సి వెళ్తారా, అప్పుడప్పుడూ వెళ్తారా మీ యిష్టం అది. ఉజ్జయిని చిప్రా నది ఒడ్డున ఉన్నటువంటి అద్భుతమైనటువంటి ఆ శక్తిని మళ్ళా మనం భారతదేశానికి అందించాలి.

## మీరు స్నేహితులా, శిష్యులా నిర్ణయించుకోండి

ఇదంతా కాకుండా ప్రతీ నెలా రకరకాలుగా మనం మాట్లాడుకోటానికి వసతులు, వీలు కలుగుతూ ఉంటుంది. దాన్ని గుర్తించుకుంటూ నేను చెప్పినటువంటి ఈ విషయాలలో నేను మీకు బాధ కలిగించేదేది ఏదైనా ఉంటే, మరి నేనే ప్రాక్టీస్ చెయ్యాలి గదా! నన్ను క్షమించెయ్యండి. కానీ బాధ కలిగినా, కలక్కపోయినా సాధనలో తీవ్రత తగ్గినా, కుటుంబ సభ్యులపట్ల గానీ, స్నేహితులపట్ల కాని మీ ప్రవర్తన గురువుల స్థాయికి అనుగుణ్యంగా లేకపోతే మన మధ్య ఉన్నటువంటి గురుశిష్య సంబంధము ఖచ్చితంగా నాశనమైపోతుంది. అది నా వేపు నుంచి అవదటి. గురువులే చూసు కుంటారు. స్నేహ సంబంధము ఆల్వేస్ వెల్కమ్. మీరు స్నేహితులా, శిష్యులా నిర్ణయించుకోవాల్సిన బాధ్యత మీదే.

స్వస్తి

జై మహాకాల్ జై జై మహాకాల్



# విజయదశమి సందేశం

(ది 12-10-97 ఉదయం గం॥ 10.10 నుండి 10.40 వరకు 50, సుకృతావిల్లా, గుంటూరు (మాష్టారి నివాసం)లో యిచ్చిన విజయదశమి సందేశం)

## భగవంతుడు మన నౌకరు కాదు - మనం భగవంతుని నౌకర్లము

మన Role ఈ సంవత్సరం, ఈ రోజు నుంచీ, విజయదశమి నుంచీ ఏంటీ అంటే భగవంతుడికి మనం నౌఖరము కానీ, భగవంతుడు మన నౌఖరు కాదు. ఇన్నాళ్ళు మన పూజలు అవీ ఏంటంటే నువు నాకేం ఇస్తావ్? అదే కదా భగవంతుణ్ణి మనం అడిగేది. సాయిని అడిగేది. మనం అది అడగం ఈ రోజు నుంచీ. We have stopped that role.

## భగవంతుణ్ణి మేమేం అడగం

నీకు నేను ఏమి ఇవ్వగలను? గురువుగారు కూడా శ్రీరామశర్మ ఆచార్య ఏమన్నాడంటే "నీకే కాదయ్యా", ఆయన గురువుకి చెప్పింది. "నీకేగాదు, మంచిపని ఎవరు చెప్పినా నేను ఆయనకు శిష్యుణ్ణే వాళ్ళకు". అంచేత హిమాలయాల్లో ఉన్న ఋషులందరికీ కూడా శ్రీరామశర్మ ఆచార్య శిష్యుడే. మనం మర్చిపోతాం ఆయన ఆత్మకథ చదివినా కూడా, ఈ విషయం గుర్తుండదు మనకి. . . . అప్పుడాయన గురువేం చెప్పాడు "చూట్టానికి కోతే కానీ ఇతను హనుమంతుడు. చూట్టానికి గ్రద్దే కాని ఇతను జటాయువు. చూట్టానికి మనిషే కాని ఇతను అర్జునుడు" అని చెప్తాడు గురువు. అంచేత మీకు ఆ దమ్ము ఉంటే రండి. ఈ రోజు నుంచి ఏంటా స్లోగను గుర్తుంచుకోండి. మీ వయస్సుతో సంబంధం లేదు. మీ ఆరోగ్యంతో సంబంధం లేదు. మీరు ఏ స్థితిలో ఉన్నారో సంబంధం లేదు. మీరు ఎక్కడున్నారో అక్కడే ఇది చెయ్యండి. ఏంటి మీరు చేసేదీ అంటే భగవంతుణ్ణి మేమేం అడగం. "ఏమయ్యా, నీకేదన్నా కావాలంటే నేను చేసిపెడతా. నన్ను ఏదన్నా చేయమంటావా చేయించుకుంటే చేస్తా. చేయి నివ్వకపోతే, పరిస్థితులు మాత్రం నేను కల్పించుకోటానికి నాకు చేతకాదు, అంత సమర్థత లేదు. కాని నువ్వు పరిస్థితులు కల్పిస్తే నీ కోసం నేను చేస్తా, పాటుపడతా". పరిస్థితులు కల్పించలేదూ, ఇప్పుడు విదురుడు ఏం చేశాడు ఇప్పుడు, ఇందాక "శ్రీకృష్ణ"లో పంపించేశాడు తన్వేవాళ్ళని. తను చెయివలసిందంతా చేశాడు. చేశాక ఊరుకోలేదు. నాయనా చూసుకో అన్నాడు. కదా! అదీ మన పరిస్థితి.

## గురువుని ఏమీ అడగం

మనం మన శాయశక్తులా మనం ఎక్కడున్నామో అక్కడ ప్రయత్నాలు చేస్తాం గాని, ఇంక నువ్వు నాకు అదివ్వలేదు, నాకు ఇది చెయిలేదు. ఎంచేతంటే వాటికి అంతుండదు. కోరికలకి అంతుండదు. ఎంచేత అంతుడదు? పెళ్ళి కాలేదు. పెళ్ళయింది. అమ్మాయి పుట్టింది. కొడుకు పుట్టాలి. కొడుకు పుట్టాడు, కొడుక్కి ఆరోగ్యం బాలేదు. ఆరోగ్యం బావున్నాక స్కూల్లో సీట్ రాలేదు, ఎలిమెంటరీ స్కూల్లో. సీట్ రాలేదు. బాగా చదవటం లేదు. ఇదంతా గురువే చేసుకోవాల్సి, వీళ్ళేం చేయరు. ఇదంతా చేసుకున్నాక మనమేం చేస్తాంట? అర్థరహితం కదా! ఇంక చిన్నపిల్లల మనస్తత్వాలు వదిలేద్దాం మనం. బచ్చా మనస్తత్వాలు వద్దు. మనం గురువుకి ఇద్దాం ఇంక. చాలా గురువు నుంచి అనేక జన్మల బట్టీ మనం పొందాం. చాలు ఇంక. ఇంక ఆ పొందటానికి అంతుండదు కదా! అంతేం ఉంటుంది నువు, సైకిల్ ఉంటుంది. సైకిల్ కొన్నాక లూనా అంటావ్. లూనా అన్నాక స్కూటర్ అంటావ్. స్కూటర్ అన్నాక మారుతీ సుజకీ అంటావ్. రోల్స్‌రాయస్ అంటావ్. ఏరో ప్లేన్స్ అంటావ్.

## ఎక్కడ ఏ పరిస్థితుల్లో ఉంచితే ఆ పరిస్థితుల్లో ఉంటాం

వద్దు. నీకు ఏరో ప్లేన్స్ మీద వెళ్ళాల్సిన అవసరం ఉంటే గురువే పంపిస్తాడు. పంపించలేదు. చెయ్యవ్. మనకున్న వసరులలో మనకి చేతనైనటువంటి పని మనం చేస్తాం తప్ప, ఇంక ఎప్పుడూ ఇంక ఈషణ్మాత్రము గురువుని ఏమీ అడగం. ఎక్కడ ఏ పరిస్థితుల్లో మనల్ని ఉంచితే ఆ పరిస్థితుల్లో ఉంటాం. అలా ఉన్నవాళ్ళే పైకొచ్చారు. మన భక్తులందర్నీ చూడండి.

వివేకానంద ఉన్నాడు, 8 సంవత్సరాలు కన్యాకుమారి నుంచి హిమాలయాలు, హిమాలయాల నుంచి

కన్యాకుమారి వరకూ తిరుగుతాడు. రామకృష్ణ పరమహంస చనిపోయాడు. చనిపోతూ చనిపోతూ ఏం చెప్పాడు "సన్యాసుల్ని అప్పచెపుతున్నాను నీకు. పిల్లలు వీళ్ళు. శరీరాలవుతే బానే ఉన్నాయి. వయసులో గూడా నీ కంటే పెద్దవాళ్ళే వాళ్ళందరు. కాని వాళ్ళకు తెలీదు సన్యాసులంటే ఏంటోను. నేర్పు వాళ్ళకి". వాళ్ళ బాధ్యత తీసుకోవాలి, తీసుకున్నాడు. ఆసేతు హిమాలయం ప్రయాణించాడు. ఎందుకు ప్రయాణించాడు, రామకృష్ణ పరమహంస ఒక విషయం చెప్పమన్నాడు ప్రపంచానికి. అది వినడానికి ఎవడూ రడీగా లేడు. రామకృష్ణ పరమహంస దగ్గరికి వెళ్ళి మాకు ఇలా బాధగా ఉంది. ఈ రోగాలున్నాయ్, అవున్నాయి, ఇవున్నాయి అని ఆయనకెంత పిచ్చెక్కించేశారంటే, చివరకు ఆయన సాయిబాబా దగ్గరకు వచ్చి మొత్తుకున్నాడు. "బాబూ నీలాగా కఠోరంగా ఉంటేగానీ చాతకాదు నాకు, నేనేదో మెత్తగా ఉండి", వచ్చిన వాళ్ళందరికి రైట్ అంటమే పని ఆయంది "వచ్చినవాళ్ళందరికీ రైట్ అంటున్నాను. ఎవరవుతే రావాలో నాదగ్గరికి వాళ్ళని వీళ్ళు రానివ్వటం లేదు".

## కోరికల లిస్టు ఎప్పటికీ పూర్తికాదు

చాలా జాగ్రత్తగా అర్థం జేసుకోండది. చాలాసార్లు అందరు గురువుల దగ్గరా జరిగిన తప్పేంటి అంటే ఈ కోరికల లిస్టున్నవాళ్ళున్నారే, ఈ కోరికల లిస్టు అసలు ఎప్పటికీ పూర్తిగాదు. దానికేవుంది ఇవాళ నాకు తుమ్ములొస్తున్నాయి. తుమ్ము లాగిపోయాయి. తుమ్ములాగిపోయాక టీ కావాలి. టీ ఆగిపోయింది. టీ ఇచ్చారు. టీ ఇచ్చాక ఇడ్లీ కావాలి. భోజనం కావాలి. భోజనంలో ఫలానా విషయం ఇస్తేనే నువ్వు. నమ్ముతాను నేను. సాయిని ఎప్పుడు నమ్ముతాను అంటే ఇవాళ నా భోజనంలో నాకు స్పెషల్ ఐటమ్ ఏదన్న ఎవరైనా తీసుకొచ్చి పెడితే ఓహోహ్, సాయి అంత గొప్పవాడు లేడు! వద్దు, మనం అలా చేసుకో వద్దు. దీనివల్ల ఏమవుతోంది, సాయిని ఎందుకు పూజించాలో అందుకు పూజించే వాళ్ళు సాయి దగ్గరికి రారు. సాయి చరిత్ర చదువుతే మీకు ఆ తేడా తెలుస్తుంది. భరద్వాజ వ్రాసిన సాయి చరిత్ర, మిగతావాళ్ళు వ్రాసిన సాయిచరిత్ర చదివితే. భరద్వాజ వ్రాశాకే సత్యసాయి బాబా గురించి, షిరిడీసాయిబాబా గురించి ఏమన్నా అవగాహన వస్తోంది. లేకపోతే సాయిబాబా అంటే ఎవడూ, Valueless. ఎంచేతంటే కొబ్బరికాయలు ఇచ్చేవాళ్ళు, టిపిలు ఇచ్చేవాళ్ళు, అంటే ఇప్పుడు సుకృతకు చాక్లెట్ ఇస్తే ఎంత విలువో మీకు ప్రమోషన్ ఇస్తే అంతే విలువ. అంతకంటే పెద్ద Value ఏం లేదు. ఆవిడకు చాక్లెట్‌లు ఇష్టం. మీకు ప్రమోషన్‌లు ఇష్టం. కానీ ఈ ప్రమోషన్ వల్ల సాయిబాబాకు ఏం లాభం లే. చాక్లెట్‌ల వల్లా సుకృతకు పెద్దగా చదువు వచ్చేదేంలే కదా! కానీ ఈ చాక్లెట్ లివ్వటం వల్ల ఏదో తను నాలుగు మంత్రాలు చదివిందనుకో, ఆ నాలుగు మంత్రాలు చదివించటానికి ఈ చాక్లెట్ ఉపయోగపడితే మంచిదే కదా! అంచేత మీకు ప్రమోషన్ వస్తే ఏదో పదిసార్లు కాస్త మంచి మార్గంలో వెళ్తే బానే ఉంటుంది గానీ, ప్రమోషన్ వచ్చాకా దానిపై ప్రమోషన్ కావాలి. నాకు హక్కున్నా లేకపోయినా, సీనియారిటీ ఉన్నా, లేకపోయినా రకరకాల కారణాలు పెట్టి మిగతావాళ్ళను తొక్కేసి నేను ముందుకు వెళ్ళాలి, అలా చేస్తే సాయి చాలా గొప్పవాడు. అలా చెయిలేదనుకో, ఓసీ ఈ సాయేనా సత్యసాయి ఉన్నాడు. సత్యసాయి యేనా ఇంకోడెవడో ఉన్నాడు. వెళ్తూ ఉంటాం అలాగ.

## సైనికుడు లాభం చూడడు

వద్దు మనము ప్రజల్ని ఈ భ్రమలోంచి బయటపడేద్దాం. భ్రమలోంచి బయటపడేయటానికి మొట్టమొదట మనం నేర్చుకోవల్సింది ఏంటీ అంటే గురువు నుంచి ఏమీ అడగను. ఇది మొదటి సంకల్పం. ఇలా తీసుకోగలిగేవాళ్ళు యుగసైనికులుగా రండి. మీ బాధ్యత ఆయన తీసుకుంటాడు అన్నది నిర్వివాదము. తీసుకోలేకపోయినా మనకు అనవసరం. ఆయన తీసుకోలేదే, నేను యుగసైనికుడుగా చేరాను కదా నాకేం లాభం? సైనికుడు లాభం చూడ్డు. ప్రాణం ఇచ్చేస్తాడు. ఆ దమ్మున్నవాళ్ళు దగ్గరికి రావాలీ అని నా కోరిక. అంచేత మిగతావాళ్ళు అందరూ ఆటోమేటిగ్గా కట్. ఏవిధమైన గూడా నా స్వార్థ ప్రయోజనాల కోసము గురువు ఏం చేశాడు అనే ఆలోచన వచ్చిందనుకోండి మీకు, నా దగ్గరకు రావలసిన అవసరంలే.

## బాధలకు ఏం లేదా సొల్యూషను?

కానీ మరి కష్టాలున్నాయి గదా, బాధలున్నాయి గదా!! మరి ఆ బాధలకు ఏంటి సొల్యూషను? మరి మీ దగ్గర ఏం లేదా సొల్యూషను? మిగతా అందరికంటే గూడా చాలా పెద్దదైనటువంటి సొల్యూషనుంది. స్మర్తుగామి సిద్ధక్షేత్రము. అక్కడకు వ్రాసుకోండి మీరు. ఏ గురువు చెయిలేనిది ఆ సిద్ధక్షేత్రము చేస్తుంది. గ్యారంటీగా మీకు. అది



చెయలేకపోతే ఇంక ఏ గురువు చెయిలేడు. అది మెల్లిమెల్లిగా ప్రపంచానికి ఇవాళ కాకపోతే కొన్ని సంవత్సరాల తర్వాత అర్థమవుతుంది. తిరుపతి ఇప్పుడున్నటువంటి రష్ మీరు చూసుకుని 20 సంవత్సరాల క్రితం. . . . . .సిద్ధక్షేత్రములో ఉన్నటువంటి వెంకయ్యస్వామి సొరకాయలస్వామి, షిర్డిసాయి వాళ్ళకు దమ్ముంటే చెస్కుంటారు. వాళ్ళు చాతకాని దద్దమ్మలనుకో వాళ్ళు, నాకేంటట? వాళ్ళను పెట్టానక్కడ. ఏదో వాళ్ళు బాగా చాతొచ్చిన మహానుభావులు అని. వాళ్ళేమన్నారు. "మీరేమీ కంగారుపడకండి. ఆర్తితో పిలిచిన వాళ్ళెవరైనా ఉంటే మేం చేస్తాము అన్నారు".

## మిలట్రీ కేంప్

కానీ ఆ ఆర్తితో ఉన్నవాళ్ళతోపాటు అక్కడ ఏం చేస్తున్నాను అంటే ఒక మిలట్రీ కేంప్ తయారుజేస్తున్నాను. మిలట్రీ కేంప్, మిలట్రీ కేంపే. ఇంక అక్కడ మిలట్రీలో, మొన్న నేను ఒక సినిమా చూశాను. ప్రతీహారా, ఏదో సినిమా మిలట్రీది. ఎవరతను నానాపటేకరా, వాడు కమాండో. కమాండో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్. కావాలని జాయిన్ అవుతారు వాళ్ళు. కమాండో అవుదామని. వాడు పెట్టే హింసకి తట్టుకోలేక పారిపోతాడు ఒకడు. వాడితో చెప్తాడు, నువ్వు మగాడివవుతే నించో. లేదూ అంటే పారిపో! నేను చేసేది ఏం వుంది అక్కడ? అంచేత యుగసైనికులుగా మీకు దమ్ముంటే రండి. దమ్ము లేకపోతే మాత్రము నా టైము నేను మిమ్మల్ని Waste చెయినివ్వను. ఎట్టిపరిస్థితుల్లోను అదీ కండిషను.

## స్మర్తుగామి సిద్ధక్షేత్రము

అంటే నా టైము వేస్టవుతోంది అంటే మీరు నిత్యజీవితంలో ఉండే బాధలు, నిత్యజీవితంలో ప్రాబ్లమ్సు మరేం చెయ్యాలి? దానికి పెద్ద సొల్యూషను ఇచ్చాస్నేను. ఇప్పుడున్న స్మర్తుగామీ సిద్ధక్షేత్రం, రాబోయే 10,15 సంవత్సరాలలో మిగతా అన్ని క్షేత్రాలు పోతాయి. గ్యారంటీగా పోతాయి. ఉండవ్. అదే మిగుల్తుంది. ముందు మీరు పట్టుకుంటే సీనియారిటి. ముందొచ్చిన శ్యామా ఆ ముందొచ్చిన మహల్సాపతి బాబాకు దగ్గరైపోయారు. ఎందుకు దగ్గరైపోయారు అంటే వాళ్ళేం భగవద్భక్తులు కాదు, ముందొచ్చారు దగ్గరికి ఎవరూ లేనప్పుడు. నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాను కదా, నేను 61 లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు వ్రాస్తునప్పుడు 44-45 పర్సెంట్ వస్తే బెనారస్ హిందూ యూనివర్సిటీలో మెడిసిన సీటు వచ్చేసేది. నువ్వు జాయిన్ అవ్వయ్యా అంటే నేను జాయిన్ అవలా. నాకొద్దులే నీ మెడిసిన్ సీటు ఎందుకన్నా. ఇప్పుడూ, మీరు 20 వేలు పెట్టి ముందు రెసిడెన్సియల్ కాలేజిలో చేర్పించాలి. చేర్పించాక ఏమీ గ్యారంటీ లేదు మీకు మెడిసిన్ సీటు వస్తుందీ అని.

అంచేత ఆ స్మర్తుగామీ సిద్ధక్షేత్రాన్ని మీరు ఎలా ఉపయోగించుకుంటారు అన్నది మీ ఇష్టం. పూర్తిగా ఉపయోగించుకోండి. నాకేమీ అబ్జక్షన్ లేదు. కాని కండిషనుంది. ఏంటా కండిషను, మీరేమైనా కోరుకోండి. కోరుకున్నది మీకు సంబంధించినదే అయ్యుండాలి తప్ప ఇతరులకి హాని కలిగించేది అయ్యుండ కూడదు. వాడికి ప్రమోషన్ రాకూడదు నాకే ప్రమోషన్ రావాలీ అని మాత్రం అడక్కండి. నాకు ప్రమోషన్ రావాలి అని అడగండి ఏమీ అభ్యంతరంలే. ఏదైనా అడగండి. నేను ప్రైమ్‌మినిస్టర్ ఆఫ్ ఇండియా అయిపోవాలి అని అడగండి. నాకేం అభ్యంతరంలే. ఎంచేతంటే చేసేదివాళ్ళు. చేస్తారో, చెయిరో నాకేం. కాని మీరు ఏదైనా అడగొచ్చు అని బ్లాంక్ చెక్ వాళ్ళు ఇస్తున్నారు. స్మర్తుగామి సిద్ధక్షేత్రంలో. **టూ, గురుసత్రా, స్మర్తుగామి సిద్ధక్షేత్రము, కాకివాయి, (వయా) కలువాయి, నెల్లూరు డిస్ట్రిక్ట్. పిన్‌కోడ్ (534 343)** వేసేయండి. ఆ ఉత్తరం తీసుకెళ్ళి ధునిలో వేస్తాం మేం. ఇంక మీకు తెలియాలి, వాళ్ళకు తెలియాలి. వాళ్ళకు చాతకాకపోతే నాకూ చాతకాదు. ఇప్పుడు ఓ షిర్డీసాయి, ఓ వెంకయ్యస్వామి, ఓ సొరకాయలస్వామి చేయలేంది నేనూ చెయిలేను గదా! వాళ్ళు చెయిటానికి రడీ అని ప్రతిజ్ఞాబద్ధులై ఉన్నారు వాళ్ళు. ఈ రెండు వందల సంవత్సరాలో, మూడు వందల సంవత్సరాలో ఎంతవరకో. వాళ్ళు ఎప్పుడు వరకు అనుకున్నారో, వాళ్ళ కాలపరిమితి మనకంటే చాలా ఎక్కువ. కొన్ని వేల సంవత్సరాల వరకూ వాళ్ళు అనుకున్నారు చేస్తాం అని. మన అదృష్టం ఆ టైమ్‌లో పుట్టాం మనం. చూశారా, ఒకోసారి ఆ రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ అదీ వస్తే ఖైదీలను విడుదల చేసేస్తారు. ఆ టైమ్‌లో రెండు రోజుల ముందు జైలుకి వెళ్ళాడనుకో ఎవడైనా, వాడు అదృష్టవంతుడు. 14 యేళ్ళు వాడి మీద ఇదున్నా గూడా రెండు రోజుల ముందు వెళ్ళాడు జైలుకి. వదిలెయ్యమన్నాడు. గవర్నమెంటు ఆర్డర్ వచ్చేసింది. వదిలేశారు. అలాంటిది, "స్మర్తుగామి సిద్ధక్షేత్రము".

## మూడు రోజుల ద్రవాహారము - గురుచరిత్ర పారాయణ

ఉత్తరాలు వ్రాసుకోండి. కానీ ఉత్తరాలు వ్రాసుకుంటే పనయిపోతుందా, అవదు. ఇంకో పనిచెయ్యాలి మీరు. మూడు రోజులు నిరాహారంగా ఉండాలి. Liquid diet మీద ఉండాలి. గురుచరిత్ర పారాయణ పూర్తి చెయ్యాలి. ఏ గురుచరిత్ర అయినా అభ్యంతరంలే. Any guru. రోజుకో పారాయణ చెయిగలుగుతే ఒ.కె. కష్టం. మూడు రోజుల్లో అయిపోతే చాలు. ఇదేంటి అక్కడకు వెళ్లలేని వాళ్ళు. వెళ్ళగలిగేవాళ్లు మీరు స్వయంగా వెళ్ళండి. అక్కడ Post మీరే స్వయంగా ధునిలో వేసుకోండి. ధుని చుట్టూ ప్రదక్షిణలు ఏవో చేసుకోండి. అక్కడుండండి మూడు రాత్రుళ్ళు. Same Rules. మేం ఉండలేమండి ద్రవాహారం మీద. అవుతే స్మర్తుగామి సిద్ధక్షేత్రానికి వెళ్ళకండి. కన్సషన్స్ లేవు. నా దగ్గర అసలు కన్సషన్స్ రావు ఇక్కడ.

## గురువుల చేతిలో వజ్రాయుధంగా మారండి

కానీ ఇక్కడేంటి, All are welcome. కానీ ఇప్పటిలాగా కాదు. వచ్చారా అంటే పొద్దున్న 6 గంటలకు లేచారా అంటే కమాండో ట్రైనింగే. నడుం విరిగిపోతుంది. కాళ్ళూ చేతులూ పడిపోతాయ్, తల తిరిగిపోతుంది ముక్కులోంచి నెత్తురు కారుతుంది. నేను చెయిగలిగేది ఏంతే. మీరు దానికి Prepare అవుతేనే ఇక్కడకు రండి. 50 కి. ఆ కార్యక్రమం నవంబర్ ఫస్ట్‌వీక్ లోపల నేను రడీ చేస్తా, ఇక్కడ కొచ్చేవాళ్ళు ఏం చెయ్యాలో. కాని దానికి రండి. కమాండోస్‌గా మారండి. ఏంటి కమాండోస్ అంటే. గురువుల చేతిలో వజ్రాయుధంగా మారండి. చాలా టైమ్ వేస్ట్ చేశాం ఇప్పటికే మనము. ఇంక టైమ్ వేస్ట్ చెయిటానికి లేదు.

## గురువుగారు ఎలాంటి పరిస్థితుల్లో చేశారు?

మీ సొంత ప్రాబ్లమ్స్ ఏమిటి, మీ జీవితాలు ఎలా ఉన్నాయి, దాంతో నాకు సంబంధం లేదు. గురువులకీ సంబంధంలే. వివేకానందకి ప్రాబ్లమ్స్ లేవా, షిర్డీసాయికి ప్రాబ్లమ్స్ లేవా, సత్యసాయికి ప్రాబ్లమ్స్ లేవా? Life History చూడండి. వాళ్ళకీ ఉన్నాయి ప్రాబ్లమ్స్. కానీ ఆ ప్రాబ్లమ్స్ అవుతే మేం చేస్తాము, అది ఎప్పుడూ జరిగే పనికాదు. ఏ జన్మలోనూ మీ ప్రాబ్లమ్స్ తీరవు. ఏదో ఒకటి ఉంటుంది. అంచేత మీ Problems, Let and go to hell. ప్రాబ్లమ్స్ గురించి మనం చర్చించుకోం. ఉంటాయి ప్రాబ్లమ్స్ దానికేం ఉంది.

గురువుగారు ఎలాంటి పరిస్థితుల్లో చేశారు? స్వాతంత్ర్య సంగ్రామంలో ఎలా పనిచేశారు ఆయన? స్వయంసేవకుడుగా పనిచేశాడు. లీడర్‌గా కాదు. స్వయంసేవకుడుగా పనిచెయిటం అంటే ఏంటో ఆయనే వ్రాసుకున్నాడు గదా! బట్టలు ఉతికేవాడు లీడర్స్‌వి. వాళ్ళకు వంట వండి పెట్టేవాడు. వాళ్ళు లెటర్స్ ఇస్తే ఆ లెటర్స్ ఒక ఊరు నుంచి ఇంకో ఊరుకి తీసుకెళ్ళాలి. ఎప్పుడు తీసుకెళ్ళాలి, ఇప్పుడులా కాదు హాయిగా చేతులు ఊపుకుంటూ కొరియర్ సర్వీసులో వెళ్ళిపోటానికి. తను తీసుకెళ్ళాలి. ఏ పోలీస్‌వాడి చేతిలో అయినా పడితే చావగొడతాడు. బ్రిటీష్ రూల్ అది. కాంగ్రెసు కార్యకర్త, తంతారు పట్టుకుని. అది చేస్తూ అనుష్ఠానాలు చేశాడాయన. రోజుకి 8 1/2 గంటలు . . . . . . . . మీకేం కష్టాలున్నాయి ఇప్పుడు? ఏమీ కష్టాల్లేవు. అంతా మనం అనుకున్న కష్టాలే తప్ప. పిల్లలు చిన్నవాళ్ళండి, పిల్లలు పెద్దవాళ్ళండి. ఉంటారు పిల్లలు. అసలు ఇది కాకపోతే ఇంకోటి ఉంటుంది, ఇంకోటి కాకపోతే ఇంకోటి ఉంటుంది. అసలు ఏమీ మీరు ఆలోచించటానికి వీల్లేదు. మీరు ఎలా వీలుకలగచేసుకుంటారో, ఎలా ఏంచేస్తారో? వీలు దొరకదు, కలగచేసుకోలేము. ఒ.కె. ఈసారి మళ్ళీ ఇంకో జన్మ ఎత్తినప్పుడు, కలుసుకున్నప్పుడు, వీలుంటే అప్పుడు ఆలోచిద్దాం. ఇప్పుడు మాత్రం వీలున్నవాళ్ళే. వీలున్నవాళ్ళకి ఆ కమాండోజ్ లాగా ట్రైనింగ్, ఉన్నవాళ్ళకి.

## అంతకంటే హాయిగా పడుకోవటం నయం

ఉత్తినే ఈ సాధనలు చేసుకుంటూ, వత్త ప్రదక్షిణలు చేసుకుంటూ, సూర్యనమస్కారాలు చేసుకుంటే ఏం లాభం మనకి. ఈ విధంగా లొంగదీసుకున్నటువంటి శరీరము, ఈ రకంగా లొంగదీసుకున్నటువంటి ఇంద్రియాలు, ఈ రకంగా లొంగదీసుకున్నటువంటి మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు గురువుగారి పనికి ఉపయోగపడాలి. అంతేకదా! లేకపోతే ఉత్తినే సూర్యనమస్కారాలు ఎందుకు? అంత కంటే హాయిగా పడుకోటం నయం. ఉత్తినే



నమస్కారాలు వేస్ట్ అసలు. ఎందుకు చేస్తున్నాం ఈ నమస్కారాలన్నీ? వాళ్ళ పనికి ఉపయోగపట్టానికి. వాళ్ళ పని ఏమిటి? ఏం చేద్దాం అన్నది ఇంక Month by month ఇస్తానేను నీకు ప్రోగ్రామ్. ఈ నెల్లో ఇది పూర్తి చెయ్యాలి అని.

## మీకు రిఫరెన్సు ఇస్తాను

ఎంచేతంటే మీరు చదువుకుని, మీరు నిర్ణయించుకుని ఇది మీరు చేసుకునేంత టైమ్ లేదు ఇప్పుడు. టైం ఎక్కడుంది మీరు పుస్తకాలన్నీ చదివే అంత? నేను చదివున్నాను గనక నేను మీకు రిఫరెన్సు ఇస్తాను. మళ్ళా నా సొంత కవిత్వమేమో అని మీరెప్పుడూ గూడా Test చేస్తూ ఉండండి. ప్రతీ మనిషీ ఎప్పుడయినా, ఏ క్షణంలో అయినా భ్రష్టుడయిపోవచ్చు. నేను కూడా భ్రష్టత్వం చెందవచ్చు. కానీ నేను భ్రష్టత్వం చెందిపోతే గురువుగారు భ్రష్టుడవరు. వెంకయ్యస్వామి భ్రష్టుడవడు, షిర్డీసాయి భ్రష్టుడవడు, వాళ్ళ లక్ష్యాలను మీరు మరవకండి. అంచేత నేను ఏంచేస్తాను, నేను చేసేటటువంటి కార్యక్రమాలకి బ్లావెట్స్కీ చెప్పిందా లేదా, C.V.V. అలా చెప్పాడా లేదా, షిర్డీసాయి అలా చెప్పాడా లేదా, వెంకయ్యస్వామి అలా చెప్పాడా లేదా, రామకృష్ణ పరమహంస అలా చెప్పాడా లేదా, శారదామాత అలా చెప్పిందా లేదా, శ్రీరామశర్మ ఆచార్య అలా చెప్పారా లేదా, అరవిందో అలా చెప్పాడా లేదా చూస్కోండి మీరు. శ్రీకృష్ణుడు గూడా అర్జునుడికి గీతోపదేశం చేస్తోన్నప్పుడు, నేను చెప్తున్నాను అన్లే. శ్రీకృష్ణుడు చెప్పొచ్చు చాలా హాయిగా. కానీ ఏం చెప్పాడు, ఇమం రాజర్షియోవిదుః రాజర్షులు అలా చెప్పారు. దానిని నేను కంటిన్యూ చేస్తున్నాను.

## కొన్ని మహావృక్షాలు ఆంధ్రాలో పాతిపెట్టాను

మధ్యలో నేను దారి తప్పాననుకోండి, మీకు అథారిటీ ఎవరు? నేను దారి తప్పానో లేదో మీకు ఎవరు చెప్తారు? ఆ రాజర్షులే చెప్తారు. శ్రీరామశర్మ ఆచార్యా చెప్పాడా లేదా నేను రిఫరెన్సు ఇస్తాన్నేను, ఎక్కడ చెప్పాడో. C.V.V. ఈ మాట చెప్పాడా లేదా నేను రిఫరెన్స్ ఇస్తా మీకు. ఆ రిఫరెన్స్ మీరు చెక్ చేసుకోండి. చెప్పాడా, లేదా అని. బ్లావెట్స్కీ సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాసింది. సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాస్తే ప్రతీచోటా ఆవిడ రిఫరెన్స్ ఇచ్చింది. ఫలానా వాళ్ళు ఇలా చెప్పారు, ఫలానా వాళ్ళు ఇలా చెప్పారు అని. ఆ రిఫరెన్స్ ఓ మహాపుస్తకం అయింది. ఉద్గ్రంథం అయింది. ఆ పుస్తకం చూపించమ్మా. సీక్రెట్ డాక్ట్రిన్. అంచేత ఏంటి, ఆ రిఫరెన్సులు ఇంపార్టెంట్ మీకు. ఇది నేను చెప్తే ఇంపార్టెంట్ కాదు. శ్రీరామశర్మ ఆచార్య చెప్తే ఇంపార్టెంట్ కాదు. ఎందుకు ఇంపార్టెంట్ అయిందీ, ఋషులు ఇలా చెప్పారు. ఆ కార్యక్రమాలకు నేను నర్సరీగా చేశాను. **ఆయన నర్సరీ నుంచి కొన్ని మహావృక్షాలు తీసుకొచ్చి పాతిపెట్టాను నేను ఆంధ్రాలో.**

## వాళ్ళు గుళ్ళు కట్టిస్తారని మనం చేయటం లేదిది

ఇది ఇదంతా ఏంటంటే కేవలం ఆవిడ సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాయటానికి ఉపయోగించుకున్నటువంటి బుక్స్, రిఫరెన్స్ బుక్స్ పేర్లవి. వాళ్ళు ఏం చేశారు, సీక్రెట్ డాక్ట్రిన్ని పబ్లిష్ చేసే ముందు ఆ లైబ్రరీస్‌కి వెళ్ళి ఇలా వ్రాసినట్టు ఆ పుస్తకాల్లో ఉందా లేదా? లేపోతే ఒప్పుకోలేదు. అంతా చేసి ఇంత పుస్తకంలో ఒకే ఒక తప్పుడు రిఫరెన్స్ ఇచ్చిందావిడ కావాలని. ఏంటిచ్చిందావిడ, ఇది 123 పేజీలో ఉంది అందావిడ. అది 123 పేజీలో లేదది, 321లో ఉంది. ఎందుకు 321లో ఉంది అంటే ఈ వెంకయ్యస్వామి కాని, షిర్డీసాయి కాని, మనము సూర్యనమస్కారాలు చేస్తోన్నప్పుడు ఏం చేస్తున్నాం మనం, వెనక్కితల వంచుతాం. మనం గూడా తలక్రిందులుగా వేళ్ళాట్టానికి ట్రై చేస్తున్నాం. అది నేర్చుకోండి మీరు. ప్రకృతికీ, ప్రపంచానికీ ఎగెనెస్ట్‌గా మనం జీవిస్తున్నాం. మనం చేసే పన్లు ఎవరూ హర్షించరు. మనం చేస్తోన్న దానికి ఎవరూ తాళాలు వెయ్యరు. మనం చచ్చిపోయాక మనకి గుళ్ళు కట్టిస్తారు. వాళ్ళు గుళ్ళు కట్టిస్తారని మనం చెయటం లేదిది. ఇది ఎందుకు చేస్తున్నామూ అంటే ఇది మంచిది కనక. దీని మీద మనకి నమ్మకం ఉంది కనక. ఎవరి మీద నమ్మకం ఉంది మనకి, షిర్డీసాయి మీద నమ్మకం ఉంది, వెంకయ్యస్వామి మీద నమ్మకం ఉంది, శ్రీరామశర్మ ఆచార్య మీద నమ్మకం ఉంది. C.V.V. మీద నమ్మకం ఉంది. అరవిందో మీద నమ్మకం ఉంది కనక చేస్తున్నాం ఇవి. అంతే. ప్రజలకి అర్థం అవుతుందా లేదా, వాళ్ళు మనతోపాటు వస్తారా లేదా? వాళ్ళు చాలా బాధ్యతగల వ్యక్తులు కనక వాళ్ళ బాధ్యతలన్నీ వాళ్ళు నిర్వర్తించుకుంటూ ఉంటారు, చస్తారు. చచ్చిపోయాకా వాళ్ళెవర్నీ గుర్తుంచుకోటం లేదు.

## ఖచ్చితంగా మనం ప్రపంచానికి ఎదురీదాలి

ఎవర్ని గుర్తుంచుకుంటున్నాం? వీళ్ళని గుర్తు చేసుకుంటున్నాం మనం. మనని వాళ్ళు రాబోయే తరాలు అలా గుర్తుచేసుకుంటారా, చేసుకోరా? తెలీదు హిమాలయాలలో ఎంత మంది ఋషులు ఉన్నారో, వాళ్ళు ఎన్ని రకాలుగా హెల్ప్ చేస్తున్నారో వాళ్ళ పేర్లు గూడా మనకి తెలియవ్. ముందున్న వాళ్ళ పేర్లు తెలుస్తాయి. ఓ మెహర్‌బాబా పేరు తెలుసు మనకి. కాని ఆ మెహర్‌బాబా వెనకాతల ఉన్న వ్యక్తులు మనకి ఏం తెలుసు. గురువుగారు పేరు తెలుసు. గురువుగారు గురువుగారు ఇలా ఉంటారంట! చూళ్ళేదుగా మనం. ఇలా ఉంటారుట! మరి ఆ గురువుగారు గురువుగారు అనేక మంది మహర్షుల దగ్గరికి గురువుగార్ని తీసుకెళ్ళి చేయించారు. వాళ్ళని మనం గుర్తుంచుకోటంలే. మనని గుర్తుంచుకుంటారా లేదా మనకి అనవసరం. కానీ ఖచ్చితంగా మనం ప్రపంచానికి ఎదురీదాలి.

## నందనవనానికి వెళదాం

ఖచ్చితంగా మనం చేస్తోన్నటువంటి పన్లకి పబ్లిక్ సహకారం ఇప్పుడు రాదు. ఇప్పుడు గదా గాంధేయ వాదులయిపోయి మినిష్టర్లు అయిపోతున్నారు అందరూ. అప్పుడు ఎవరున్నారూ? జైళ్ళకెళ్ళటానికి. Who was prepared? మీరు ప్రిపేర్ అవుతే రండి, నాతోపాటు తీసుకెళ్ళిపోతా. ఏంటి కండిషను, మీకిచ్చే లంచం ఏంటంటే నేను. మీరు ఇలా జీవిస్తేనే అనుక్షణమూ మనం నందనవనానికి సమ్మర్‌లో వెళదాం. నందనవనానికి నేను వెళ్ళగలనో వెళ్ళలేనో నాకు తెలీదు కానీ, మీరు ఇలా చేస్తే మీరు వెళ్ళిపోతారు. ఎవరు దారి తప్పినా దారి తప్పేరాం. దానికి మనమేం చేస్తాం? చూస్కోండది, లంచం అది. డైరెక్ట్‌గా గురువుల దగ్గరికి వెళ్ళిపోదాం. బదరీనాథ్‌కి వెళదాం. బదరీనాథ్ దగ్గర షార్ట్‌కట్ ఉంది. ఒకటి హిమాలయాల్లోకి, కేదార్‌నాథ్ వేపుకి బదరీనాథ్ నుంచి క్రింద లోయల్లో ఒక సరోవరం ఉంది. ఆ సరోవరం దగ్గర వరకు తీసుకెళ్తాన్నేను. నాకు చాలొచ్చింది అంతే. ఆ తర్వాత ఏం చేసుకుంటారు మీరు, ఎలా చేసుకుంటారు అన్నది నాకు తెలీదు. ఈసారి మాత్రము ఆ మాట తప్పకుండా నేను ఉండాలి అంటే, అది మీ మీద ఆధారపడి ఉంది. నేను మాత్రం చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాన్నేను కమాండోస్ లాగా మీరు జీవించగలిగితేనే రండి.

## ఒక్కొక్క ఊరివాళ్ళకి ఒక్కొక్క బాధ్యత

మీకు ప్రాబ్లమ్స్ ఉన్నాయి అంటే I can't do any thing. కానీ దానికి నేను మీకు దారి చూపించా. వదిలేయలే మిమ్మల్ని నిరాధారంగా. ఎల్ ఏ కండిషన్. ఏంటా కండిషను నేను చెప్పిండీ, నేను చూపించిన దారి మీకు ఫలితాన్ని ఇవ్వకపోతే ప్రపంచంలో ఏ శక్తి మిమ్మల్ని ఆదుకోలేదు. స్మర్తృగామి సిద్ధక్షేత్రం, గ్యారంటీ అది. ఫిజికల్లీ ప్రపంచంలో ఇంత వరకూ పుట్టినటువంటి ఏ గురువు అయినా మీకు ఏవిధమైన సహాయం చేయగలిగితే మీకు ఆ సహాయం అక్కడ ఖచ్చితంగా లభిస్తుంది. అక్కడ ఆ సహాయం లభించ లేదూ అంటే మీకింక ఎక్కడా దొరకదు. ఇంక అంతకంటే మీకు ఓపెన్‌గా నేనేం చెప్పగల్ను. డైరెక్ట్‌గా చెప్తున్నాన్నేను. కానీ దాన్ని రక్షించే బాధ్యత గూడా మీదే. అక్కడ ఆ విగ్రహాలూ అవీ పెట్టటానికి నాకు వీలులేదు. నాకు దొరకదు. టైము లేదు. మరి దాని గురించి ఆలోచించాల్సిన బాధ్యత గూడా మీదే. ముఖ్యంగా దేవమాత గౌతమి ట్రస్టుది. కానీ నేను కోరుకునేదేంటి గాయత్రి పరివార్ ట్రస్టు - గుంటూర్. గాయత్రి పరివార్ ట్రస్టు - హరిద్వార్, గాయత్రీ పరివార్ ట్రస్టు - ఏలూరు అన్నట్టే. దేవమాత గౌతమీ ట్రస్ట్ ప్రతీ ఊర్లోనూ ఉంటే, ఒక్కొక్క ఊరివాళ్ళకి ఒక్కొక్కటి నేను అప్పచెప్పగలుగుతాను బాధ్యత. ఒకే ట్రస్ట్ అన్నీ చేయలేదు. ట్రస్టు కాదు ఐమీన్ వ్యక్తులు. ఒకళ్ళకి అన్ని పన్లూ అప్పచెప్తే వాళ్ళు మాత్రం ఏం చెయగలరు? మరి దానికి మీరేం చెయదల్చుకున్నారూ? ఎలా చెయదల్చుకున్నారూ అన్నదానికి నేను నిరంతరమూ, ప్రతీ నెలా ఇంక మీకు స్వర్ణయుగంలో కాని లేపోతే యుగసంధి ప్రబోధంలో కానీ, ఇది రెండూ కాపోతే డైరెక్ట్‌గా letter ద్వారా Some how or other మీకు ఆ మెసేజ్ అందుతుంది. ఈ నెల్లో ఇవి చెయ్యాలి అని. చేసితీరాలి ఇవి. చెయలేకపోతే చేసేదేం లేదు. చెయగలిగేవాళ్ళు ముందుకెళ్ళి పోతారు. చెయలేని వాళ్ళు వెనకబడతారు.

## ఎంతమంది వివేకానందులవుతారో?

వెనకబడతారు, ముందర పడతారు అది కాదక్కడ ప్రశ్న. ప్రశ్నేంటి అంటే ఈ రెండున్నర సంవత్సరాలలో రాబోయేటటువంటి మార్పులు మన ద్వారానే భూమ్మీద జరుగుతాయి. ఎంచేతంటే మిగతావాళ్ళ కసలు ఆ



మార్పులు ఏంటో గూడా తెలీదు. అంచేత వాళ్ళు దింపలేరు. అంచేత ఆ మార్పులు మీరు దింపటానికి సహకరించకపోతే, నేను ఖచ్చితంగా ఏ దేవతల్నో వెతుక్కుంటా. ఇంకో మూడు, నాలుగు నెల్లు మాత్రమే టైము. మహా సంక్రమణం నాటికి మీరు వచ్చేస్తే ఓ.కె. మీరు రాదూ, మిమ్మల్ని ఏమీ బాధించన్నేను, మిమ్మల్ని తిట్టను, మీకు చాత కాదూ అననుగూడా. ఎంచేతంటే నాకే చాతౌతుందో చాతగాదో నాకు తెలీదు. ఆశలు ఏవుంది, దానికేం వుంది నేను I.A.S. అయిపోవాలి అనుకుంటాం. పరీక్ష జరుగుతోన్నప్పుడుగదా నాకు తెలిసేది నా సత్తా ఏంటో. దిగినప్పుడు గదా సత్తా తెలిసేది. అంచేత ఎవరిసత్తా ఏం వుందో ఎంతమంది వివేకానంద లవుతారో, ఎంతమంది మహానుభావులౌతారో, ఏమవుతారో మనమేం చెప్పలేం మనం. కాని దానికది ఆహ్వానం, ఫైనల్.

## బుధగ్రహం మీద సాధనా కేంప్

ఇంక టైము లేదు. ఇంక మీకు లేని కబుర్లు చెప్పి వర్కౌలేదు లెండి. మీరు చాలా మంచివాళ్ళు అని సుకృతను బుజ్జగించినట్లు నేను బుజ్జగించలేను. మిమ్మల్ని బుజ్జగించలేను అంటానికి కారణం అంటే, నా టైము అయిపోతోంది. అంచేత ఈ చిన్న, చిన్న మర్యాదలు, చిన్న చిన్న పెట్టేవి ఉంటాయి అవి నాదగ్గర్నుంచి ఆశించకండి మీరు. కొంచెం రఫ్‌గా మాట్లాడితే బాధపడకండి. రఫ్‌గా మాట్లాట్టం నా బాధకాని దనం అంటే. నాకు పర్సు తగ్గిపోయి, మీకు చెప్తున్నాను కదా. మూలాధార చక్రం జాగృతం అవ్వాలని. నాకు కుదరటం లేదు ఏం చేస్తాన్నేను. అంచేత క్షమించెయ్యండి లేదిలే. కాని పనిమాత్రం వదలకండి. రామకృష్ణ మీద కోపం గురువుల మీద చూపించుకోకండి. రామకృష్ణ చాతకానితనంవల్ల గురువుల ప్రణాళికలకి భంగం వరపక, వదిలెయ్యండి రామకృష్ణని ఏంవుంది. ప్రణాళిక అర్థమైంది గదా! ఆ ప్రణాళిక మార్గం మీద మీరు వెళ్ళగలుగుతే మీ జీవితాలు ధన్యమైపోతాయి. రాబోయే యుగాలలో మనం ఎక్కడుంటామో, ఏంవుంటామో చూస్తాం అది. ఇంకొక చిన్న లంచం ఏంటీ అంటే త్వరలో ఒక సాధనా కేంప్ 2001 ఆ ప్రాంతాలలో బుధగ్రహం మీద పెడదామూ అని ఒక చిన్న కోరిక. దానిగ్గాదా మీరు రెడీ కావొచ్చు. అంచేత ఇదంతా జరగాలి అంటే మీరు చాలా ఎత్తుకి ఎదగాలి. ఈ చిన్న చిన్న విషయాలు మర్చిపోండి ఇంక. మీ సమస్యలు కుటుంబాలవి ఉండనే ఉంటాయి. మర్చిపోండి వాటిని. మీరు ఇంత ఎత్తుకి ఎదగ్గలుగుతే, నాతోరండి తీసుకెళ్ళతా. ఒకవేళ నేను తీసుకెళ్ళలేకపోయినా గురువుగారు వీరభద్రుడు ఉన్నారు. నేను ఎక్కడైనా పడిపోయాను అనుకోండి. మీకు వీరుంటారు. దారి చెప్పే వారుంటారు గ్యారంటీగా. అంచేత స్మర్తృగామి సిద్ధక్షేత్రాన్ని మరువకండి.

## మన గురువుగారు గర్వించాలి మనని చూసి

కాకువాయిని యుగసైనిక శిబిరంగా మార్చగలిగిన నాడే కాకువాయిలో నేను కేంప్ పెడతాను. కాకువాయికి వస్తా. కండిషను అది. యుగసైనిక సాధనా శిబిరము, మిలట్రీ కేంపులాంటి ఆట్మాస్ఫియర్ మీరు తీసుకొచ్చి, అలాంటి ఆట్మాస్ఫియర్ అక్కడ మీరు తీసుకు రాగలిగితే మళ్ళా కాకువాయిలో కేంప్. వెళ్ళలేదుగా ఈసారి కాకువాయికి, అంటే అక్కడ నాకు మీ మీద ఏం నాకు కోపం ఏం లే. మీరు ఎదగండది. తక్కువ మంది. ముగ్గురే వస్తారయ్యా, ఓ.కె. ఎవరూ ఉండరు. మనమే కూర్చుందాం. గాలిలో ఇలా చేతులు ఊపుకుంటూ కూర్చుందాం. సత్యసాయి, షిరిడీసాయి ఏంచేసేవాళ్ళు చేతులు ఊపుతూ కూర్చునేవారు. తరువాత కదా రష్ వచ్చింది. కాని ఎందుకు ఆ రష్? పనికిమాలిన రష్! ఏం చేసుకుంటాం ఆ రష్‌ని. నాలిగ్గీసుకోవటానికి. ఆయన కెవరైనా ఉపయోగపడుతున్నాడా? మనకి మాత్రం మన గురువుగారు గర్వించాలి మనని చూసి. ఇదయ్యా దొరకాలి అంటే అని. మిగతా గురువులందరూ ఏడ్వాలి మనని చూసి. . . . వీడు మా శిష్యుడంటే మా శిష్యుడూ అని. సరేనా. స్వస్తి. అది గుర్తుంచుకోండి. కాకువాయి, ఎంత తొందరగా మీరు యుగసైనికుల శిబిరం నిర్వహిస్తారో, మిలట్రీ కేంపు లాగే ఎరేంజ్ చేయండి. గుడారాలు ఎరేంజ్ చేయండి. కేంపు మీద Flags, మిలట్రీ కేంపు మీరు చూస్తారు గదా. మహాభారతం వాటిలో. అచ్చు అదే మోడల్ దింపండి. అలాగే దింపండి. ఎంత మందో నాకనవసరం. కానీ కేంప్ లోపలికొచ్చాక కంప్లీట్ మౌనం. ఆ కండిషన్స్ అన్నీ నేను నవంబర్ ఫస్ట్ వీక్ లోపల మీకందిస్తాను. సరేనా. స్వస్తి. అదీ చెప్పదల్చుకున్నది.

శుభం

# యజ్ఞవిద్య - మేధాయజ్ఞములు

(గోమేధ, సర్వమేధ, నరమేధ, అశ్వమేధ యజ్ఞములు)

(డి. 30, 31 డిశంబరు 1995లో శంకరమఠం, హైదరాబాదులో జరిగిన కార్యక్రమములో మాష్టారు యజ్ఞవిధానముపై యిచ్చిన వివరణ. సేకరణ - కుమారి యు.వి. రమణకుమారి, కుమారి ఆర్. సీత)



**దాదా గురుదేవులు**

**విశ్వపు ఆధ్యాత్మిక మహమహలనే నడిపిస్తూ సమస్త మానవాళికి శాంతిని అందివ్వాలని పరితపించే ఓ ప్రేమ సాగరా! మీకు ఏవిధంగా మా భక్తిని తెలియజేయగలం ప్రభూ!**

## లోతుగా శ్వాస తీసుకుని - పూర్తిగా వదలండి

నిన్న మొన్న ఆధ్యాత్మిక జీవితములో మనము ఏ గురువు యొక్క శిష్యులమైనా ఏ దేవత యొక్క ఉపాసన చేస్తున్నా మనము తీసుకోవలసినటువంటి రెండు ముఖ్యమైనటువంటి జాగ్రత్తల గురించి మాట్లాడుకున్నాం మనం. అది ఏంటి అంటే మొట్టమొదట మన శ్వాస మారాలి.మనము ఊపిరి పీల్చుకునేటటువంటి విధానం మారాలి. ఈ విధానాన్ని మార్చుకోకుండా మనము ఎంత గొప్ప ఆధ్యాత్మిక సాధనలు చేసినా ఫలితాలు అనుకున్నంత ఉండవు అన్నది మొట్టమొదట రోజు మనము మాట్లాడుకున్నది. దాని కొరకు ప్రాణాయామ పద్ధతుల గురించి నేను వివరించలేదు. నేను చెప్పినదేమిటి అంటే నేటి మానవ సమాజము ఎంత ఉపరితలములో జీవిస్తోంది అంటే ఏ విషయము గురించీ కూడా దీర్ఘమైనటువంటి ప్రయాస చేసి విషయాన్ని తెలుసుకోవాలి అనేటటువంటి ప్రయత్నం లేదు. Every thing ఇన్స్టెంట్, ఇన్స్టెంట్ కాఫీ, ఇన్స్టెంట్ సాంబార్ అంతా ఇనిస్టెంట్. మాకు ఓపిక లేదు తయారుచేసుకోవటానికి. 30 రోజుల్లో ......... 30 రోజుల్లో Law graduate అవటం ఎలా? అంతా ఏ వేరీ ఫాస్ట్ లైఫ్, ఈ వెరీ ఫాస్ట్ లైఫ్ అయిపోవటం వల్ల మనం ఏమనుకుంటున్నాము అంటే మనము జీవితములోని అనేక అందమైన అనుభూతులకు దూరమైపోతున్నాం మనం. లోతుగా వెళ్ళలేక పోతున్నాం మనం. లోతుగా వెళ్ళటానికి కారణం మనం ఏం చెప్పుకుంటున్నాము అంటే నేడు సామాజిక పరిస్థితులు అనుగుణ్యంగా లేవు. చాలా ఫాస్ట్ , ఫాస్ట్, ఫాస్ట్ లైఫ్ కెళ్ళిపోయాము. అందువల్ల మేము ఇలా జీవించలేక పోతున్నాము అనుకుంటే మన ఋషులు చెప్పేది ఏంటి అంటే అది శుద్ధ తప్పు.



ప్రపంచాన్ని, పరిస్థితుల్నీ నిర్దేశించ వలసిన వాడివి నీవు. నీవల్ల ప్రపంచం మారాలి తప్ప, నీవు ఉన్నచోట ప్రపంచం మారాలి. ఒక ఋషి ఆశ్రమం అంటే కారణం ఏం చెప్పారు వాల్మీకి ఉదాహరణ ఇస్తూ ఆవు, సింహము ప్రక్కప్రక్కనే నీళ్ళు తాగాలి. వాటి వైరభావం పోవాలి. అప్పుడది ఆశ్రమం అనిపించుకుంటుంది. కాని ఆశ్రమం లోనే వైరభావాలు పెరుగుతూ ఉంటే, తప్పు ఎక్కడ జరుగుతోంది అన్నది ఆలోచిస్తే ఋషులు చాలా సింపుల్గా చెప్పేది, మీరు ఊపిరి సమానంగా పీల్చుకోవటం లేదు. మీరు కాస్త ఊపిరిని సవ్యంగా పీల్చుకుంటే, లోతుగా పీల్చుకుంటే జీవితపు లోతుల్లోకి ప్రవేశించగలరు. ఎంత పెద్ద భవంతి మీరు కట్టుకోవాలీ అనుకుంటే ఎన్ని అంతస్థులు మేడ మీరు కట్టుకోవాలీ అనుకుంటే అంతలోతుగా పునాది తవ్వాలి. అసలు నేను పునాదినే తీసుకోను చాలా పెద్ద మేడ కట్టేస్తాను' అనుకుంటే సంభవము కానట్లే, ఆధ్యాత్మిక జీవితములో ప్రవేశించ దలచుకున్న ఎవరైనా వారు ఏ మతానికి సంబంధించిన వారు, ఏ గురువుకి సంబంధించిన వారు, ఏ దేవతను ఉపాసన చేస్తున్నారు అన్నది ముఖ్యం కానే కాదు. ముఖ్యం ఏంటి అంటే మీరు ఎంత లోతుగా శ్వాస పీల్చుకొనగలుగుతున్నారు. అందువల్ల మొట్టమొదటి రోజు నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాన్నేను ఏంటంటే స్లో, డీప్, రిధమిక్ బ్రీతింగ్ అలవాటు చేసుకోండి. ఎప్పుడైనాసరే. మీ శ్వాస ఎలా ఉండాలీ అంటే నెమ్మదిగా ఉండాలి. లోతుగా వెళ్ళాలి. మీ హృదయాల లోతుల్లోకెళ్ళి ఊపిరి తిత్తుల్లోపలికి వెళ్ళాలి. వెళ్ళినటువంటి గాలిని మీరు మళ్ళీ పూర్తిగా బయటకి వదిలెయ్యండి. కేవలము ఈ చిన్న అలవాటు మీరు మార్చుకోగలుగుతే, విషయం పరిజ్ఞానంలో ఎంత లోతులకు మీరు వెళ్ళగలరో మీకే అర్థమవుతుందది. అది చెప్తే వచ్చేది కాదది. చాలా మంది నన్ను ఈ మధ్య కాలంలో ఇక్కడే అడిగిందేంటంటే మీ అనుభూతులు ఏంటి? నా అనుభూతి ఇదే. ఎంత లోతుగా మీరు శ్వాస పీల్చుకోగలుగుతే ఒక విషయం మీద అంత లోతుగా మీరు చర్చించగలుగుతారు. అనుభూతి తెచ్చుకోగలుగుతారు. చేసి చూడండి. Put it into ప్రాక్టీస్. ఎంత గొప్ప విషయమైనా ఆచరణలో లేకపోతే ఉపయోగం ఉండదు. ఇది మొదటి రోజు శ్వాస గురించి చెప్పుకున్నది.

## గాయత్రీ మంత్రము

రెండవ రోజు నిన్న నేను గాయత్రీ మంత్రం గురించి చెప్పాన్నేను మీకు. గాయత్రీ మంత్రం గురించి చెప్తూ, ఆధ్యాత్మిక జీవితము యొక్క పునాది మీరు ప్రకృతికి ఎంత దగ్గరగా జీవిస్తారో దాని మీద ఆధారపడి ఉంటుంది. దయచేసి ఇది గుర్తుంచుకోండి. మీరు ఎన్ని స్తోత్రాలు చదివారో ఎన్ని అనుష్ఠానాలు చేశారు అన్నది అంత ముఖ్యం కాదు. ప్రకృతికి ఎంత అనుగుణ్యంగా మీరు జీవించగలిగారు అని చెప్తూ ఈ ధనుర్మాసము యొక్క ప్రాముఖ్యతన్ను కూడా తెలుపుతూ గాయత్రీ మంత్రంలోని మూడు విషయాలు నిన్న మీకు చెప్పాను నేను.

**వేదమాత :** వేదమాత అంటే అన్ని జ్ఞానాలకి సకల విజ్ఞానాకి ఏది అవుతే తల్లో అది గాయత్రి. మనం అన్ని విజ్ఞానాలు సంపాదించుకోవాలి అంటే అన్ని విషయాలు మన అనుభూతిలోకి రావాలి అంటే శ్వాస ముఖ్యం. మనం బతికి ఉంటే ముందు ఊపిరి పీల్చి వదులుతూ ఉంటే అనుభూతులు వస్తూ ఉంటాయ్. ఊపిరే లేకపోతే అనుభూతే ఉండదు కనక మొత్తము శాస్త్రవిజ్ఞానము, వేదశాస్త్ర విజ్ఞానమని, లాహిరీ మహాశయుల వారి భాషలో చెప్పాలి అంటే శ్వాసని అస్త్రముగా ఉపయోగించుట శాస్త్రము. అని ఆయన నిర్వచించారు. శ్వాసని మీరు ఉపయోగించుకోండి నాయనా చాలు అని ఇది వేదమాత జ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి మీరు ఉపయోగించుకోవల్సినటువంటి మన అందరికి ప్రకృతి అందచేసినటువంటి అస్త్రము శ్వాస. లోతుగా పీల్చుకోండి. నా మాటలు వింటున్నప్పుడు కూడా మీరు ట్రై చేయండి ప్రాక్టీస్ చేయండి. అలవాటుపడి పోవాలి దానికి ఇది వేదమాత.

**దేవమాత :** వేదమాత తర్వాత దేవమాత గురించి చెప్పాన్నేను. కలలు కంటం నేర్చుకోండి. ఇది నాకు సంభవం అవుతుందా అని ఆలోచించి ఉంటే ఏదీ సంభవం అయ్యిందేది కాదు. 1878 లో ఎప్పుడో మొట్టమొదట సారి రైల్వే ట్రాక్ వేశారు. ఇయర్ కరక్ట్గా గుర్తులేదు నాకు. దాని Centenary celebration ఓ 10, 15 యేళ్ళ క్రిందట జరుపుకున్నారు. అమెరికాలోనూ జరుపుకున్నారు ఇండియాలోనూ జరుపుకున్నారు. ఆ centenary.... సెలబ్రేషన్స్ గురించి అనేక వార్తలు ఇస్తూ అలనాడు జఫర్సన్ అనేటటువంటి ఒక సైంటిస్ట్ 1878లో చాలా ఫేమస్ సైంటిస్ట్, ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికాకు ఉత్తరాలు రాశాడు. రైల్వే గురించి ఉత్తరం వ్రాశాడు. ఏమని వ్రాశాడు అంటే 15 మైళ్ళ వేగం కంటే రైలు నడుస్తే రైల్లో ఎక్కిన ప్రయాణీకులు అందరూ ఊపిరి ఆడక చచ్చిపోతారు కనక మీరు దయచేసి

ప్రజల యొక్క జీవితాలను దృష్టిలో ఉంచుకుని వారు చచ్చిపోకుండా ఉండాలి అంటే మీరొక రిజల్యూషన్ పాస్ చేయండి. No Train Should move at a rate faster than 15 miles per hour...... సైంటిస్ట్ వ్రాశాడు. జఫర్‌సన్ ..... అనేటటువంటి సైంటిస్ట్ అమెరికన్ ప్రెసిడెంట్‌కి ఆ కాలంలో వ్రాశాడు. ఇప్పుడూ 500 కి.మీ. వేగంతో వెళ్ళే బులెట్ ట్రైన్‌లు వస్తే మనకు సరిపోవటం లేదు. ఇంకా ఏమైనా ఫాస్ట్‌గా ఉంటే బావుణ్ణే అనుకుంటున్నాం. కలలు కనగలిగితే గాయత్రీ మంత్రం యొక్క దేవమాతా స్వరూపమును మనము అర్థం చేసుకోగలం. కలలుగంటం నేర్చుకోవాలి కలలు గంటం లేదు మనం. 1902 లో ఇద్దరు బ్రదర్స్, రైట్ బ్రదర్స్ అని చెప్తూ ఉంటాం మనం. వాళ్ళు మొట్ట మొదటసారి విమానాన్ని 2 ని॥లపాటు ఆకాశంలో ఎగరేయగలిగారు, First time. కానీ దీని వెనకాతల లియనార్డో విన్సీ, ఒక ఇటాలియన్ సైంటిస్ట్. అతను ఆర్టిస్ట్‌గా ఎక్కువ మందికి పరిచయమే తప్ప సైంటిస్ట్‌గా ఎక్కువ మందికి పరిచయము కాదు. అతని యొక్క కాగితాలు తిరగేస్తూ ఉంటే ఏరోప్లేన్ ఎలా నిర్మించాలి అని అనేక స్ట్రక్చర్స్, డయాగ్రామ్స్ దొరికాయి. అతను 15వ శతాబ్దము వాడు అంటే 16 వందలు Something. అంటే అతను 1902 కంటే 300 సం॥లు క్రిందటే మనిషి ఎగురుతే బావుంటుంది అనేటటువంటి ఒక వూహలో ఉన్నాడు. ఎవరూ తనని సమర్థించలేదు. తన ప్రయత్నాలు తను చేస్తూనే ఉన్నాడు. అనేక మంది అనేక రకాలుగా వాళ్ళ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. నవ్వేవాళ్ళు నవ్వుతూనే ఉన్నారు. అసంభవం అని చివరికి 1902లో అది సంభవమేమో అనిపించింది. ఈనాడు ఏరోప్లేన్ మన సామాజిక జీవితములో ఒక అభిన్న అంగం. ఆ శబ్దం వినకుండా కనీసం హైదరాబాద్ వాసులు జీవించ లేరేమో, వాళ్ళు అలవాటుపడిపోయారు ఆ సవుండికి. అంచేత కలలు గంటము అనేది ఎలాగా నిన్న చాలా డీప్‌గా చెప్పాన్నేను. సైన్స్‌లో, వైజ్ఞానిక ప్రగతి మొత్తము గూడా కలలుగంటమే. ఏది ఈనాడు వాస్తవికము కాదో, ఏది ఈనాడు జరగటము లేదో అది సంభవమే అనేది దేవతాశక్తుల వల్ల ఏర్పడుతుందని, ఆ దేవతాశక్తులు తీసుకువెళ్ళేటటువంటి ప్రతిభ గూడా గాయత్రీ మంత్రంలోని 2వ చరణములో భర్గో దేవస్య ధీమహి అనేదాంట్లో ఉందని చర్చించుకున్నాం.

*విశ్వమాత* : ఇది కాకుండా ఈ ప్రపంచం అంతా గూడా ఒకే కుటుంబం, ఎక్కడ ఎవరికి దెబ్బ తగిలినా గూడా మనకే దెబ్బతగులుతోంది అనేటటువంటి భావన మనము పటిష్టం చేసుకోవాలి. చాలా మందికి అనుభవం వచ్చుంటుంది. ఆహారం తింటూనో, టిఫిన్ తింటూనో పంటి కిందకి నాలిక వెళుతుంది, నాలిక కొరుక్కుంటారు. కానీ నాకు తెలుసున్నంత వరకూ ఇంత వరకూ ఎవరూ గూడా రాయి తీసుకొని నా నాలికను నువ్వు దెబ్బకొట్టావ్ గనక పళ్ళు ఊడగొట్టు కోవడమనేది జరగలేదు. ఎందుకు జరగలేదూ నాలిక నా భాగమే, పళ్ళూ నా భాగమే. బై ఛాన్స్ ఏదైనా కారణం వల్ల నా శరీరములోని భాగము నాకే హాని కలిగిస్తే ఆ భాగాన్ని నేను దూరం చేసుకోను, దాన్ని సవరించుకుంటాను. నష్టపోయిందాన్ని కరెక్ట్ చేసుకుంటాననేటటువంటి భావన మన శరీరానికి మాత్రమే కాకుండా, ప్రపంచమంతటకీ గూడా విస్తరింప చేసుకొనేటటువంటి అనుభూతి ఇచ్చేటటువంటి విశ్వమాతా స్వరూపము **ధియోయోనః ప్రచోదయాత్** మన మందరము గూడా మంచి మార్గము వైపు వెళ్ళుగాక! అనేటటువంటి విషయము నిన్న మనం గాయత్రీ మంత్రంలో అర్థం చేసుకోటానికి ప్రయత్నం చేశాం. జ్ఞాన, గాయత్రీ మంత్రము.

## యజ్ఞము

ఈనాడు ఋషులు మనకు అందించినటువంటి ఇంకొక ఉపకరణము, ఇంకొక పనిముట్టు గురించి వైజ్ఞానికంగా చూద్దాం. యజ్ఞము, యజ్ఞములు వాటి అంతరార్థాలేమిటి? ఈ యజ్ఞాన్ని మనం ఈనాటి సమాజములో ఎలా ఉపయోగించుకోవచ్చు? ఒకవేళ ఉపయోగించుకుంటే ఋషులు చెప్పినటువంటి విభిన్న పురాణాలతో చెప్పినటువంటి లాభాలు మనకు కలుగుతాయా అంటే, ముందు యజ్ఞాల గురించి ఏవవుతే శాస్త్రాలలో చెప్పబడి వున్నాయో అవన్నీ నూటికి నూరుశాతము కరెక్టే. అని వైజ్ఞానికంగా నిరూపింపబడినది. ఎలా ఎక్కడ నిరూపింపబడినదీ, వాటిని మనం ఎలా ఉపయోగించుకోవాలో ఇవాళ చెప్తాన్నేను మీకు. కానీ యజ్ఞము అనే పదానికీ, గాయత్రీ మంత్రము అంటే, ప్రకృతిలో ఉన్నటువంటి ఒక ఛందస్సు మాత్రమే, ఆ ఛందస్సును అక్షరరూపంలో మనం చెప్పుకుంటున్నాం. అని నిన్న చెప్పాన్నేను. న్యూటన్స్ గ్రావిటేషన్ థీరీ, న్యూటన్స్ గురుత్వాకర్షణ నియమము, ప్రతీ పదార్థము మిగతా పదార్థాన్ని ఆకర్షించుకుంటూ ఉంటుంది అని చెప్పాను. కానీ మిగతా పదార్థాలని ఆకర్షించుకునేటటువంటి గుణము పుస్తకాల్లో లేదు, ప్రకృతిలో ఉంది. ప్రకృతిలో ఉన్నటువంటి ఆ గుణానికి



ఇంగ్లీష్‌లో ఒకలాగ చెప్తాం, తెలుగులో ఒకలాగ చెప్తాం, సంస్కృతంలో ఒకలాగ చెప్తాం. అలాగే జాగృత, స్వప్న, సుషుప్తావస్థలలో త్రీడైమన్షనల్ వరల్డ్‌లో త్రిపుట భూత, భవిష్యత్ వర్తమాన కాలాలలో జీవించేటటువంటి పీరియాడిసిటీ, సైకిలిక్ ప్రాసెస్, దాన్ని గాయత్రీ చంధస్సు అన్నాము. ఆ గాయత్రీ ఛందస్సును ఉపయోగించుకోటానికి ఏర్పడినటువంటి అక్షర సమూహాన్ని

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అన్నాం. ఇంకోలాక్కూడా అనచ్చు మీరు. ఆక్షేపన ఎలా అన్నారూ అన్న దాని మీద కాదు, ఎలా ఉపయోగించుకుంటారూ అన్నదాని మీద చాలా ముఖ్యం. అది గుర్తుంచుకోండి. మనం ఎప్పుడూ గూడా ఈ వాక్ జంఝాటంలో పడిపోయి వాక్యనిర్మాణంలోనే ఉండిపోయి అసలు దాన్ని ఉపయోగించుకోవటం ఎలా అన్నదాన్ని మర్చిపోవటానికి, దాంట్లో ఉన్నటువంటి అంతరార్థాన్ని నిన్న చెప్పుకున్నట్టే యజ్ఞము అంటే మనము ఏమనుకుంటున్నామూ అంటే, నాలుగు సమిధలు తీసుకొచ్చి, అగ్నిని ప్రజ్వలింపచేసి మనము ఏ మంత్రాన్ని, దేవతను అనుష్ఠానము చేస్తున్నామో, గాయత్రీ మంత్రాన్ని ఉచ్చారణ చేసి దాని వెనకాతల స్వాహా అనే శబ్దాన్ని కలిపితే, ఆహుతులు వేస్తూ ఉంటే యజ్ఞమూ అనుకుంటున్నాం. నిన్న నేను చెప్పినట్టు ఇవాళ గూడా నేను చెప్పవలసి వచ్చిందేంటీ అంటే ఇది యజ్ఞమే కానీ ఇది మాత్రమే యజ్ఞము కాదు. యజ్ఞము కూడా ఇది.

## అసలైన సిసలైన యజ్ఞము

కానీ అసలైన సిసలైన యజ్ఞము ఎలా ఉంటుంది? మహాభారతములో చెప్పబడి ఉంది. అందుకే రామాయణ, మహాభారతాలు ఎప్పుడూ వదలకండి. మనకు శాస్త్రాలు అర్థం కాకపోయినా రామాయణ, మహాభారత కథలు ఉన్నంత వరకూ ఋషుల యొక్క అనుగ్రహం సర్వదా మన మీద ఉంటుంది. ఎందువల్ల? ముంగిస కథ చాలా తరచుగా చెప్పుకుంటూ ఉంటాం మనం. ధర్మరాజు రాజసూయ యజ్ఞం పూర్తి చేశాడు. అంటే ఆ యజ్ఞము జరుగుతోన్నటువంటి 18 రోజులు ఒక కంప్యూటర్‌లాంటి శంఖం పెట్టాడు. పూర్వకాలంలో కూడా లక్షమంది బ్రాహ్మణులు భోజనం చేస్తే ఆ శంఖం ఒక్కసారి ఊదేదిట. ఈ 18 రోజులపాటూ కూడా ఆ శంఖం ఎప్పుడూ ఆగలేదు. నాన్‌స్టాప్‌గా ఊదుతోనే ఉంది. అంటే సర్క్యూట్‌లో డిస్ట్రబెన్స్ వచ్చి కాదు. క్షణక్షణం లక్షమంది భోజనం చేస్తూ ఉన్నారు అనేక పండాల్లో. అంతమంది భోజనాలు చేస్తే సద్బ్రాహ్మణు లందరూ భోజనాలు చేసి లేస్తూ ఉంటే జరిగేటటువంటి అద్భుతమైనటువంటి ఆ రాజసూయ యజ్ఞము పరిసమాప్తి అయినది. 18 రోజులు అయిపోయాయి. భోజనశాలలన్నీ కడిగేశారు. ఊపిరిపీల్చుకున్నాడు ధర్మరాజు. హమ్మయ్య యజ్ఞం చేసినంత పనయ్యింది అంటాం కదా! హమ్మయ్యా అనుకున్నాడు. మర్చిపోయాడు అక్కడ కృష్ణుడున్నాడని. కృష్ణుడున్న చోట హమ్మయ్య అనుకుంటే ఒప్పుకోడు. కృష్ణుడుతత్వం తెలుసుకదా, ధర్మరాజుకి. మునిగిందయ్యా ఏదోకొంప మళ్ళా ఏదో తీసుకొస్తాడు నెత్తిమీదకి. సరేపదండి అనుకొని బయల్దేరాట్ట, బయల్దేరి వంటశాలవైపు వెళుతున్నాట్ట కృష్ణుడు. (ధర్మరాజుకి) ధైర్యం వచ్చింది. మహా అడుగుతే మళ్ళా భోజనమే కదా పెట్టమంటాడు. మన ద్రౌపది ఉందిలే చూసుకుంటుంది అనుకొనుంటే ,ఇక లోపలికి తీసుకెళ్ళకుండా కడిగినటువంటి ఆ వంటశాల వైపు చూపిస్తూ "చూడు ఏం జరుగుతుందో" అంటాడు. అక్కడేం కనిపించలే అతనికి. ఏం జరుగుతోందంటావ్ అన్నాడు. ఒక్క నిముషం ఆగు చూడు ఏం జరుగుతుందో అన్నాడు.

కొంతసేపయింతర్వాత ఒక ముంగిస వచ్చిందిట ఆ వంటశాలలోకి. ముంగిస వచ్చి అక్కడ పొర్లాడటం మొదలెట్టింది. ఆ మొత్తం ఆ భోజనశాలలో లక్షలాది మంది భోజనం చేసినటువంటి భోజనశాలలో ఎంత విశాలంగా ఉంటుందో మీరు ఊహించగలరు కదా! మొత్తం ఆ భోజనశాల అంతా అది దొర్లటం మొదలెట్టింది. దొర్లుతూ ఉంటే ఏమయ్యిందిట, అది దొర్లుతూ ఉంటే ఓసారి మెరుపులు కనిపిస్తూ ఉండేవిట. ఎందేతంటే ఆ ముంగిస యొక్క సగం భాగము బంగారంగా ఉంది. బంగారంతో నిర్మించబడి ఉంది. మిగతా సగ భాగము బంగారంగా లేదు. దొర్లుతోందది. ఇది ఏం చేస్తోందీ అని శ్రీకృష్ణుణ్ణి అడిగాట్ట, ధర్మరాజు. సన్నెందు కడగడం తన్నె అడుగుదాం ముంగిసని అన్నాట్ట. సరే ముంగిస దగ్గరకి వెళ్ళారు. ఎందుకు ఇలా చేస్తున్నావ్ నువ్వు, ఎందుకు ఇలా పొర్లాడుతున్నావ్ అంటే, ఇక్కడ ధర్మరాజుగారని ఎవరో మహాచక్రవర్తి రాజసూయ యజ్ఞం చేశాట్ట, చాలా గొప్ప యజ్ఞం. అది కూడా స్వయంగా శ్రీకృష్ణుడు సమక్షంలో, అవతారమూర్తి సమక్షంలో, వేదాలనన్నింటినీ క్రోడీకరించి నటువంటి వేదవ్యాసుడి

సమక్షంలో, వేదవ్యాసుడు యొక్క శిష్యుడి సమక్షంలో, అంటే ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చారూ అంత గొప్పయజ్ఞం ఎక్కడా లోటుండటానికి వీలులేదు. స్వయంగా భగవంతుడే నుంచొని వేదాలనన్నింటినీ ఎలా ఉపయోగించుకోవాలో అలా ఉపయోగించుకొనేటటువంటి వ్యక్తులు కలిపి చేసినటువంటి యజ్ఞము జరిగిందిట. ఇంత యజ్ఞము జరిగినప్పుడు నాదొక చిన్న కోరిక ఉంది అని ఒక భగవద్గీత శ్లోకం చదివిందట ముంగిస. చదివిందో లేదో భగవద్గీత శ్లోకం ఏంటీ అంటే సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్యా పురోవాచ ప్రజాపతిః అనేన ప్రసవిష్యధ్వ ఏషరోస్విష్టకామధుక్. కోరికలు తీర్చుకోవాలీ అంటే యజ్ఞశాలలోకి వెళ్ళండి. యజ్ఞాలు చెయ్యండి అన్నారు. మరి స్వయంగా శ్రీకృష్ణుడును వాళ్ళందరూ కలిపి చేసినటువంటి యజ్ఞములో నా దొక చిన్న కోరిక ఉంది. ఆ కోరిక పూర్తవుతుందేమో అని వచ్చాను. అన్నాడు. ధర్మరాజుకిక ముంగిస అడిగే కోరిక నేను తీర్చలేనా అడుగు అన్నాట్ట. ఏమీ లేదు నా సగభాగం బంగారంగా ఉంది. చూస్తున్నావ్ కదా. మిగతా సగభాగం గూడా బంగారంగా అవ్వాలి. అదీ నా కోరిక అంది. ధర్మరాజు వాళ్ళు ఎప్పుడు ఏంచేసినా ఏం చేస్తారు? కృష్ణుడు వైపు చూడాల్సిందే కదా! ఏం చేయాలో చెప్పు బావా అన్నాట్ట. నాకూ తెలీదు కాని ఒకటి చేద్దాం మనం అసలా సగభాగం బంగారం ఎలా అయ్యిందో ముంగిసనడుగుదాం మనం. అలాంటి పని మనం చెయ్యగలిగితే చేద్దాం మిగతా సగభాగం గూడా బంగారంగా అయిపోతుంది అన్నాట్ట. సరే అడిగాట్ట ముంగిసని.

ఏం జరిగిందిట, పాండవులు 12 ఏళ్ళు వనవాసం చేసింతర్వాత 1 సంవత్సరము అజ్ఞాతవాసం చెయ్యాలీ అని ఒప్పందం ఉంది. దీనికంటే చాలా రోజుల ముందు. అంచేత పాండవులు వనవాసం చేస్తోన్న కాలంలో ప్రకృతిలో అకాలం వచ్చింది. తిండి సామగ్రి అదీ ఏదీ లేదు. పాండవులు ఓ వనంలో ఉన్నారు. దుర్యోధనుడు రాజ్యం చేస్తోన్నటువంటి రాజ్యంలో అకాలము అదీ ఏర్పడితే ఎక్కడా భోజనము అదీ దొరక్కపోతే ఒక పేద కుటుంబములోని యజమాని నాలుగైదు రోజులబట్టీ ఆ కుటుంబంలో ఆహారము లేకపోతే బయటకు వెళ్ళి ఆ కుటుంబములో ఉన్నటువంటి నలుగురు వ్యక్తులు తను, భార్య, కొడుకు, కోడలు నలుగురున్నారు. ఆ నలుగురికీ సరిపోయే పాటి రొట్టె ఎక్కణ్ణుంచో సంపాదించుకుని పిండి తెచ్చుకున్నాడు. భార్య ఆనందించి నాలుగు రోజుల తర్వాత మనం నాలుగు రొట్టెలు తయారుచేసుకోవటానికి వీలుదొరికొంది కదా! అని చెప్పి నాలుగు రొట్టెలు తయారు చేసి తినటానికి కూర్చున్నారుట. అకాలం 5, 6రోజులబట్టీ తిండీ అదీ లేదు. నాలుగే నాలుగు రొట్టెలున్నాయ్. నలుగురే నలుగురు మనుషులున్నారు. భోజనం దగ్గర కూర్చుని ఉన్నారు. తలుపు మీద చప్పుడు, సౌండ్, భవతి భిక్షాం దేహి. లేచాడు, తలుపు తెరిచాడు. తెరుస్తే ఎదురుగుండా ఒక సన్యాసి ఉన్నాడు. అకాలంగా ఉంది. ప్రాణాలు కళ్ళల్లో పెట్టుకొని ఉన్నాను. తింటానికి ఏదైనా ఉంటే ఇవ్వండి అంటే మాకే నాలుగు రోజులబట్టీ తిండి లేదు. నీకెక్కణ్ణుంచి ఇస్తాం అన్నారు. ఏమీ పర్వాలేదు నేను మీ కంటే సీనియర్‌ని నేను. నాకు ఏడు రోజులబట్టీ తిండి లేదు అన్నాట్ట. ఎక్కడయినా Seneority Works in Mahabharat also. అంచేత నాలుగు రోజుల బట్టే కదా వీళ్ళ ఆకలి. వాడికి వారం రోజుల బట్టీ ఆకలిగా ఉంది కనక సరే అని చెప్పి యజమాని తన రొట్టె ఇచ్చేశాట్ట సరే తర్వాత భార్య రొట్టె యిచ్చింది. తర్వాత కొడుకు రొట్టె ఇచ్చాడు, తర్వాత కోడలు రొట్టె యిచ్చింది, తిన్నాడాయన. తిని వెళ్ళిపోయాడు. ఈ ముంగిస చెప్తొందీ కథ. నేను పైన అటక నుంచి చూస్తున్నాను. మనుష్యులకి తిండీ లేనప్పుడు నాగ్గూడా లేదు కదా! ఆ సన్యాసి ఆ రొట్టె తింటూ ఉంటే, లాక్కుందామని నేను ట్రై చేస్తోవుంటే ఈ లోపల సన్యాసి గబ గబ కుక్కేసుకుని వెళ్ళి పోయాడు. కిందన నాలుగైదు రొట్టె ముక్కలు కింద పడి ఉంటే, అబగా దాన్ని తిందామని నేను గెంతుతే అటకమీద నుంచి, కాలు జారి నా శరీరం దాని కంటుకుంది దానికి. అప్పట్నుంచి నా శరీరము బంగారంగా మారిపోయింది . యజ్ఞం అంటే అదయ్యా! మరి అలాంటి యజ్ఞం నువు చెయ్యగలవా, అంతపెద్ద రాజసూయ యజ్ఞం చేశావ్ అన్నాట.

## యజ్ఞము అంటే త్యాగమయ ప్రవృత్తి

అంచేత నేను ఇప్పుడు యజ్ఞ విధానం గురించి మీకు చెప్పేటప్పుడు మళ్ళా యజ్ఞం అంటే ఏమిటో అనేది మీరు కాస్త జాగ్రత్తగా, మన వేదాలు కాని మన రామాయణ, మహా భారతాల్లో కాని యజ్ఞము అంటే త్యాగమయ ప్రవృత్తి కలుగుట. మనకి లేకపోయినా ఇవ్వటం అనేది త్యాగం.ఉన్నదాన్ని మనం ఉపయోగించుకొని మిగిలింది ఇతరులకు పెట్టటం అనేది దానం అది. దానమూ మంచిదే కాని యజ్ఞము అనేటటువంటి పదంలో దానము కంటే ఒకటి stage పైకి వెళ్ళాలి. మీరు త్యాగమయ ప్రవృత్తి నేర్చుకోవాలి. మనకి ఆకలి వేసినా మనకి ఏవీ లేకపోయినా మన గురించి ఆలోచించకుండా మనకంటే ఎక్కువ ఆకలిగొన్నవారికి మనం ఇవ్వగలగటము అనేటటువంటి



ప్రవృత్తినే యజ్ఞము అన్నారు తప్ప వేద మంత్రాలు చదువుతూ స్వాహా, స్వాహా అని నేతి డబ్బాలు ఖాళీ చేయటమనేది యజ్ఞము కాదు అని మహాభారతంలోని ఈ కథే చెప్తొంది మనకి.ఇది యజ్ఞము గురించి ముందు మనం గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది. అంచేత యజ్ఞాలు మనం మొదలెడతాము అనేకంటే ముందు మీరేం నేర్చుకోవాలీ అంటే త్యాగం ఎలా చెయ్యగలం మనం. ఈ త్యాగమయ ప్రవృత్తి మన మనసులో నాటుకొకపోతే భారతీయ సంస్కృతికే ఆధారం లేదు. భారతీయ సంస్కృతి మొత్తం ఈ త్యాగమయ ప్రవృత్తి మీదే ఉంది. రామాయణంలో ఎవరూ నాకు రాజ్యం వద్దంటారు. నాకే రాజ్యం వద్దందే నాకో రాజ్యం వద్దంటారు అన్నదమ్ములు. అలగ్జాండర్, పురుషోత్తముడు కథ చెప్పాన్నేను మీకు. భూమిని అమ్మేస్తూ భూమిలో దొరికిన ధనం ఉంటే నాది కాదీ ధనం అంటాడు వాడు. నువ్ తీసుకో అంటాడు. రాజు ఆ ధనం నాకిచ్చెయ్ అనడు. వీరిద్దరికీ గూడా పెళ్ళి వయసులో ఉన్నటువంటి పిల్లలు ఉంటే వారిద్దరికీ పెళ్ళిచేసి ఈ ధనం వాళ్ళకిచ్చెయ్యండి అంటాడు. త్యాగము. త్యాగము, త్యాగము. ఇంగ్లీషులో త్యాగాన్ని Sacrifice అంటాం.

## యజ్ఞము - సద్గుణముల అభివృద్ధి, సంగతీకరణము, సామాజిక ఉపయోగము

ఈ యజ్ఞము ఎన్ని రకాలుగా చెయ్యవచ్చు ఈ యజ్ఞాల్లో ఉన్నటువంటి విశిష్టత ఏమిటి అనేదాన్ని అర్థం చేసుకొవటానికి ముందు ఈ యజ్ఞము చెయ్యదలచుకున్న వాళ్ళు 3 కండిషన్స్ ఉన్నాయో, లేవో చూసుకొని ఆ కండిషన్స్ ఎక్కడ, ఎక్కడ ఫుల్‌ఫిల్ అవుతాయో అక్కడ యజ్ఞం జరుగుతోన్నట్టై లెక్క. ఎక్కడ ఆ 3 కండిషన్స్ జరగవో యజ్ఞం జరగదు అని యజ్ఞ శబ్దము యొక్క ఉత్పత్తి చెప్తుంది మనకి. యజ్ అనే ధాతువు నుంచి యజ్ఞము అనేటటువంటిది ఏర్పడింది. ఆ ధాతువు యొక్క అర్థము మొట్ట మొదట ఏంటీ అంటే సద్గుణముల అభివృద్ధి. సద్గుణాలు మనం పెంపొందించు కోవాలి ముందు. సద్గుణముల అభివృద్ధి చేసిన తర్వాత రెండవ అర్థము అక్కడ ఏం చెప్పబడి ఉందీ అంటే సంగతీకరణము. కలిసి పని చేయగలగటం. ఒక్కరూ పనిచేయటం కాదు అందరూ కలిసి పనిచేయగలగటం. మూడవది ఏంటీ, అందరూ కలిసి చేసేటటువంటి పని అందరికీ ఉపయోగపడాలి సమాజానికి ఉపయోగపడాలి. ఈ 3 కండిషన్స్ ఎక్కడెక్కడ జరుగుతాయో అవన్నీ గూడా యజ్ఞాలే అన్నాడు. ద్రవ్యయజ్ఞా, తపోయజ్ఞా, దానయజ్ఞా . . . . . భగవద్గీత 4వ అధ్యాయంలో రకారకాలైనటువంటి యజ్ఞాల గురించి చెప్పా ఈ 3 కండిషన్స్, సద్గుణాలు మనలో పెంచుకుంటూ, పెరిగిన సద్గుణాలన్నింటినీ గూడా ఆ పెంచుకున్న వ్యక్తులందరూ ఒకచోట సమూహంగా ఏర్పడి, ఏర్పడిన తర్వాత వారి, వారి శక్తి సామర్థ్యాలను సమాజానికి ఉపయోగపడే రీతిలో ఉపయోగించుకొనేటటువంటి కార్యక్రమాలను యజ్ఞము అంటాం. అంచేత ఒకవేళ మనం మాట్లాడుకుంటున్నటువంటి దీనికి యజ్ఞము అనే పేరు ఇవ్వాలీ అనుకొంటే జ్ఞానయజ్ఞము అనేపేరు ఇవ్వాలీ అనుకొంటే ఈ 3 కండిషన్స్ ఉన్నాయో లేవో చూసుకోవాలి ముందు. మనం ఏం ట్రై చేస్తున్నాం ఇక్కడ . శ్వాసను సమానంగా పీల్చుకోవాలి. సూర్యకిరణాలను ఉపయోగించుకోవాలి. దేని కొరకు ఉపయోగించుకోవాలీ మనము బాగుపడుతూ ఇతరుల్ని బాగుచేయాటానికి ఉపయోగించుకోవాలీ అనే యాంగిల్‌లో ఇక్కడ సమావేశమైతే ఇది యజ్ఞమే.

## యజ్ఞము యొక్క వైజ్ఞానికత

అంచేత ఈ యజ్ఞమయ విధానంలో ఉన్న భావనాత్మక పక్షము మీరు అర్థము చేసుకున్న తర్వాత అందులో ఉన్నటువంటి వైజ్ఞానిక పక్షాన్ని మనం అర్థం చేసుకుందాం. The secince Behind యజ్ఞ. యజ్ఞము ఎందుకు చేస్తున్నామూ అని చెప్తామూ అంటే మనము. మన కోరికలు పూర్తిచేసుకోటానికి చేస్తున్నాము యజ్ఞము అంటే అర్థమేంటీ యజ్ఞము చేసేటటువంటి విధానములో మనము ఏ కోరికతీర్చుకోవాలీ అనుకున్నా ఆ కోరిక (అంతరాయం) గాయత్రీ మంత్రంలో కూడా ఆ 5 రకాలైనటువంటి ప్రాణశక్తుల్ని ఉపయోగించుకొని యజ్ఞం చెయ్యమని చెప్తు ఉంటాం మనం. ఆ 5 రకాలైనటువంటి శక్తులపేర్లు చెప్తాను.పేర్లు చెప్తే మీకర్థమవుతుంది నేను దేని గురించి చెప్తున్నానో. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన ఈ 5 రకాలైనటువంటి ప్రాణశక్తులు మన శరీరంలో పని చేస్తూ ఉంటాయి. ఈ 5 రకాలైనటువంటి ప్రాణశక్తుల్ని ఉపయోగించుకుని మన శరీరములో జరిగేటటువంటి అనేక బయోకెమికల్ రియాక్షన్స్‌ని మార్పు చేసుకుంటూ బాహ్యజగత్తులో మార్పు చేసేటటువంటి ప్రక్రియలనే యజ్ఞము అంటాం- ఒక ఉదాహరణ చెప్తాను. ఇంకాస్త క్లియరవుతుందేమో. వృత్తాసురుడ్ని చంపాల్సి వచ్చింది. పురాణాలలో

వృత్రాసుర వధ కథ వస్తుంది. వృత్రాసురుడ్ని చంపటానికి దధీచి మహర్షి దగ్గరకు వెళ్ళి ఇంద్రుడు అడుగుతాడు. నాకో చిన్న కోరికుంది మీరు తీరుస్తారా? సరే అడగండి దానికేముంది అన్నాడు. ఏంటట ఆ చిన్న కోరిక తెలుసుకదా! మాకు మీ వెన్నుపూస ఇచ్చేయ్యండన్నాడు డైరెక్ట్‌గా. సరే తీసుకోండి అన్నాడు, దధీచి. అంచేత వృత్రాసుర వధ చేయటానికి ఉపయోగపడిందేంటి, దధీచి అనే ఋషి యొక్క వెన్నుపూస. ఇలాగ మన పురాణాల చరిత్రలో వెళ్తూ ఉంటే యజ్ఞము యొక్క కర్మ కాండలలో దేవతలు, అసురులు యొక్క సంహారణా యుద్ధములో మన శరీరములో జరిగేటటువంటి అనేక బయోకెమికల్ మెకానిజమ్స్‌ని ఉపయోగించుకున్నాము అనేటటువంటి విషయం బోధ పడుతుంది.

## అగ్ని యొక్క ఉపయోగము

ఇంకొంచెం ముందుకు వెళ్ళి ఆలోచిద్దాం మనం. సుపర్ణ సూక్తములో, ఋగ్వేదములో అగ్నిని గురించి వ్యవహరిస్తూ, అగ్నిని గురించి చెప్తూ అవ్యక్తముగా ఉన్నదానిని వ్యక్తము చేయటానికి, వ్యక్తముగా ఉన్నదానిని అవ్యక్తముగా చేయటానికి అగ్ని ఉపయోగపడుతుంది అని వ్రాశారు. కరెక్ట్ స్టేట్‌మెంటే కదా! మన కంటికి కనిపించేటటు వంటి వాటిని నిప్పులో వేసేస్తే కాలిపోతాయి. సూక్ష్మలోకంలోకి vapourise stage కి వెళ్ళిపోతాయి. లేకపోతే బూడిదగా మారిపోతాయి. దానికి రివర్స్ కూడా చెప్పాడక్కడ, సుపర్ణ సూక్తములో. ఏమని చెప్తాడూ, అవ్యక్తముగా ఉన్నదానిని వ్యక్తీకరించటానికి కూడా అగ్ని ఉపయోగపడుతుంది అని. మొన్న గుంటూరులో కొంతమంది వ్యక్తులు ' మీ దగ్గర పనికిరాని లోహసామగ్రి ఏదైనా ఉంటే కంచు, రాగి ఇలాంటివేవైనా ఉంటే మా కిచ్చేయ్యండి. మీకు కావలసిన దేవతా విగ్రహాలు తయారు చేసి ఇస్తాం ఇక్కడే' అని చెప్పారు వాళ్ళు. సరే, మా చుట్టుపక్కల ఇళ్ళల్లో ఉన్నవాళ్ళు వాళ్ళ తాలూకు ఉన్న పాతబడిపోయినటువంటి పనికిరానటువంటి ఆ లోహసామగ్రి అంతా వాళ్ళకిస్తే నిప్పులో వేశారు దాన్ని. కరిగించారు. కరిగించింతర్వాత వాళ్ళు ఏ దేవతా ఆకృతి కావాలనుకున్నారో, ఆ దేవతా ఆకృతి మూసలో ఈ పనికిరాని లోహన్నంతటిని పోశారు. ఆకృతి వచ్చింది. అంటే ఏం జరిగిందక్కడ, అగ్ని మళ్ళా పనికిరానటువంటి వస్తువుల్ని కరిగించివేసి కావలసినటువంటి స్వరూపాన్ని తీసుకువచ్చింది. అగ్నిని ఈ విధంగా ఉపయోగించుకోవచ్చు మనం.

## అగ్నియొక్క ఇంకొక ఉపయోగము

ఇంకో విధంగా కూడా అగ్నిని మనం ఉపయోగించుకోవచ్చు. ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు? ఒక తండ్రి ఇంక తనకు అంతిమ క్షణాలు వచ్చేశాయి అనిపించిందట అతనికి. ముగ్గురు పిల్లలున్నారతనికి. ముగ్గురూ తెలివైనవాళ్ళే. ముగ్గురూ ఇంటిలిజెన్సే. ఆస్తంతా ఎవరి చేతిలోపెడితే బావుంటుంది అనేటటువంటి అనుమానం వచ్చిందతనికి. అనుమానం వస్తే తన యింటి ఫ్యామిలీ గురువైనటువంటి గురువుని పిల్చి, 'గురుదేవా! ఇదీ నా సమస్య. నాకు ముగ్గురు పిల్లలున్న సంగతి మీకు తెలుసుకదా! నేనేమో చనిపోయే రోజులు నాకు దగ్గరకొచ్చాయి. ఆరోగ్యం అంతంత మాత్రంగానే అది ఉంటోంది. అంచేత ఎవరికి మీరు ఆస్తి వ్రాయమంటారు. 'అంటే అది నేను చెప్పలేనయ్యా; ఒక పని చేయి. నువు తీర్థయాత్రలకు వెళ్ళిపో అన్నాట్ట. తీర్థయాత్రలకు వెళ్ళిపోతే ఎట్టాయ్యా? నాకెలా తెలుస్తుంది. ఎవరికి వ్రాయాలో అన్నాడు. అంటే ఏం లేదు నువ్వు తీర్థయాత్రలకు వెళ్ళిపోతూ వారికొక గుప్పెడు విత్తనాలియ్యి. ఆ విత్తనాలు వాళ్ళు ఎలా ఉపయోగించుకుంటారో, దానిబట్టి మనం నిర్ణయించుకుందాం అన్నాడు. సరే తండ్రి తీర్థయాత్రలకు బయల్దేరాడు. తీర్థయాత్రలకు బయల్దేరింతర్వాత ప్రతీ కుర్రాడిని పిలిచి అందరితో తలో గుప్పెడు విత్తనాలు ఇచ్చి 'నేను మళ్ళా తీర్థయాత్రలు చేసుకుని ఒక సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో తిరిగి వస్తాను. అప్పుడు మళ్ళా నేను ఈ విత్తానాల గురించి అడుగుతాను. మీరు నాకు మళ్ళా దీని గురించి మీరు ఎక్స్‌ప్లెనేషన్ రికార్డ్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది, మీరు దీన్ని ఎలా ఉపయోగించారో' అని అన్నాట్ట. సరే తీర్థయాత్రలకు వెళ్ళిపోయాడు. మొదటి కొడుకు అనుకొన్నాట్ట, ఇదంతా నేను ఎక్కడ చూసేది, ప్యాకెట్టులా కట్టేసి ఇనప్పెట్టెలో పెట్టేస్తాను. మళ్ళీ నా తండ్రి ఎప్పుడు వచ్చి అడిగితే అప్పుడు ఇద్దాంలే అన్నాట్ట. ఆ పేకెట్ ఇనప్పెట్టెలో చీకటి ప్రదేశంలో పెట్టేశాడు. క్లోజ్ చేసేశాడు. రెండవ వ్యక్తి దీన్ని నేను నాటేస్తాన్నేను. నాటిన తర్వాత ఆ వచ్చినటువంటి ఆహారాన్ని నేను తింటాను. మిగిలిన గింజలు నా తండ్రి నాకు ఎన్ని గింజలు ఇచ్చాడో, అన్ని గింజలు మాత్రం నేను ప్రక్కన పెట్టుకుంటూ ఉంటాన్నేను. తండ్రి వచ్చినప్పుడు ఆయన ఎన్ని గింజలు అడిగాడో, అన్ని గింజలు అప్పచెప్తాను



అనుకుని తన agricultural Part చేసుకుంటూ ఉన్నాట్ట. మూడవ కొడుకు ఈ బీజాలనన్నింటిని తీసుకెళ్ళి యజ్ఞం చేశాట్ట. ఈ యజ్ఞము చేయటం వల్ల ఏం జరిగింది, విత్తనాలన్ని మాయమైపోయాయి. తన దగ్గర విత్తనాలేవీ లేవు. ఇది జరిగిన సంఘటన. ఓ సంవత్సరం తర్వాత తండ్రి తిరిగివచ్చాడు. తండ్రి తిరిగి వచ్చింతర్వాత, ఏం చేశారు మీరు అంటే నేను చాలా జాగ్రత్తగా ఇనప్పెట్టెలో దాచి ఉంచాను నాన్నగారు విత్తనాలు అన్నాట్ట. సరే తీసుకురా అన్నాట్ట. ఇనప్పెట్లో విత్తనాలు పెడితే ఏమవుతాయి అవి తెలుసుకదా! కొన్ని పాడైపోతాయి. కొన్ని కుళ్ళు పోతాయి. దుర్వాసన వేస్తాయి. పాడేస్తారు దాన్ని. రెండవ వాడు మీరిచ్చినటువంటి విత్తనాలన్నిటిని నేను తీసుకువచ్చాను. ఇవిగో విత్తనాలు. మిగతా విత్తనాలు నేను ఉపయోగించుకున్నాను అన్నాట్ట. మూడవ వాడు ఏం చేశాడూ అంటే నేను అగ్నిలో వేశాన్నేను. ఈ అగ్నిలో వెయ్యటం వల్ల సంపూర్ణ ప్రపంచానికే ఇది లాభిస్తుంది అని నేనీ పని చేశాను అన్నాట్ట. సరే ఆస్థి అతనికిచ్చాట్ట.

## భోపాల్ ట్రాజెడీలో నిరూపించబడిన అగ్నిహోత్రము యొక్క ప్రభావము

ఇక్కడ ప్రశ్న ఏంటి అంటే అగ్నిలో వేసినటువంటి విత్తనాలు సంపూర్ణ ప్రపంచానికే లాభిస్తాయి అనేది మనము ఎలా నిరూపణ చేయగలము? ఎలా అర్థం చేసుకోగలము అనే దానికి, భారతదేశములో 1983-84లో అనుకుంట భోపాల్ ట్రాజెడి, మీరు విని ఉంటారు. భోపాల్ మిథైల్ ఐసోసైనేడ్ రిలీజయింది. కొన్నివేల మంది చనిపోయారు. ఆ కొన్నివేల చనిపోయిన కుటుంబాలలో ఫ్యాక్టరీకి చాలా దగ్గరగా ఒక టీచర్ ఫ్యామిలీ ఉంది. 'త్రివేణి' ఆ టీచరు పేరు. ఆమె భర్త, రాత్రి ఒంటి గంటకి అందరూ పరుగెడుతున్నారు భోపాల్‌లో. కక్కుకుంటున్నారు రోడ్లమ్మట. వీళ్ళ ఫ్యామిలీలోగూడా ఈ త్రివేణిగారు, వాళ్ళ Husband ఉన్న ఫ్యామిలీలోగూడా తల తిరుగుతోంది అనేటటువంటి భావన వచ్చి మొగుడు లేచాడు, మొగుడు లేచేలోపలే త్రివేణి అనేటటువంటి ఆవిడ లేచి వాంతి చేసుకుంది. పిల్లవాడు తూలుతూ క్రిందపడిపోతూ ఉంటే, పడిపోతున్నటువంటి ఆవిడ మనం యజ్ఞం చేద్దాం అని భర్తను అడిగిందట. చనిపోతున్నప్పుడు ఇంతకంటే మంచి పని ఏం ఉంటుంది, యజ్ఞం చేస్తూనే చనిపోదాము అనుకుని వాళ్ళు యజ్ఞానికి కావలసిన సామగ్రి ఆమె దగ్గరే ఉంది కనక, వాళ్ళకు నిత్యమూ అగ్నిహోత్రము చేయటం అలవాటుంది కనుక 'హిందూ'లో పడింది ఈ విషయము. చెయ్యటం అలవాటుంది కనక అగ్నిహోత్రం చేసుకున్నార్ట. 5 నిమిషాలు అయింతర్వాత వాళ్ళ లక్షణాలన్ని తగ్గిపోయాయి. చివరికి ఆ ఏరియాలో మిగిలింది వాళ్ళు ముగ్గురే. 'హిందూ'లో ఫొటోలతో సహా వేశాడు. అగ్నిహోత్రము యొక్క ప్రభావం.

## పేరిస్ నిరూపణ

పేరిస్ నగరంలో, ఇండియాలో జరిగింది అంటే మీకేమీ అంతగా రుచించలేదు. పేరిస్ వెళతాం ఫారిన్ అంటే బావుంటుందెప్పుడూ కూడ. పేరిస్ నగరంలో పాచ్చర్స్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ అని ఒక రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఉంది. అక్కడ ఒక డాక్టరు అగ్నిహోత్రంలో పంచదార వేస్తే, మీకు ఉపయోగపడతాయేమో చూడండి. నిత్యజీవితములో మీరివన్నీ కూడా ఉపయోగించుకోవచ్చు. పంచదారను అగ్నిహోత్రంలో వేస్తే మలేరియా, టైఫాయిడ్ బ్యాక్టీరియా ఆ వాతావరణంలో ఉండవు అని నిరూపించాడు. మెడికల్ జర్నల్స్‌లో పడినటువంటి విషయమిది. మామూలుగా పంచదార తీసుకుని అగ్నిలో వేస్తే మనకు మలేరియా, టైఫాయిడ్ క్రిమికీటకాలు ఉండవు.

## యజ్ఞవిద్యను అర్థం చేసుకోవటంలో రాబర్ట్ ఏండర్‌సన్ ఉదంతం

అదే అమెరికాలో, జర్మనీలో, ఫ్రాన్సులో వదిలేద్దాం. జర్మనీలో ఒక పెయింటరున్నాడు. జర్మనీలో అక్కడా కూడా ఏంటీ అంటే చాలా ఎత్తుగా ఇళ్ళుకడ్తారు. కిటికీలు ఎక్కువగా ఉంటాయి. అంచేత కిటికీలు వాళ్ళు తుడుచుకోలేక కిటికీలు తుడవటానికి ఒక వ్యక్తిని స్పెషల్‌గా పెట్టుకుంటారు వాళ్ళు. కిటికీలు తుడిచేటటువంటి పని ఉన్నటువంటి ఒక 18 ఏళ్ళ యువకుడు కిటికీలు తుడుస్తున్నాడు. 3వ అంతస్థు, నాలుగవ అంతస్థుపై నుంచి ఎక్కి కాలుజారి కిందపడ్డాడు. హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. హాస్పిటల్‌కి తీసుకెళ్ళిం తర్వాత అతను ఒక కంప్లయింట్ చేశాడు. రేడియో స్టేషన్ ఎప్పుడు ఆన్ అయినా ఇతని దగ్గర రేడియో లేదు, bed మీద పడుకొని ఉన్నాడు. రేడియో స్టేషన్ ఎప్పుడు ఆన్‌అయినా గూడా ఇతని తల్లో రేడియో స్టేషన్ నుంచి వస్తోన్నటువంటి బ్రాడ్‌కాస్టింగ్ రిసీవింగ్ వస్తోంది. అది ఆగటం

లేదు. నేను ఎలా పడుకొనేది? రేడియో స్టేషన్ ఆగుతేనే ఇతని తల్లో వైబ్రేషన్స్ ఆగుతున్నాయిట. డాక్టర్స్ చాలా ఆశ్చర్యపోయి మెల్లిమెల్లిగా అతని గురించి అంతా తెలుసుకున్న తర్వాత రేడియో స్టేషన్‌లోనే కాదు, ప్రకృతిలో ఉన్నటువంటి అనేక తరంగాలు కూడా అతను పట్టుకోగలడు అని ఎక్స్‌పరిమెంట్స్ ద్వారా తెలుసుకుని మెల్లిమెల్లిగా అతనికి ఆ విషయంలో ఏ విధంగా ట్యూన్ చేసుకోవాలో తన బ్రెయినికి నేర్పారు అతనికి. రాబర్ట్ ఏండర్సన్ అని అతని పేరు. కిటికీలోంచి జారిపడ్డాడు. అంతే ఈ దివ్యశక్తి వచ్చింది. అంచేత అందరూ కిటికీలోంచి జారిపడదాము. వద్దు. అతని పూర్వజన్మ సుకృతం నుంచి వచ్చింది ఆ శక్తి. కాని ఆ విషయం ఇక్కడ ఎందుకు చెప్తున్నాను అంటే అతను ఇప్పటికీ జీవించి ఉన్నాడేమో! నాకు తెలుసున్నంత వరకు నైన్‌టీస్‌లో బ్రతికే ఉన్నాడు అతను, ఆ వ్యక్తి. అతనికున్నటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి వల్ల ఏం జరిగిందీ అంటే చాలా పోలీస్ కేసెస్‌లో ఎక్కడవుతే హంతకుణ్ణి పట్టుకోలేకపోయారో, ఇతని సహాయం తీసుకొనేవారు. ఒక ఇన్సిడెంట్ చెప్పి దానికి, యజ్ఞానికి మధ్య ఉన్న సంబంధం చెప్తాన్నేను. ఇన్సిడెంట్ ఏంటి అంటే ఒక యువతి హత్యగావింపబడింది. శరీరాన్ని నదిలో వేసేశారు. నదిలో ఎక్కడో 5, 6 కిలోమీటర్ల దూరం ఆ శవం కొట్టుకుపోయింది. హంతకుడు ఆచూకీ దొరకలేదు. రెండు సంవత్సరాలయ్యింది. మూడు సంవత్సరాలయ్యింది. హంతకుణ్ణి పట్టుకోలేకపోయారు. అప్పుడు ఈ ఏండర్సన్ దగ్గరకు వచ్చారు పోలీసులు. మీకు దివ్యశక్తులు ఉన్నాయట కదా! మీరు మాకు ఏదైనా సహాయము చేయగలరా? చేస్తాను చెప్పండి ఏం చెయ్యాలో అన్నాట్ట. 'హంతకుడు ఆచూకి కావాలి' అన్నాట్ట. సరే, ఎక్కడ హత్య జరిగింది తెలీదు. శవం ఎక్కడుంది ఎప్పుడో కొట్టుకొచ్చింది. 6 నెల్లయింది. శవాన్ని మేం పాతిపెట్టేశాం. సరే శవాన్ని మీరు ఎక్కడ పాతిపెట్టారో ఆ శవం వద్దకు తీసుకెళ్ళండి అన్నాట్ట. శవం పాతిపెట్టాక మీరు పర్మిషను తీసుకోండి, లీగల్ పర్మిషన్. ఆ శవాన్ని బయటకుతీయండి అన్నాట్ట. తీసింతర్వాత ఆ శవం యొక్క శరీరము మీద ఉన్నటువంటి ఒక గుడ్డ ముక్కను చేతితో పట్టుకున్నాట్ట. కళ్ళు మూసుకున్నాడు. కళ్ళు మూసుకున్న తర్వాత ఇంక నోట్ చేసుకోండి అన్నాడు. చెప్పుకుంటూ వచ్చాడు. ఫలానా చోట, ఫలనా చోట, ఫలానా చోట ఇలా జరిగింది. ఇలా జరిగింది. ఇతన్ని చంపిన వ్యక్తి ఫలానా హోటల్లో, ఫలానా రూమ్ నెంబర్లో ఉన్నాడు. మీరు వెళ్ళి అతన్ని పట్టుకోండి అన్నాడు. సరే తర్వాత ఓ చిన్న హిస్టరీ. ఇదంతా గూడా న్యూస్‌పేపర్‌లో వచ్చింది. కాని యిక్కడ మన యజ్ఞానికి సంబంధించినంత వరకు మనం ఉపయోగించుకోవల్సిన విషయం ఏమిటీ అంటే ప్రకృతిలో ఎవరు, ఏ వస్తువుని ముట్టుకున్నా ఏ భావనతో ఆ వస్తువుని వాడు ముట్టుకుంటాడో ఆ భావన అక్కడ అంకితమైపోతుంది. అది నాశనమవదు ఎప్పుడూ గూడ. మనం దాన్ని పట్టుకోలేక పోవచ్చు. మన సెన్సిటివిటీ అక్కడున్నటువంటి వైబ్రేషన్స్‌ని పట్టుకోలేకపోవచ్చుగాని, ఏండర్‌సన్ లాంటి వ్యక్తులు అది పట్టుకోవచ్చునని నిరూపిస్తున్నారు.

## అగ్నిలో వేసిన వస్తువు సంస్కారాలు సర్వత్రా వ్యాపిస్తాయి

యజ్ఞ విధానములలో మనం చేసేదేంటి అంటే ఇక్కడ, మొదటి రోజునే నేను ఒక చిన్న ఎగ్జాంపుల్ ఇచ్చాన్నేను. ఇంత మందిని ఇక్కడ్నుంచి దయచేసి మీరు వెళ్ళిపొండి అని చెప్పకుండా నిప్పులో ఒక ఎండు మిరపకాయను వదిలితే చాలు. ఎవ్వరూ ఇక్కడ నించోరు. అందరూ పారిపోతారు. కళ్ళమ్మట నీళ్ళు వచ్చి, దగ్గు వచ్చి. ఏం జరిగిందక్కడ? ఆ ఎండుమిరపకాయ యొక్క సంస్కారాలున్నాయే కళ్ళమ్మట నీళ్ళు తెప్పించటం, కొరికితే దగ్గు తెప్పించటం అనేది అగ్నితో జోడింపబడి సర్వత్రా వ్యాపించాయి. ఇదే ప్రిన్సిపుల్‌ని యజ్ఞ విధానంతో మంచికి ఉపయోగించుకుంటాం మనం.ఎలా ఉపయోగించుకుంటాం?

## గాయత్రీ మంత్రము యొక్క భావన

నిన్న గాయత్రి మంత్రము గురించి మనం చెప్పుకున్నాం మనం. ఓం - నా యొక్క, మాష్టారు! మీకు మతిమరపు వచ్చినట్టుంది. ఓంకారమంటే నిన్న మీరు చెప్పిన అర్థం వేరు, ఇప్పుడు మీరు ఓంకారమంటే 'నా యొక్క' అంటున్నారు? పోనీ కరెక్ట్ చేసుకుందాం. ఓం కారమంటే నిన్న ఏమని చెప్పుకున్నాం మనం? జాగ్రత్త, స్వప్న, సుషుప్తావస్థల గురించి ఓం కారం చెప్తుంది అని. మరి మీలో ఆ మూడు స్థితులున్నాయి కదా! మీరూ కలలు కనగలరు. మీరు కూడా పడుకోగలరు కనక మీరే ఓంకారస్వరూపులంటే తప్పేం లేదు. అంచేత ఓం - నా యొక్క; భూర్ భువః స్వః- మనోవాక్కాయ కర్మలలో, త్రికరణశుద్ధి అని చెప్పుకున్నాం కదా! నా యొక్క మనో వాక్కాయ కర్మలలో, ఎందుకు



మనోవాక్కాయ కర్మలలో అనేది నేను నిన్నా మొన్నా గూడా చెప్పుకుంటూ వచ్చాన్నేను. శ్వాసే మనస్సుగా మారుతుంది. మనస్సే వాక్కుగా మారుతుంది గనక

ఓం - నా యొక్క,

భూర్ భువః స్వః - మనో వాక్కాయ కర్మలలో

తత్సవితుర్వరేణ్యం - ఆ శ్రేష్ఠమైన సూర్యుడు యొక్క శక్తి

భర్గో దేవస్య ధీమహి - అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి దివ్యమైన తేజస్సును ధారణ చేయించుగాక. ఎక్కడ? నా మస్తిష్కంలో. ఎందుకు ధారణ చేయించుగాక?

ధియో యోనః ప్రచోదయాత్ - మేమందరము గూడ కలసి సన్మార్గములో వెళ్ళాలి కనక. అనే భావన ఉచ్ఛారణ చేస్తున్నాం మనం.

## హవన సామాగ్రి- ముక్కోటి దేవతా శక్తులు

హవన సామాగ్రి చేతిలోకి తీసుకున్నాం. ముట్టుకున్నాం దాన్ని. ముట్టుకుని ఊరుకోలేదు మనం. కాజువల్‌గా ముట్టుకుంటేనే పదార్థం మీద మనం ఏం ఆలోచిస్తున్నామో ఆ ఆలోచన యొక్క ఇంప్రింట్ పడుతుంది అని ఏండర్‌సన్ జీవితం చెప్తోంది మనకి. కాజువల్‌గా, వాడేం ఊహించలేదు, ఆ వస్త్రం మీద వీడి యొక్క ఇమేజ్ పడుతుంది అని. అయినా గూడా వాడి యొక్క ఇమేజ్ పడితే, మీరు కావాలని చేతిలో పదార్థాన్ని తీసుకొని ఈ మంత్రాన్ని ఉచ్ఛారణ చేసి ఈ పదార్థములో ఆ భావన రావాలీ అనుకుంటే సహజంగానే ఆ సంస్కారాలు అందులోకి వస్తాయి. కాని అది ఎటువంటి పదార్థం? మళ్ళీ ఎండుమిరపకాయ కాదది. 33 రకాలైనటువంటి వనమూలికలు అందులో కలసి ఉన్నాయి. ఎందుకు 33 రకాలైనటువంటి వనమూలికలు అంటాము అంటే, మన వెన్నుపూసలో 33 రకాలైనటువంటి శక్తులు జాగృతమై ఉంటాయి. రేపు ముక్కోటి ఏకాదశి. రేపు ప్రొద్దున్న నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు మీలో ఎవరికైనా నిజమైన ఇంట్రస్ట్ ఉంటే ఈ ప్రయోగం చేసి చూడండి. రేపు వచ్చే ఆ ముక్కోటి ఏకాదశి మళ్ళా ఒక సంవత్సరం తర్వాత వస్తుంది. మనం అదృష్టవంతులం. ఇవాళే దాని గురించి చర్చించుకోవటానికి స్కోప్ దొరికింది. ఏం చేయాలి మనం? 8 వసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, ఇవి మూడు కోట్లు దేవతలు ఉంటాయి అని. ఇక్కడ ఒక చిన్న కన్ఫ్యూజన్ నేను సవరించవలసి ఉన్నది. ఏంటంటే అది ముక్కోటి దేవతలు అంటే కోట్లాను కోట్లని మనం ఒకటి ప్రక్కన 7 సున్నాలు అనుకుంటాం. కోటి అనే పదానికి రెండర్థాలు ఉన్నాయి. ఒకటి, కోటి అనే పదానికి న్యూమెరికల్‌గా ఉండేటటువంటి అర్థం ఒకటి, ఇంకో అర్థం ఏంటి అంటే శ్రేణి, గ్రేడేషన్. శిష్యకోటితో శంకరాచార్యుల వారు వచ్చారు అంటే ఒక కోటి మంది శంకరాచార్యుల వారితో వస్తే చాలా ఇబ్బందే. అసలు అంతమంది శిష్యులు గూడా డైరెక్ట్‌గా ఆయనకు లేరేమో ఇక్కడ. అంచేత శిష్యకోటి అంటే అర్థం ఏంటి? ఆ వర్గానికి చెందిన వాళ్ళు అని.

## ముక్కోటి ఏకాదశి

ముక్కోటి ఏకాదశి, 3 వర్గాలికి చెందినటువంటి దేవతాశక్తులు రేపు పొద్దున్న 4 గం॥ నుంచి 6 గం॥ వరకు ప్రకృతిలో చాలా ఏక్టివ్‌గా ఉంటాయి. మన కష్టం వచ్చినప్పుడు అవి ఏక్టివ్‌గా ఉండవు. అవి ఏక్టివ్‌గా ఉన్నప్పుడు మనం పట్టుకోవాలి. మొన్న సూర్యగ్రహణం జరుగుతున్నప్పుడు 24న అనుకుంటా, I can remember right date. అప్పుడు జరుగుతోన్నప్పుడు మా ఫ్రెండ్స్ అన్నారు, మనం ఇవాళ చేద్దాం కొన్ని సాధనలు అంటే రామకృష్ణా నాకు తీరికలేదు రేపు చేద్దాం అని. రేపు సూర్యగ్రహణం ఉండదయ్యా బాబూ అంటాన్నేను. సూర్యగ్రహణం ఉన్నప్పుడు మీరు ఆ అపరేటసులు అవీ తీసుకొచ్చి రీసెర్చి చెయ్యాలి తప్ప, 3 చోట్ల రీసెర్చి చేశారు కదా సైంటిస్టులు అందరూ కూర్చొని . మాకు వీలు దొరకదు, మేం తర్వాత ఎప్పుడో రీసెర్చి చేస్తాం అంటే కుదర్దు ప్రకృతిలో. ప్రకృతిలో ఎప్పుడు సూర్య గ్రహణం వచ్చిందో దాన్ని మీరు ఉపయోగించుకోగలగాలి సైంటిస్టులుగా. అలాగే ఈ ముక్కోటి ఏకాదశి 8 వసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆధిత్యులు కలిపితే 31 మంది అవుతారు. ఈ 3 రకాలైనటువంటి శ్రేణి గల శక్తులు రేపు పొద్దున్న 4 గం॥ ల నుంచి 6గం॥ల వరకు, ఎర్లీమార్నింగ్ చాలా ఏక్టివ్‌గా ఉంటారు. ఈ 3 రకాలైనటువంటి శక్తులు గురించే గాయత్రీమంత్రంలో చెప్తున్నాం మనం.

తత్సవితుర్వరేణ్యం - అష్ట వసువులు
భర్గో దేవస్య ధీమహి - ఏకాదశ రుద్రులు,
ధియో యోనః ప్రచోదయాత్ - ద్వాదశ ఆదిత్యులు.

## అగ్ని ద్వారా గాయత్రీమంత్ర భావనని విస్తృతం చేయటం

అంచేత ఇవాళ నేను చెప్పబోయేటటువంటి ఈ యజ్ఞమయ ప్రయోగము, రేప్రొద్దున్న మీరు చేసుకుని చూడండి. ఏవైనా మార్పులు అవీ ఏవైనా ఉంటాయేమో చూద్దాం మనం. అంచేత చేతిలో హవనసామాగ్రి తీసుకున్నాం మనం. అందులో 33 రకాల వనమూలికలున్నాయి. హరిద్వార్ నుంచి హిమాలయాలలో ఈ వనమూలికల్ని పీక్కొచ్చి తయారు చేస్తారు. ఒకవేళ ఈ వనమూలికలు దొరకలేదు మీకు. ఏమీ పర్వాలేదు. బియ్యంపిండిగాని, గోధుమపిండిగాని దాని బదులు వాడుకోవచ్చు. దాంట్లో కొంచెం నెయ్యి, కొంచెం బెల్లం కలుపుకోండి. చాలు. మనకి కావాల్సిన పదార్థం తయారైపోతుంది. కొంచెం బియ్యంపిండిగాని, గోధుమపిండిగాని, ఒక చుక్క నెయ్యి, కొంచెం బెల్లం. ఎక్కువ పరిమాణములో అక్కర్లేదు. చాలా కొంచెం, 5 చిటికెలు వేస్తే చాలు. చేతిలో తీసుకొన్నాం. దీన్ని హవన సామాగ్రి అంటాం. చేతిలో తీసుకున్నాం మనం. తీసుకుని ఏం చెప్తున్నాం.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

ఉచ్చారణ చేశాం బయటికి. లోపల భావన ఏం ఉంటుంది? భావనతో కూడిన సాధనే కలుస్తుంది. యద్భావం తద్భవతి అని కదా! నిన్న కొంతమంది పెద్దలు అడిగారు నన్ను. మీరు చెప్పుకుంటూ అవుతే వెళ్ళిపోయారు తప్ప ఇది ఆచరణలో ఎలా పెట్టాలో చెప్పలేదు అని. దాని కోసం కొంచెం సైడ్‌ట్రాక్ అయి ఆచరణ చెయ్యటం చెప్పి యజ్ఞ విధానంలోకి వెళదాం. అంచేత

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అని ఉచ్చారణ చేశాం. చేసినంత మాత్రాన లాభంలేదు. దాంతో పాటు భావన ఏం ఉండాలి, ఓం - నా యొక్క, భావన ఏం చేసుకుంటున్నాను, నా యొక్క భూర్భువః స్వం: మనో, వాక్కాయ కర్మలలో భూర్, భువః, స్వః మనో వాక్కాయ కర్మలలో తత్సవితుర్వరేణ్యం- ఆ శ్రేష్ఠమైన సూర్యుని తేజస్సు, భర్గో దేవస్య ధీమహి - అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి దివ్యమైన శక్తిని ధారణ చేయుగాక. ధియో యోనః ప్రచోదయాత్ ఈ శక్తి నేను ధారణ చేసినటువంటి ఈ శక్తి నన్ను మంచి మార్గం వైపు ప్రేరేపించునుగాక! అని అంటున్నాం మనం. అంచేత మంత్రోచ్చారణ చేసినప్పుడు నా యొక్క మనో వాక్కాయ కర్మలలో ఆ శ్రేష్ఠమైన సవితా తేజస్సును, అజ్ఞానాంధకారాన్ని పోగొట్టే దివ్యమైన శక్తిని ధారణ చేస్తున్నాను. ఇది మమ్ములను సన్మార్గం వైపు ప్రేరేపించుగాక! అని ఉచ్చారణ చేస్తున్నాం మనం. ఏమవుతుందిప్పుడు ఈ ఉచ్చారణ వల్ల? ఈ భావన ఈ పదార్థంలోకి వస్తుంది. దీన్ని స్వాహా అని వేస్తున్నాం మనం. స్వాహా అంటే వెల్‌సెడ్, బాగా చెప్పావు. బాగా చెప్పాం మనం. చాలా ఆనందంగా అందరూ ఉండాలని బాగానే చెప్పాం గదా! అంచేత స్వాహా. ఇప్పుడేమవుతుంది? ఏ భావన అవుతే నేను ఈ పదార్థం మీద ఆలోచించానో అది విస్తృతం అవుతుంది. ఇలాగ నేను ఒక్కణ్ణే కాకుండా మనం అందరం చేశామనుకోండి, మనమందరం కాకుండా హైదరాబాద్‌లో ఉన్నవాళ్ళు అందరూ చేశారనుకోండి, If. If అనే అంటున్నా, చేశారని నేనటంలే. చేస్తే ఏం అవుతుందప్పుడు? అందరూ సుఖంగా ఉండాలి అనేటటువంటి భావన సూక్ష్మలోకాలలోకి వెళుతుంది. ఇక్కడికి ఒక కామాపెట్టి ఐన్‌స్టీన్ దగ్గరికి వద్దాం మళ్ళా మనం.

## శాస్త్రవేత్తలకి అహంకారం లేకకాదు, వాళ్ళ కంటికి కనిపిస్తోంది

ఐన్‌స్టీన్ దగ్గరికి నోబుల్ ప్రైజ్ వచ్చినప్పుడు ప్రెస్ రిపోర్టర్స్ అందరూ వెళ్ళారు. వెళ్ళి ఐన్‌స్టీన్‌ని అడిగారుట, థర్డ్ వరల్డ్ వార్ వస్తే ఏమవుతుంది అని. అంటే ఐన్‌స్టీన్ అన్నాట్ట. థర్డ్ వరల్డ్ వార్ గురించి నన్నేం అడక్కండి, నేనేమీ చెప్పలేను. ఫోర్త్ వరల్డ్ వార్ గురించి నేను చెప్తాను అన్నాట్ట. ప్రెస్ వాళ్ళకి చాలా ఆనందం వేసింది. మేం అడిగింది థర్డ్ వరల్డు వార్ గురించి అవుతే ఫోర్త్ వరల్డ్‌వార్ అని ఐన్‌స్టీన్ అంటున్నాడు అంటే అర్థం ఏంటి, ఐన్‌స్టీన్ ఉద్దేశ్యంలో థర్డ్ వరల్డ్‌వార్ జరుగుతుందని. థర్డ్ వరల్డ్‌వార్ మాత్రమే జరగటం కాదు. ఫోర్త్ వరల్డ్‌వార్ కూడా జరుగుతుంది అని ఐన్‌స్టీన్ అనుకోకపోతే వాడా మాట అనడు కదా! అంచేత చాలా ఆనందించారు. సరే నాయనా ముందు ఫోర్త్ వరల్డ్



వార్ గురించి చెప్పండి. తరువాత థర్డ్ వరల్డ్ వార్ గురించి ఆలోచిద్దాం అన్నాట్ట. ఏమీ లేదు ఫోర్త్ వరల్డ్ వార్ వాళ్ళు కర్రలతో కొట్టుకుంటారు. ఎంచేతంటే థర్డ్‌వరల్డ్ వార్ అయిపోయాక సివిలైజేషన్ ఉండదు అని అంత పెద్ద శాస్త్రజ్ఞుడు, ఆటమిక్ ఎనర్జీని ప్రపంచం వద్దకు తీసుకువచ్చినటువంటి శాస్త్రజ్ఞుడు, Theory of relativity మీరు ఎలా కనిపెట్టారు అని అడుగుతే నేను కనిపెట్టలేదు అన్నాడు. చాలా జాగ్రత్తగా వినండి. ఆ సైంటిస్టులు, ఎప్పుడూ గూడ మనం ఏమనుకుంటాము అంటే వాళ్ళకు చాలా అణకువ, వాళ్ళకు అహంకారాలు లేవు. అందుకని ఇలా మాట్లాడుతున్నారని. అహంకారాలు లేకకాదు. నిజం తెల్సుగనక.

న్యూటన్‌ని మీరు వెళ్ళి అడుగుతే ఏం చెప్పాడు అంటే నాలో గొప్ప ఏం లేదు. నేను, I am standing on the shoulders of the gaints. మహాముసుల యొక్క భుజస్తంభాల మీద నేను నిల్చొని చూస్తున్నాను కనుక నాకు ఈ మాత్రం జ్ఞానం అయినా ఉంది కాని ఈ జ్ఞానం నాది కాదు అంటాడు. ఇంకా మాట్లాడితే జ్ఞానం అనే సముద్రపు ఒడ్డున నేను రాళ్ళు మాత్రమే ఏరుకుంటున్నాను, అసలు జ్ఞానమింకా నాకు రాలేదు అంటాడు. అంటే అబ్బా న్యూటన్‌కి ఎంత అణకువ, ఎంత హెబిలిటీ పాపం, ఎంత నిగర్వి ఆయన! నిగర్వి కాదది, కంటికి కనిపిస్తోంది. అద్భుతమైనటువంటి జ్ఞానసాగరము. నాకింతే వచ్చునని తెలుస్తే అందులో నిగర్వము ఏం వుంది?

## మీరయ్యా, అసలైన త్యాగమూర్తులు

రామకృష్ణ పరమహంస దగ్గరకి చాలామంది కోటీశ్వరులు, వాళ్ళూ వస్తూ ఉండేవారు. అలాగ చాలా డబ్బున్నటువంటి ఒక వ్యక్తులు, వజ్రాల వ్యాపారులు రామకృష్ణ పరమహంస దగ్గరకి వచ్చి, ఓహో భగవాన్, మీరు ఎంత త్యాగమూర్తులు, మీరు ఎంత త్యాగధనులు. మీ అంత త్యాగమూర్తుల్ని మేం ఎక్కడా చూడలేదు అని చెప్తున్నారుట. వింటూన్నట్ట రామకృష్ణ పరమహంస. చివరికి చెప్పాట్ట 'ఏమయ్యా, ఒకపని చేయి, నీకున్నటువంటి పాత్రలో నేను రాళ్ళు నింపుతాను నేను. అక్కడేమో రత్నాలుంటాయి. నువ్వు రాళ్ళని తీసుకుంటావా పాత్రలో ఉన్న, లేకపోతే ఆ రత్నాలను ఏరి తీసుకుంటావా అని అడిగాట్ట. పాత్రలో ఉన్న రాళ్ళు నేనెందుకు తీసుకుంటాను. మేం రాళ్ళనంతా బయటపాడేస్తాం, ఆ రత్నాలే తీసుకుంటాం అన్నాట్ట. మరి నన్ను త్యాగి అంటావేంటయ్యా, భగవంతుడు అనేటటువంటి రత్నం జోలికిపోతే. మీరు నిజమైన త్యాగులు. భగవంతుడు ఉన్నాడు అని నేను చెప్పినప్పటికీ అద్భుతమైన శక్తులు ఉన్నాయి అని చెప్పినప్పటికీ గూడా వాటిని పట్టించుకోకుండా త్యాగం చేసేసి మొత్తం దాన్ని. మీరయ్యా నిజమైనటువంటి త్యాగులు అన్నాట్ట.

## ఐన్‌స్టీన్ కాకపోతే ఇంకెవరైనా కనిపెట్టి ఉండేవాళ్ళు

అదే విధంగా ఐన్‌స్టీన్ అలాంటి వాళ్ళ దగ్గరకు వెళితే వాళ్ళు నిగర్వులు కాదు. వాళ్ళకి తెల్సు వాళ్ళేం చెయిలేదని, వాళ్ళ ద్వారా ఆ జ్ఞానం బయటకు వస్తోంది తప్ప. ఆ జ్ఞానం మేం సంపాదించింది కాదు అని చెప్పటానికి ఐన్‌స్టీన్ ఏం అంటాడో తెలుసునా Theory of reletivity మీరు ఎలా కనిపెట్టారు అని అడుగుతే నేను కనిపెట్టలేదు It is in the air. అది వాతావరణంలో ఉంది. నేను కాకపోతే, 12 గురు సైంటిస్టుల పేర్లు చెప్తాడతను. వాళ్ళల్లో ఎవరైనా కనిపెట్టేసి ఉండేవాళ్ళు. If you want give me cridet నాకు మీరు క్రెడిట్ ఇవ్వదల్చుకుంటే నేను సైంటిస్టునని క్రెడిట్ ఇవ్వకండి. టైమ్‌ని సకాలంలో గుర్తుపట్టాను అనేటటువంటి క్రెడిట్ ఇవ్వండి అంతే అంటాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడు కూడా అదే చెప్తాడు. కాలోస్మి లోకక్షయకృద్ ప్రవృద్ధోదీ, నేను టైమ్‌ని. ఈ కాలము ఆసన్నమైనది. ఈ ఆసన్నమైనటువంటి కాలములో నువ్వు ఈ పని చేస్తావా, చెయ్యవా, It is immeterial నువ్వు కాకపోతే ఇంకోడు చేస్తాడు. ఇంకోడు కాకపోతే ఇంకోడు చేస్తాడు. కాని నువ్వు చేస్తే నీకు పేరు వస్తుంది. ఎవడు Theory of relativity కనిపెడితే వాడి పేరు చెప్పుకుంటాం మనం.

## 80 లక్షల ఆస్థిని అక్కడికి తీసికెళ్ళకండి

అలాగ ఈ యజ్ఞవిద్యలో పదార్థాన్ని చేతిలోకి తీసుకొని సంస్కారవంతం చేసిన తర్వాత జరగబోయే సంఘటనకి ఈ ఉదాహరణలన్నీ ఇస్తున్నాన్నేను. ఏం చెయ్యాలి మనం? రిజల్ట్సు ఎందుకొస్తాయి? మా గురువుగారు నాలుగుసార్లు హిమాలయాలకి వెళ్ళారు. తన ఆధ్యాత్మిక సాధనలో గాయత్రీ మంత్ర సాధన చేస్తూ, గాయత్రీ మంత్ర సాధనలోని రహస్యాలు మానవాళికి అందించాలనేటటువంటి ప్రయత్నంలో ఆయన నాలుగుసార్లు హిమాలయయాత్రలు చేశారు. ప్రతీసారి ఒక సంవత్సరంపాటు అనేకమంది ఋషులతో ఆయన జీవితం గడిపారు. మొదటి హిమాలయ

యాత్రలో జరిగినటువంటి ఒక సంఘటన చెప్తున్నాను నేను మీకు. శీతాకాలంలో పిలిచారు ఆయన గురువుగారు. డిశంబరే అనుకుందాం మనం. చలి వణికించేస్తోంది. మా గురువుగారు గూడా అదే మొదటిసారి హిమాలయాలకి వెళ్ళటం. సాధారణంగా హిమాలయాలకి వెళ్తోన్నప్పుడు భావన ఎలా ఉంటుందీ అంటే అనేకమంది మహాత్ములు కనిపిస్తారు. ఆ మహాత్ముల్ని మనం దర్శనం చేసుకుందాం అని ఉంటుంది కనక గురుదేవులు గూడా మనసులో ఎక్కడో ఒక కోరిక ఉందిట. హిమాలయయాత్రకి వెళుతున్నాను, అందులో వెళ్ళేది గురువుగారి దగ్గరికి. దారిలో అనేక ఆశ్రమాలు ఉంటాయి కదా, ఆశ్రమాలలో మనకి కనిపించేటటువంటి అనేక మంది మహాత్ముల్ని దర్శించుకుంటూ వెళదాము అని ఈయన వెళుతున్నారట. శీతాకాలము, చీకటి పడుతోంది. ఇంక రాత్రికి ఎక్కడో ఆగుదాము అని ఆలోసించుకుంటూ ఉంటే దారికి కాస్త ప్రక్కనే ఒక ఆశ్రమం కనిపించింది. ఒక మంట చుట్టూ కూర్చున్న శిష్యులు వారి గురువుగారి కోసం ఎదురు చూస్తు ఉంటారు. గురువుగారు అక్కడికి వెళ్ళారు. గురువుగారికి చాలా ఆనందం వేసింది. హమ్మయ్య, హిమాలయయాత్రలో నేనొక మహాత్ముణ్ణి కలుసుకుందాం అనుకొంటున్నాను కదా, మహాత్ముణ్ణి కలుసుకోవచ్చు అని చెప్పి కాస్త ప్రక్కన కూర్చున్నార్ట. ప్రక్కన కూర్చున్న తరువాత ఆయనొచ్చాడు, గురువుగారు అందరూ లేచి నుంచున్నారు. గురువుగార్ని అగ్ని దగ్గర కూర్చొపెట్టారు. ఆయనేదో మామూలు మాటలు మాట్లాడుతున్నాట్ట. గురువుగారు కాసేపు వాళ్ళ మాటలు విన్నారు. ఏదో మామూలు మాటలే జరుగుతున్నాయి, ఏమీ పెద్ద ఆధ్యాత్మిక చర్చ అదీ ఏమీ జరగటంలేదు. ఓసారి ఆ ప్రక్కన కూర్చున్న ఆయన్ని పిలిచి ఈయన ఎవరు అన్నార్ట. తెలీదా ఈయనెవరో అన్నార్ట. తెలీదు అన్నార్ట. 80 లక్షల రూపాయలు ఆస్థివదులుకుని సన్యాసి అయిన వ్యక్తి అన్నాట్ట. అంటే ఆ సన్యాసి యొక్క గొప్పతనం ఎక్కడ ఉందీ అంటే, సన్యాసిలో గొప్పతనం లేదు. ఆయన వదిలేసినటువంటి 80 లక్షల రూపాయల ఆస్తి ఇంకా ఆయన్ని వెంటాడుతూనే ఉంది. యజ్ఞవిధానములో ఈ తప్పు చేస్తాం జాగ్రత్త. రేపు మీరు ఆహుతులు వేసేటప్పుడు ఈ 80 లక్షల రూపాయల ఆస్థి మనం తీసుకొనివెళ్ళకూడదు అక్కడికి.

## శిష్యులు గొప్పవాళ్ళవుతే గురువు గొప్పా?

ఇంకో సంఘటన ఉంది. యజ్ఞంలో జరిగేటటువంటి చిన్నచిన్న తప్పులు, మనం మన భావన అక్కడ వేస్తాం. యద్భావం తద్భవతి. ఏ భావంతో వేస్తే అదే వస్తుంది. అసలైనటువంటి ఫలితాలు రావు కనక చెప్తున్నాను నేను ఇది. మా కాలేజిలోనే ఎకనామిక్స్ లెక్చరర్ రేషనలిస్ట్. అతనికి భగవంతుడు మీద నమ్మకం లేదు. సహజంగా నేను అతను ఎదురుపడితే ఏమవుతుందో మీకు తెలుసుగదా! వాగ్వివాదాలు ఏం జరగదు. అతను చెప్తూ ఉంటాడు, నేను వింటూ ఉంటాను. సరే నీ ఇష్టం అంటూ ఉంటాను. ఒకరోజు పది గంటలకి నేను అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం పెట్టటానికి వెళితే అతను వచ్చి రామకృష్ణా! ఇన్నాళ్ళు నేను నిన్ను సమానంగా అర్థం చేసుకోలేకపోయాను. నువ్వు సత్యసాయి బాబా గురించి చెప్తూ ఉంటావే ఆయన నిజంగా చాలా గొప్పవాడే అన్నాడు. నేను చాలా ఆనందించాను. హమ్మయ్య, వన్‌మోర్ క్యాండిడేట్, హమ్మయ్య అధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశిస్తున్నాడు, అందులోను నా స్నేహితుడు. చాలా ఆనందించాను. సరే రా రా డిపార్ట్‌మెంట్‌కి రా, ఎందుకయ్యా అన్నావ్, ఏంటయ్యింది, ఎందుకొచ్చావ్ అన్నాను. ఏమీ లేదు ఇవాళ పేపర్ చూడలేదా అన్నాడు. చూశాను అన్నాను. ఏవుంది పేపర్లో అన్నాడు. హైకోర్టు జస్టిస్ says సత్యసాయిబాబా ఈజ్ గ్రేట్ అని ఉంది. నాకేం అర్థం కాలేదయ్యా, అవునక్కడ బానే ఉంది కదా! హైకోర్టు జస్టిస్ అందుకేనయ్యా సత్యసాయిబాబా గ్రేట్ అన్నాడు. అంటే హైకోర్ట్ జస్టిస్ చెప్తే సాయిబాబా గ్రేట్. హైకోర్టు జస్టిస్ చెప్పకపోతే సాయిబాబా గ్రేట్ కాదు. అంటే by himself Saibaba is nothing శిష్యులు గొప్పవాళ్ళవుతే గురువు గొప్ప. శిష్యులు గొప్పవాళ్ళు కాకపోతే?

## ప్రకృతిలోని ఈ చక్రీయ క్రమాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి

అందువల్ల ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అనేటటువంటి భావనతో వేసిన తర్వాత ఆహుతులు వేస్తే అది సూక్ష్మజగత్తులోకి వెళ్ళి అనేక రకాలైనటువంటి ఆలోచనలుగా మారిపోతుంది. ఏ ఆలోచనలుగా మారిపోతుంది. వాతావరణంలో అంతా గూడా మంచి వ్యక్తులు ఉండాలి, మంచి వాళ్ళు ఉండాలి, అందరూ ఉండాలి అనేటటువంటి భావనతో. ప్రకృతిలో వర్షం కురవాలి, అంటే ఏం జరగాలి ముందు? మేఘాలు ఏర్పడాలి. మేఘాలు ఏర్పడాలి అంటే ఎక్కణ్ణుంచి ఏర్పడతాయి, భౌతిక జగత్తు నుంచి ఏర్పడతాయి. మురిక్కాలవలో ఉన్నటువంటి నీళ్ళు, గంగానదిలో ఉన్నటువంటి నీళ్ళు, సముద్రములో ఉన్నటువంటి



నీళ్ళు, ఎక్కడ ఆ నీళ్ళు ఉన్నవి అన్నది ముఖ్యం కాదు. ముఖ్యం ఏంటి అంటే సూర్యకిరణాలు సంపర్కంలోకి వచ్చినటువంటి నీళ్ళు ఆవిరియై ముందు అంతరిక్షంలోకి వెళ్ళాలి. అది ఆవిరియై అంతరిక్షంలోకి వెళ్ళకపోతే వర్షం కురవదు. ఈ ప్రిన్సిపుల్ గుర్తుంచుకోండి. యజ్ఞవిధానములో ఈ చక్రీయక్రమం చాలా ఇంపార్టెంట్. మనం యజ్ఞం ద్వారా ఏ ఫలితాన్ని అవుతే రాబట్టుకోవాలి అనుకుంటున్నామో, ఆ కోరిక తీరాలి అంటే ఈ చక్రీయక్రమాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి ప్రకృతిలో. ఈ పాయింట్ మీకు అర్థమయిపోతే మీ ఇష్టం ఇక యజ్ఞాన్ని ఎలా అయినా మీరు ఉపయోగించుకోవచ్చు. మళ్ళీ చెప్తున్నాను వినండి. అందుకే పర్జన్య వర్షము, అన్నాద్భవతి పర్జన్యః పర్జన్యాదన్న సంభవః ఒక సీక్వెన్సీ ఇస్తారు. ఆ సీక్వెన్సీ మనకు పెద్ద ఇంపార్టెంట్ కాదు కాని, అక్కడున్నటువంటి సైన్సు అర్థం చేసుకోండి. వర్షం కురవాలి మేఘము ద్వారా అది మన కోరిక. మేఘాలు ద్వారా వర్షం కురవాలి అనేటటువంటి ఈ కోరిక నెరవేరాలి అంటే మొట్టమొదట ఏం జరగాలి? ఆకాశంలో, అంతరిక్షంలో నీరు ఏర్పడ్డానికి కావలసినటువంటి కణాలు ఏర్పడాలి. వేపర్ ఉండాలి. నీటి వేపర్ అంతరిక్షంలో ఉంటే, మేఘాలు అంతరిక్షంలో ఉంటే తర్వాత మీరు సిల్వర్ ఫ్లోరైడ్ గన్స్, హెలికాప్టరు ద్వారా యజ్ఞాలు చేసో లేకపోతే ఇంకా మాయమంత్రాలు మీరు చెయిగలిగినవేవో చేసి మీరు రిజల్టు తేగలరు. అసలు మేఘాలే లేకపోతే, అసలు భాష్పమే లేకపోతే వర్షాలు కురవవు. అంచేత ఇక్కడ ఏం చేశాం మనం యజ్ఞంలో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

అనేటటువంటి ఆలోచనా స్రవంతిని అంతరిక్షంలోకి తీసుకెళ్ళాం. అది అంతరిక్షంలో లేకపోతే కిందకి దిగేదేం ఉండదు. మళ్ళీ అర్థం చేసుకోండి. ఈ రెండు పాయింట్స్ అర్థమైపోతే తంత్రం మీకు అర్థం అయిపోయినట్టే. ఇంక మీరు Experiments చేసుకోవడమే. మొట్టమొదట మేఘాలు ఎగ్జాంపుల్ ఇస్తున్నా. మళ్ళీ రిపీట్ చేస్తున్నాన్నేను. మురిక్కాలవలో ఉన్నటువంటి నీరు అయినా. గంగానదిలో ఉన్నటువంటి నీరు అయినా, మీరు బట్టలు ఉతికి ఆరవేసింతర్వాత ఆరేసుకున్నాక గాలి వల్ల మేఘంగా ఏర్పడినటువంటి నీరు అయినా ఇదంతా గూడా క్రింద నుంచి ముందు పైకి వెళ్తాయి. From below up wards.

## అంతరిక్షంలో జరిగే మార్పు- **Like attracts like**

పైకి వెళ్ళిన తర్వాత ఒక నియమం వర్తిస్తుంది. ఆధ్యాత్మిక జగత్తులోనే కాదు ప్రతీచోటా గూడా ఏంటి అంటే like attracts like. సజాతీయులు ఆకర్షింపబడతారు. ఇక్కడంతా మనముందరం కూర్చుని మాట్లాడుకుంటున్నాం అంటే కారణం ఏంటి అంటే దీనిమీద మనకి ఇంట్రస్ట్ ఉంది కనక. ఈ సజాతీయత లేకపోతే మనమిక్కడ కలవం కనక. ఎప్పుడైతే మనము వేసినటువంటి అగ్నిలోని ఆహుతి సూక్ష్మలోకాలలోకి అంటే భాష్పీకృతమై పైకి వెళ్తుందో అక్కడ ఇంకొక రియాక్షన్ జరుగుతుంది ప్రకృతిలో like attracts like. ఇదే విధమైనటువంటి ఆలోచనలు ఉన్నవన్నీ గూడా ఒకే చోట చేరుతాయి. ఇది సైన్సు గూడా ఒప్పుకుంటుంది. ఖనిజాలు, ఓర్స్, సిల్వర్ ఓర్, ఐరన్ ఓర్, గోల్డ్ ఇదంతా సెపరేట్‌గా ఉండవు. ఇదంతా ఒకేచోట ఉంటాయి. వెండి దొరికేటటువంటి గనులలో వెండి చాలా ఎక్కువ పరిమాణములో ఉంటుంది. like attracts like. గోల్డ్ ఓర్ ఉందనుకోండి, గోల్డే ఉంటుందక్కడ. ఐరన్ ఓర్ ఉందనుకోండి ఐరనే ఉటుందక్కడ. ఈ like attracts like అనేటటువంటి భావనతో మీరు ఆహుతులు వేశారు. నా యొక్క మనోవాక్కాయ కర్మలలో సూర్యుడి యొక్క కిరణాలు దిగాలి. మేమందరం మంచి మార్గంలో వెళ్ళాలి అన్నారు మీరు. ఇంకోడు ఎవడో ఎక్కడో వేశాడు, ఇంకోడు ఎవడో ఎక్కడో వేశాడు. భౌతికంగా మనకు లింక్ లేకపోయినా అంతరిక్షంలో, ఆకాశమార్గంలో చాలా సులభం లింక్ పెట్టుకోవటం. ఈ ఆలోచనలన్నీ ఏమవుతాయి, ఒకచోట కూల్‌అప్ అవుతాయి.

## ఫలితాన్ని క్రిందకి దింపే విధానము - స్విష్టికృత హోమము

ఈ కూల్ అప్ అయినటువంటి ఆలోచనలు మళ్ళా క్రిందకి దింపాలి. మనం యజ్ఞం చేసేప్పుడు ఇది మిస్సవుతాం. యజ్ఞం యొక్క ఫలితాలు రావటం లేదు? అర్థం చేసుకోండవి. ఇది మనం చేసే తప్పు. యజ్ఞం చేస్తాం. ఆహుతులు వేసేస్తాం. గాయత్రీ మంత్రంలోనే ఆహుతులు వేస్తాం. 108 ఆహుతులు వేశాం అంటాం. 24 ఆహుతులు

వేశాం అంటాం, వెయ్యి ఆహుతులు వేశాం అంటాం, అశ్వమేధయజ్ఞాలు చేశాం అంటాం. రకరకాలైనటువంటి యజ్ఞాలు చేస్తాం మనం. కానీ ఫస్ట్ ఆవర్తన చేస్తున్నాం. ఏంటి మనం చేస్తొన్న ఫస్ట్ ఆవర్తనం? పదారోపణ చేస్తున్నాం. దాని మీద మనం ఏవిధమైనటువంటి ఆలోచనలు, ఏ కోరికనవుతే నేను ఇంప్రగ్నేట్ చేయదల్చుకున్నానో ఆ ఆలోచనను దానిమీద ఆరోపణ చేశాను మంత్రము ద్వారా. ఆరోపణ చేసిన తర్వాత దాన్ని అగ్నిలో వేసేశాను నేను. సూక్ష్మజగత్తుకి వెళ్ళిపోయిందది. వెళ్ళిపోయాక అసలు పనుంది. అది క్రిందకి దింపాలి మళ్ళా మీరు. కరిగించేసారంతా అక్కర్లేని మెటలు అదంతా గూడా. తీసుకొచ్చి Blast furnace లో పడేసి కరిగించేశారు. కరిగించేశాక ఏం చేయాలి మళ్ళా, ఆ కరిగిన ద్రవాన్ని మీరు ఏ మూసలోకి తీసుకువెళ్ళాలో, ఆ మూసలోకి తీసుకువచ్చి చల్లారిస్తే తప్ప ఆ పదార్థం ఎలా వస్తుంది మనకి? ఆ పాయింట్ మిస్సవుతాం మనం. కాని ఋషులు ఆ పాయింట్ మిస్సవలే. ఋషులు చాలా జాగ్రత్తగా ఆ పాయింట్‌ని గుర్తుంచుకున్నారు. ఎక్కడ గుర్తుంచుకున్నారో, మనమందరం ఎక్కడ మిస్సవుతున్నామో చూడండి. యజ్ఞం చేస్తున్నాం. 108 ఆహుతులు వేశాం అనుకుందాం మనం గాయత్రీ మంత్రంతో. అంటే ఏం జరిగింది? ఇక్కడున్నటువంటి వాతావరణంలో నా యొక్క మనోవాక్కాయ కర్మలలో ఆ సూర్యుడు యొక్క శక్తి రావాలి, నా అజ్ఞానం పోవాలి, నేను దివ్యంగా మారి పోవాలి, నేను కాదు దివ్యంగా మారిపోవటము, ఇక్కడున్న వాళ్ళందరూ గూడ సన్మార్గం వేపు ప్రేరేపించబడాలి, అనేటటువంటి భావన మీరు సూక్ష్మజగత్తులోకి ప్రవేశపెట్టారు. ఇప్పుడు దీన్ని క్రిందకి దింపాలి దీన్ని.

ఈ ఆలోచన మీకు ప్రొడక్టివ్‌గా మారాలి. ఫలితం లాభించాలి అన్నదానికి ఋషులు చెప్పినటువంటి ఫార్ములా ఏంటి అంటే పృథ్వీతత్వానికి, భౌతికజగత్తుకు ఏదైనా వస్తువును తీసుకురావాలీ అంటే తీపి పదార్థాన్ని ఆహుతిగా వెయ్యాలి. స్విష్టికృత హోమము అని యజ్ఞమంత్రాలలో చెప్పబడి ఉంటుంది. తీపితనము అనేది పృథ్వీతత్వానికి సంబంధించినటువంటి లక్షణము అది. పృథ్వీతత్వానికి అంటే బరువు. పృథ్వీతత్వం అంటే Heavy. అంచేత మనం ఏం చేస్తాం? యజ్ఞం అంతా పరిసమాప్తి అయిన తరువాత పూర్ణాహుతి చేసే ముందు తీపిపదార్థాన్ని యజ్ఞంలో వేస్తాం. ఈ తీపి పదార్థాన్ని యజ్ఞంలో వేస్తొన్నప్పుడు మీరు గమనించండి యజ్ఞంలో. అందరూ లేచి నించొని రకరకాల ఆలోచనలు మాట్లాడుకుంటూ ఉంటారే తప్ప ఈ భావన ఉండదు. చివరి క్షణంలో ఎక్కడవుతే అసలైన సిసలైన భావన పనిచేసి ఆ రిజల్టు రావాలో ఆ క్షణంలోనే అందరూ యజ్ఞకుండం చుట్టూ చేరతారు. గాయత్రీ పరివార్ వాళ్ళకు చాలా అనుభవం ఉండుంటుంది. కంట్రోల్ చేయిలేక చాలా అవస్థపడిపోతారు వాళ్ళు రష్‌ని. యజ్ఞంలో ఆ తీపి పదార్థం వేసెయ్యాలి అనే తొందరే ఉంది తప్ప ఆ క్షణంలో కాసేపు కళ్ళు మూసుకొని ఏ భావనవుతే మనం సూక్ష్మజగత్తులో ప్రవేశపెట్టామో ఆ సూక్ష్మజగత్తులో ప్రవేశపెట్టినటువంటి భావాలను మళ్ళా క్రిందకి దింపటానికి దీన్ని ఇంప్రగ్నేట్ చెయ్యాలి మళ్ళా మీరు ఆ ఆలోచనలతో. ఇంప్రగ్నేట్ చేసింతర్వాత ఆహుతి గనక మీరు వేస్తే సత్వరమైనటువంటి ఫలితాలు వస్తాయి.

## ఆహార సమస్య నివారణకు ఒక ప్రయోగం

ఇలాంటి ఫలితాలు వచ్చినటువంటివి, ఇలా జరిగినటువంటివి ఒక ఎగ్జాంపుల్ మీకు భోపాల్ ట్రాజెడీ గురించి చెప్పాన్నేను. రెండవ ఎగ్జాంపుల్ ఎక్స్‌పెరిమెంటల్ స్టేజ్‌లో ఉందది. మీలో ఇంట్రస్టు ఉండి ఎవరైనా గూడా ఈ Experiment చేస్తే దాని ఫలితాలు నాకు అందజేస్తే నేను చాలా ఆనందిస్తాను యజ్ఞవిధానంలో. చాలా మంది parents నా దగ్గరికి వచ్చి రిపోర్ట్ ఏం చేస్తారు అంటే పిల్లలు ఆహారము సమానంగా తీసుకోవటంలేదు. ముఖ్యంగా చిన్నపిల్లలు. They are not eating food. సన్నబడిపోతున్నారు. ఇది ఒక పాయింట్. రెండవ పాయింట్ నా దగ్గరకొచ్చేవాళ్ళు చెప్పేదేంటి అంటే చాలామంది Malnutrition చాలా ఎక్కువగా ఉంది. డాక్టర్స్ చెప్పేది. ఆహారపదార్థాలు సవ్యంగా పిల్లలకు అందటం లేదు కనక ప్రపంచం అంతటా కూడా Malnutrition అనేది చాలా పెద్ద సమస్యగా ఉంది అని. దీనికి Vedic seers ఇచ్చేటటువంటి సొల్యూషన్ ఏంటీ అంటే ప్రపంచం అంతటికీ మీరు 'బి'కాంప్లెక్స్ టాబ్లెట్స్ అందింపజేయలేరు. ప్రపంచం అంతటికి గూడా మీరు బరువైనటువంటి ఆహారపదార్థాలు అందజేయలేరుకాని, యజ్ఞము ద్వారా ఆహారపదార్థాల యొక్క సూక్ష్మతత్వము మీరు ప్రజలకు అందజేయవచ్చు. మీరు మీ చుట్టుపక్కల ఏరియాలో ఎక్కడైనా విలేజెస్‌లో కాని, హామ్లెట్స్‌లో కాని, ఎక్కడవుతే మాల్‌న్యూట్రిషన్ ఉంది అనిపిస్తుందో అక్కడొక చిన్న Experiment చెయ్యండి. ఎండుకిస్మిస్, బాదాం పొడరు చేసి పెట్టుకోండి. ప్రొద్దున్నా, సాయంత్రం మీలో



ఎవరైనా సరే ఒక్కళ్ళు ఆ ఏరియాకి వెళ్ళి అగ్ని ప్రజ్వలన చేసి రెండు చిటికెలు వేసి వచ్చేయండి. అంతకంటే మీర ఇంకేం చెయ్యొద్దు మీరు. మంత్రాలు చెయ్యొద్దు, సాధనలు చెయ్యొద్దు, ఏమీ చెయ్యొద్దు మీరు. ఏం చేశాం అక్కడ కిస్మిస్, బాదంపప్పులో ఉన్నటువంటి ఆ ఎనర్జీని సూక్ష్మీకృతం చేస్తున్నాం మనం. సూక్ష్మీకృతం చేసి ఆ ఏరియాల spread చేస్తున్నాం. ఋషులు చెప్పిన వేదవిద్య కరెక్టే అవుతే, ఋషులు చెప్పినటువంటి యజ్ఞవిద్య కరెక్టే అవు ఓ 60 రోజులు మీరిలా చేసింతర్వాత మీ డాక్టర్సు ఫ్రెండ్స్ కాని, ఎవరు కాని కలసి ఆ Malnutrition ఉన్నటువంటి ఆ విలేజ్‌లో కాని, హామ్లెట్‌లోకాని, స్లమ్ ఏరియాలో కాని కాస్త వాళ్ళ వెయిట్ కాని, దాంట్లో కాని ఏదైనా మార్పు వచ్చిందేమో గమనించండి. వేదాలు, యజ్ఞవిద్య మనకిచ్చేటటువంటి అనేకమయినటువంటి Practical tricks ల ఆహారములోని లోటుని ఈవిధంగా మీరు భర్తీ చేసుకోవచ్చు. Next, ఈ యజ్ఞవిద్యలో పదార్థాన్ని సూక్ష్మీకరణం చేశాం. సూక్ష్మీకరణం చేసినటువంటి పదార్థాన్ని మళ్ళా తీపి పదార్థం వేసి కిందకి తీసుకొచ్చేటటువంటి ప్రయత్నం చేస్తున్నాం. ఇలాంటి ప్రయత్నాలలో మన వేదాలలో నాలుగు యజ్ఞాలకి చాలా ప్రాముఖ్యత ఇచ్చారు.

## మేధాయజ్ఞాలు

నరమేధము, గోమేధము, సర్వమేధము, అశ్వమేధము ఈ నాలుగు యజ్ఞాలు గూడా రేపట్నుంచి మనం ఏదైనా ప్రాక్టికల్‌గా చెయిగలమేమో చూసుకుందాం. సంవత్సరంలో మళ్ళా ఇంత మంచి రోజు రాదు కనక మేధాయజ్ఞాలు అంటే ఏమిటో మనం ముందు ఆలోచిద్దాం. నాలుగే యజ్ఞాలు చాలా ఇంపార్టెంట్‌వి. అందులో అశ్వమేధయజ్ఞా ప్రాశస్త్యం చాలా మందికి తెలుసు. ఈ మిగతా యజ్ఞాలు ఎక్కువ మంది వినుండరు. గోమేధము, నరమేధము, సర్వమేధము ఆ తర్వాత అశ్వమేధం. వేదాలలో చెప్పబడినటువంటి యజ్ఞాలలో సర్వోత్కృష్టమైనటువంటి యజ్ఞాల శ్రేణిలో ఈ నాలుగూ వస్తాయి. ఈ నాలుగింటిలో గూడా చాలా ముఖ్యమైనదేంటి అంటే అశ్వమేధయజ్ఞం. ఈ మేధాయజ్ఞాల గురించి రెండు ముక్కలు చెప్తాను నేను.

## వేదాలలో ఎక్కడా హింస చేయమని లేదు

గోమేధము అంటే చాలా మంది అనుకునేదేంటి అంటే గోమేధంలో ఆవుని బలిస్తారు అని. అజమేధము అంటే చాలా మంది అనుకునేదేంటి అంటే మేకను బలిస్తారు అని. సర్వమేధము, అందర్నీ బలి ఇచ్చేస్తారు అని. మేధా అనే యజ్ఞ ప్రక్రియలో బలి అనే పదము లేదసలు. వేదాలలో ఎక్కడా గూడా హింస చేయమని లేదు. అందుకే ఈ యజ్ఞానికి అధ్వరము అని పేరుంది. అధ్వరము అంటే హింస జరగని చోటు అని అర్థం. కాని చాలా మంది నా దగ్గర ఒక వేదిక్ కొటేషన్ చూపిస్తూ ఉంటారు. "వైదికీ హింస హింసా నభవతి" కొటేషన్ ఇది. వేదాలలో చెప్పబడినటువంటి కొటేషన్ ఏంటీ అంటే వైదికీ హింస - వేదాలలో చెప్పబడినటువంటి హింస మీరు చేస్తే హింసా నభవతి - హింస కాదు అని. అక్కడ కామా, ఫుల్‌స్టాపులలో వచ్చినటువంటి ప్రమాదమిది. అంత కంటే ఇంకేం లేదు. అక్కడ ఋషులు చెప్పినటువంటి మాట కరక్టే. వేదాలలో హింస అనే పదము వస్తే హింసా నభవతి - హింస చేయటం కాదు అని కాదు అక్కడ వాళ్ళు చెప్పింది. ఏమని దాన్ని కామా మార్చాలి అంటే వేదాల్లో హింస అనే పదము ఎక్కడ వచ్చినా అది హింస గురించి చెప్పబడినది కాదు. దానికి వేరే అర్థం వెతుక్కోవాలి మీరు అనే అర్థం అక్కడ. వైదికీ హింస హింసా నభవతి అంటే డైరెక్ట్‌గా కొటేషన్ మనం ఎలా ఇచ్చేసుకుంటాం అంటే వేదం ప్రకారం యజ్ఞం చేస్తొన్నప్పుడు వైదికీ హింస హింసా నభవతి అనే పదం వాడినప్పుడు దీన్ని Standard గా తీసుకొని వేదాలలో యజ్ఞాలు చేస్తొన్నప్పుడు మనం హింస చెయ్యొచ్చు, బలి చెయ్యొచ్చు అనే అర్థం చెప్పుకుంటాం.

## ఋషుల స్థాయిని క్రిందకి దింపకండి

దయచేసి ఏ వ్యక్తులు ఈ యజ్ఞ ప్రక్రియ గురించి మాట్లాడారో గుర్తుంచుకోండి. ఎవరి ఆశ్రమంలో అవుతే సింహము, ఆవు గూడా తన సంస్కారాన్ని మర్చిపోయి, కలిసి ఒకేచోట నీరు త్రాగుతాయో, ఎక్కడ అహింస తన పరాకాష్టను పొందిందో, వేదాలలో ఋషి గురించి చెప్పు ఎలా గుర్తిస్తావయ్యా, వస్తున్నవాడు ఋషి అవునా కాదా అని చెప్తావు? ఒక సూక్తంలో వ్రాస్తాడు, అతను నడిచే మార్గంలో ముళ్ళను నిలబెట్టు అన్నాడు. ముళ్ళు పాతేయ్. నిల్చొన్న ముళ్ళు అతను అడుగువేస్తే ముళ్ళు నిల్చొని ఉండవు. సాష్టాంగ ప్రణామం చేస్తాయి. గుచ్చుకోవు అతనికి. హింస, అహింస యొక్క పరాకాష్ట. అది ఋషులకు మాత్రమే వర్తిస్తుందా? ఈ కాలంలో గూడా అది చేసి చూపించినవాళ్ళు

ఉన్నారు. పరమహంస యోగానంద యొక్క జీవితచరిత్ర మీరు గనక చూస్తే ఆయన గురువుగారు, ఆయన మెడిటేషన్‌కి కూర్చుంటారు ఒకసారి. యోగానంద మెడిటేషన్‌కి కూర్చున్నారు. అప్పటికింకా ఆయన పరమహంస స్థితికి రాలేదు. ధ్యానం మొదలెట్టాడు. ఆయన గురువు యుక్తేశ్వరగిరి ధ్యానం చేయుటానికి కూర్చున్నారు. దోమలు కుట్టడం మొదలెట్టాయి యోగానందకి. లేచిపోయాడు. కళ్ళు తెరచి ఎదురుగుండా చూస్తే యుక్తేశ్వరగిరి చుట్టూ దోమలు వ్యాపించి ఉన్నాయి కాని ఒక్క దోమ గూడా ఆయన్ని కుట్టలేదు. అహింసను సిద్ధిచేసుకుని ఎక్కడా గూడా మాట మాత్రంగా గూడా ఎవరికి హింస జరగకూడదు అనేటటువంటి స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి హింసను సమర్థిస్తూ ఎలా వ్రాస్తాడు అన్నది మనం ఆలోసించాలి. ఎప్పుడూ గూడా రిపీటెడ్‌గా మనం చెప్పేటటువంటి మాటల్లో ఋషుల స్థాయిని మీరు క్రిందకి దింపకండి. ఎక్కగలిగితే ఋషుల స్థాయికి ఎదుగుదాం. ఎదగలేకపోతే చాతకాదు అని దణ్ణం పెట్టేద్దాం తప్ప, ఋషులే హింస చేయమని ప్రేరేపిస్తున్నారు అని అనవసరంగా ఋషుల యొక్క స్థాయిని దిగజార్చకండి. వైదికీ హింస హింసా నభవతి అంటే వేదాలలో ఒకవేళ బై చాన్స్ హింస అనే అర్థము వచ్చే పదము వాడితే దయచేసి హింస అనే అర్థం తీసుకోకండి. అక్కడ వేరొక హింస అనే అర్థం కాకుండా, కన్‌స్ట్రక్టివ్ అర్థం ఏదైనా వస్తుందేమో చూడండి.

## రాజుగారు - రాజమహిషి

నిన్న గూడా ఒక ఉదాహరణ ఇచ్చానేను దాని గురించే. ఇవాళగూడ ఒక ఉదాహరణ ఇస్తా. నిన్న చెప్పిన ఎగ్జాంపులే. రాజుగారు రాజమహిషిని కలుసుకుని రాజ్యసభకు వేంచేశారు అంటే అర్థం ఏంటి? రాజుగారు గేదె దగ్గరకు వెళ్ళారు. గేదెని దర్శనం చేసుకున్నారు. దర్శనం చేసుకున్న తర్వాత రాజ్యసభకు వచ్చారు అని కూడ అర్థం ఉందక్కడ. తప్పులేదు శాంస్క్రిట్‌లో. కాని అక్కడ కామన్‌సెన్స్ ఏమిటీ అంటే రాజుగారు తన భార్యని కలుసుకొని వచ్చారు, రాజ్యసభకి అనే అర్థము more practical.

## కాకబలి - కాకిని చంపుతున్నామా?

బలి అనే శబ్దము, కాక బలి, రకరకాల బలులు వేస్తూ ఉంటాం మనం. బలివేస్తే ఏం చేస్తున్నాం, కాకిని చంపుతున్నామా మనం? కాకికి ఆహారం పెడుతున్నారు మీరు. కాకబలి అంటాం గదా : 5 బలులు వేస్తూ ఉంటాం భోజనానికి ముందు. ఆ బలి ఇచ్చేటప్పుడు మీరు బలి, వాటిని చంపటంలే. కానీ బలి అంటే చంపటం అని కూడా అర్థం ఉంది. అది వేరే విషయం. కానీ కాక బలి అని బలి వేస్తోన్నప్పుడు ఏంచేస్తున్నారు మీరు అక్కడ, వాటికి ఆహారం పెడుతున్నారు.

## గోమేధము

అదేవిధంగా యజ్ఞములో మేధా అనే పదం వచ్చింది. నరమేధము, గోమేధము. ఈ మేధా అనే పదానికి చంపటం అనే అర్థం గూడా ఇచ్చారు. కానీ మే- అంటే నేను ధా- ధారణ చేస్తున్నాను. దేన్ని ధారణ చేస్తున్నాను గోమేధము నా ఇంద్రియాలను ధారణ చేస్తున్నాను. నా ఇంద్రియాలను నా వశంలో చేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ ప్రయత్నం చేయటానికి నేను చేసేటటువంటి యజ్ఞం. యజ్ఞం అంటే మళ్ళా మీరు సమిధలు తీసుకొచ్చి స్వాహా అంటేనే యజ్ఞం కాదు. మీరు ఎక్కడ కష్టపడి త్యాగమయ ప్రవృత్తి, మీ ఇంద్రియాలు ఎన్ని త్యాగం చేస్తే మీ ఇంద్రియాలు మీ వశంలో ఉంటాయ్. అంచేత మనం ఇంద్రియాలు అన్నిటినీ గూడా పూర్తి వశంలో చేసుకోటానికి చేసేటటువంటి యజ్ఞక్రియ, యజ్ఞ ప్రక్రియ గోమేధము.

## సర్వమేధము

సర్వమేధము నా దగ్గర ఉన్నదంతా గూడా ప్రపంచానికే ఇస్తాను. నా కోసం నేనేమీ ఉంచుకోను. సర్వమూ ప్రపంచానికే అంకితము అనేటటువంటి సాధన. విష్ణుజిత్ యాగము అని కూడా అంటూ ఉంటారు దాన్ని. చాలా మంది, హర్షవర్ధనుడు వాళ్ళు గూడా చేసారు. ఇది తన్ని తాను బలియిచ్చుకోవటం గాదు. తన దగ్గర ఉన్నదంతటిని గూడా ప్రపంచానికి ఇచ్చేయటం సర్వమేధము.



## నరమేధము

ఇది కాకుండా నరమేధము. నరమేధము అంటే మనుష్యుల్ని చంపటంగాదు. ఏ వ్యక్తిని నువ్వు గురువుగా స్వీకరించావో ఆ గురువు యొక్క శిరస్సు నీకు అంటుకోవాలి. నీ శిరస్సు పోవాలి. జరిగేది అదే అసలు ఎప్పుడైనా నిజమైన బలి ఎప్పుడు జరిగినా గూడా బలి జరిగితే. నేను చెప్పేటటువంటి మాటలే నా గురువు దగ్గరికి వెళ్ళాక గూడా చెప్తే ఇంక గురువెందుకు నాకు. ఆ గురువు చెప్పినటువంటి భావన, ఆ గురువు చెప్పినటువంటి విషయాలు నా బుర్రలోకి వచ్చి, నా తల పక్కకి వెళ్ళిపోయి నా బ్రెయిన్‌లో ఆయన యొక్క ఆలోచనలు మాత్రమే నేను స్వీకరించి మేధా నా మేధస్సులో ధారణ చెయ్యగలుగుతే నరమేధము.

## అశ్వమేధము

ఈ మూడు మేధాయజ్ఞాలు చేసిన తర్వాత అశ్వమేధము అనేటటువంటి చివరి యజ్ఞము చేస్తాడు. భారతీయ సంస్కృతి యొక్క చరమాంకము అశ్వమేధ యజ్ఞంలో జరుగుతుంది. రాముడు అయినా సరే శ్రీకృష్ణుడు ద్వారా పాండవులు చేసినాసరే. రేపు మన మందరం కూడా ఎప్పుడయినా ఆ స్థాయికి ఎదిగితే చేయవలసినటువంటి యజ్ఞ ప్రక్రియ యొక్క పరాకాష్ట అశ్వమేధయజ్ఞంలో జరుగుతుంది. ఈ అశ్వమేధయజ్ఞం జరుగుతోంది, కొన్ని చోట్ల విదేశాల్లో జరుగుతోంది అంటే మా Friends చాలా మంది నా దగ్గరకొచ్చి అడిగింది ఏంటి అంటే గుర్రాన్ని ఎక్కడ్నుంచి తెస్తున్నారు? అరేబియన్ గుర్రాన్ని తెస్తున్నారా లేకపోతే భారతదేశంలో ఉన్నటువంటి మామూలు గుర్రాన్ని మీరు యూజ్ చేస్తున్నారా అన్నారు. అసలు గుర్రాన్ని మేము వాడ్టమే లేదయ్యా బాబూ అన్నాను. మరి అశ్వమేధం అని ఎందుకు అన్నావేయ్యా మరి? అలాంటప్పుడు అది తప్పుమాట అన్నారుగదా. తప్పుగదా అన్నారు వాళ్ళు. లేదయ్యా అశ్వం అంటే పవర్. మనిషి యొక్క శక్తులు అన్నిటినీ గూడా ఏకీకృతం చేసి, ధారణ చేసి సమాజానికి ఉపయోగపడేటట్టు చెయ్యటం మా కోరిక. అవుతే అశ్వం అని ఎందుకు అనాలి. అలా అనకుండా ఇంకోమాట అంటే బావుంటుంది కదా అన్నారు. ఏవయ్యా నీ ఇంజన్ పవర్ ఎంత అన్నాను. 0.5 H.P. అన్నాడు. ఏమయ్యా కారు హార్స్ పవర్ ఎంత అన్నాను. 30 యో 20యో 60 యో H.P. ఉంటుంది అన్నాడు. ఏవయ్యా అసలు గుర్రం ఎక్కడుంది అన్నాను. మిషన్‌లో గుర్రం ఏం లేదు కదా, మరి నువ్వు H.P. అని ఎందుకంటున్నావ్ Horse power అని? హార్స్ అనేటటువంటిది వేద వాఙ్మయంలోనే కాదు మన అందరికీ కూడా శక్తికి ప్రతీక. కనక ఇంద్రియాలను మనస్సును మన వశం యజ్ఞాల ద్వారా చేసుకున్న తర్వాత ఆ శక్తిని కేవలము నా కొరకే నేను ఉపయోగించుకొనలేదు, ప్రపంచం అంతటా గూడా సమాజం అంతటా గూడా ఈ శక్తి ద్వారా అందరూ సుఖంగా ఉండాలి అనేటటువంటి దివ్య ఆలోచనా అవతరణ అశ్వమేధ యజ్ఞము.

## ఋషుల వారసత్వాన్ని అందరమూ పొందుదాం

అంచేత గాయత్రీ మంత్రంతో వచ్చేటటువంటి సద్బుద్ధిని. ఈ యజ్ఞాల ద్వారా భూమ్మీద మనం అవతరణ చేసుకుంటూ శ్వాసలోని లోతులను తెలుసుకుంటూ ఋషుల యొక్క స్థాయిని, వారసత్వాన్ని మళ్ళీ మనం అందరమూ పొందగలం అని ఆశిస్తూ, అందరము సుఖంగా ఉండామని ప్రార్థన చేద్దాం.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాః సమస్తాః సుఖినో భవంతు
కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాః సంతు నిర్భయాః
సర్వేభవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్
అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః
నిర్ధనాః సధనాస్సంతు జీవంతు శరదాం శతం
ఓం శాంతిః శాంతిః శాంతిః